ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు



హైదరాబాదు శుక్రవారం 13-11-87 సంచిక: 74 సంచిక: 222 పుటలు: 8 వెల: 90 పైసలు



మాట్లాడే ఫోటో

గురువారం ఉదయం నగరంలో జరిగిన ఒక వివాహంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, రెవెన్యూమంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఒండొరులకెదురు పడ్డారు కాని అప్యాయమైన పలకరింపులులేవు.

సంజాయిషీ నోటీస్



(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 12:

పార్టీ ప్రతిష్టకు భంగకరంగా, ప్రజలుంచిన నమ్మకానికి తీవ్రప్రతిఘాతం కలిగించే విధంగా, తెలుగుదేశం పార్టీ ఎన్నికల కన్వీనరు శ్రీ చంద్రబాబునాయుడిపై చేసిన వ్యాఖ్యలపై వారంరోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కుగురైన శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డిని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు కోరారు

శ్రీ శ్రీనివాసులురెడ్డిని బర్తరఫ్ చేసిన అనంతరం ముఖ్యమంత్రికి కలుసుకోవడానికి విలేకరులు వెళ్ళగా పత్రికలవారిని కలుసుకోవడానికి ఆయనతోపాటు శ్రీ చంద్రబాబునాయుడు కూడా విరాకరించాడు. ఆ తర్వాత పార్టీ అధ్యక్షునిగా శ్రీ రామారావు విలేకరులకు ఒక ప్రకటనను విడుదల చేస్తూ శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రకటనవల్ల, చర్యలవల్ల, పార్టీ ప్రతిష్టకు, శ్రేయస్సుకు భంగం కలిగిందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

గత కొంతకాలంగా రాష్ట్ర రెవిన్యూ మంత్రి గౌరవనీయులు శ్రీ శ్రీనివాసులు రెడ్డి మంత్రివర్గ సహచరులపైన పార్టీ ప్రముఖులపైన చేస్తున్న ఆరోపణలు పత్రికా ప్రకటనలు తద్వారా ఇంత వించిన రాజకీయ పరిణామాలపైన విస్తృత నేడు మంత్రివర్గ సహచరులు పార్టీ సహచరులతోనూ సుదీర్ఘంగా చర్చించవలసిందని ఆయన తెలిపారు.

ఆయన ఆరోపణలు పర్యవసానాలని ఆధారరహితమని కేవలం ఊహాజనిత అపోహలని నిర్ణయించడమైనదని ఆయన చెప్పారు. పార్టీ తల్లిలాంటిది కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యతఅలాంటప్పుడు బాధ్యతాయుతమైన పదవిలోనున్నవ్యక్తి పార్టీ సిద్ధాంతాలకు ఆదర్శాలకు అశయాలకు విరుద్ధంగా క్రమశిక్షణారాహిత్యంగా ప్రవర్తించడం విచారకరమని శ్రీ రామారావు పేర్కొన్నారు. విరాధారమైన ఆయన ఆరోపణల వల్ల అపా ప్రతిష్టకు భంగం కలిగిందని అన్నారు.

శీనయ్య బర్తరఫ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబర్ 12:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సలహాపై గవర్నరు శ్రీమతి కుముద్ బెన్ జోషి గురువారం రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులు రెడ్డిని మంత్రిమండలి నుండి తొలగించారు.

ఈ తొలగింపు వెంటనే అమలులోకి వస్తుందని రాజ్‌భవన్ నుండి వెలువడిన ప్రకటన స్పష్టంచేసింది.

శ్రీ శ్రీనివాసులురెడ్డి మంత్రిమండలినుండి తొలగింపబడినట్లు ఈ సాయంత్రం5గంటలకువార్తవెలువడింది ఆ సమయానికి మంత్రి నెల్లూరుజిల్లాలో రుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించేందుకు మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో పయనిస్తున్నారు.

మంత్రివర్గం నుండి తొలగింపబడే సమయానికి శ్రీరెడ్డిఖాజీపేట సమీపానికి చేరిఉండవచ్చునని భావింపబడుతోంది.

సహకార సంఘాల ఎన్నికల అనంతరం పార్టీ వ్యతిరేక కార్యక్రమాలపై శ్రీ శ్రీనివాసులురెడ్డి సోదరుడైన శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి మంత్రి అనుచరుడైన మాజీ శాసన మండలిసభ్యుడుశ్రీ ఎం.గంగాధరంలను పార్టీనుండి బహిష్కరించడంతో ముఖ్యమంత్రికి, శ్రీ శ్రీనివాసులురెడ్డికి, మధ్య స్పర్థలకు అంకురార్పణ జరిగింది.

తనసోదరుణ్ణి, అనుచరుని తిరిగి పార్టీలోకి చేర్చుకోవాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి బాహాటంగా పట్టు బట్టాడు.

ఆసమస్యపై కూడా శ్రీరెడ్డి పార్టీ నాయకత్వంపై పత్రికలకు ఎక్కాడు. అప్పుడు ముఖ్యమంత్రితో సమావేశం విడవ శ్రీ చంద్రశేఖరరెడ్డిని తిరిగి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అయితే శ్రీ గంగాధరంను మాత్రం పార్టీలో చేర్చుకోలేదు.

ముఖ్యమంత్రికి శ్రీ శ్రీనివాసులు రెడ్డికి విభేదాలు సమసి పోయినట్లు అప్పుడు కనిపించినా అవి సద్దుమణగ లేదు. తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రజలకు దగ్గర కావడం కోసం జిల్లాల స్థాయిలో ప్రజా సదస్సుల ఏర్పాటుకు ఉపక్రమించాడు.

ప్రజాసదస్సుల నిర్వహణలో శ్రీ రెడ్డి గూడా ఎక్కువ చొరవ చూపుతూ పోవడం ముఖ్యమంత్రికి, పార్టీ ఎన్నికల సంఘ కన్వీనర్ శ్రీ చంద్రబాబునాయుడుకు దుచింపలేదు. శ్రీ రెడ్డి ప్రజాసదస్సులలో నిర్ణయాలు ప్రకటిస్తూ సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించడం పార్టీ నాయకత్వానికి కన్నెర్ర అయింది.

పార్టీ నాయకత్వం శ్రీ రెడ్డి కార్యక్రమాలకు అనర్హట్టవేయడానికి తీసుకొన్న చర్యలలో భాగంగా శ్రీ శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటుచేసే సదస్సులకు అయా జిల్లాల మంత్రులను హాజరు కావద్దని బోపాయకారిగా ఆదేశించడం జరిగింది. ఇందుకు శ్రీ చంద్రబాబు నాయుడే కారణమని శ్రీ రెడ్డి శ్రీ నాయుడు పట్ల ఆగ్రహంపెంచుకొన్నారు.

తాను ఏర్పాటు చేసే ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమాలకు ఇతర మంత్రులు హాజరుగాకుండా తమను శ్రీ నాయుడు అవమానంపాలు చేస్తున్నారనీ, సీనియర్ మంత్రిగా తనపట్ల చులకనభావం ప్రదర్శిస్తున్నారని రెవిన్యూ మంత్రి అరోపిస్తూ వచ్చారు.

మంగళవారం శ్రీ రెడ్డి విశాఖపట్టణంపత్రికాగోష్ఠిలో శ్రీ నాయుడుపై ధ్వజమెత్తడంతో విభేదాలు పరాకాష్టకు చేరాయి. వెంటనే ముఖ్యమంత్రి బుధవారం శ్రీ రెడ్డిని విశాఖపట్టణం నుండి రాజధానికి రప్పించి మాట్లాడాడు. అంతకు ముందు అదేరోజు ఉదయం ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులతో గూడా శ్రీ శ్రీనివాసులురెడ్డి దోరణిని గూర్చి వివరించాడు.

గురువారం మధ్యాహ్నం 2.30 గంటలవరకు కూడా రాజధానిలో సస్పెన్స్‌తో నిండిపోయిన వాతావరణం సాయంత్రం 5గంటలకు శ్రీ రెడ్డి బర్తరఫ్‌తో విడిపోయింది.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి 1983జనవరిలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మంత్రిగా కొనసాగుతున్నాడు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు బర్తరఫ్ చేసిన మంత్రులలో శ్రీరెడ్డి మూడవవాడు.

1984 ఆరంభంలో లంచం పుచ్చుకొన్నారనే అరోపణపై అప్పటి కార్మిక మంత్రి శ్రీ ఎం. రామచంద్రరావును శ్రీ ఎన్. టి. ఆర్. మొదట బర్తరఫ్ చేశాడు. 84 ఆగస్టు 14 అర్ధరాత్రి అప్పటి ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావును శ్రీ ఎన్. టి. ఆర్. బర్తరఫ్ చేయగా శ్రీ భాస్కరరావు 16వ తేదిన ముఖ్యమంత్రిగా బయమింపబడి ఎన్.టి.ఆర్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేశారు.

1984 ఆగస్ట్ సంక్షోభం తర్వాత మళ్ళీ ఎన్. టి. ఆర్. మంత్రివర్గం ఏర్పడినప్పటి నుండి శ్రీ శ్రీనివాసులు రెడ్డి మంత్రివర్గంలో రెండవ స్థానంలో కొనసాగుతూ వచ్చారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి బర్తరఫ్ రాజకీయ వర్గాలలో పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ఇది శ్రీ చంద్రబాబునాయుడుకు రాజకీయ విజయంగా కొందరు పరిగణిస్తున్నారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి గత నెలరోజులపైగా చేస్తున్న ప్రకటనలలో శ్రీ ఎన్. టి. ఆర్.ను పక్కకుతొలగించకపోయినా, శ్రీ చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తినందుకు ఆయన్ను మంత్రివర్గం నుండి తొలగించడం ఎంతవరకుభావ్యమనీ, ఇది కులుబంధాలపైకు విదర్శనంగా శ్రీ రెడ్డి అనుచరులు పేర్కొంటున్నారు.

శ్రీ రెడ్డిని బర్తరఫ్ చేయడానికి ముందు గురువారం శ్రీ చంద్రబాబు నాయుడుతోను, బుధవారంరాత్రి పార్టీ ఎన్నికల సంఘంతోను మాజీ పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావు సుదీర్ఘ చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రితోను, శ్రీ చంద్రబాబుతోను కొన్నిరోజులుగా వచ్చిన స్పర్థల వల్ల ప్రతి పత్రికాగోష్ఠిలోను మీడియా మంత్రి పదవికి రాజీనామా చేస్తారా అని విలేకరులు గుచ్చిగుచ్చి అడిగినప్పటికీ తాను రాజీనామాచేసే ప్రసక్తే లేదని శ్రీనివాసులురెడ్డి పదే పదే స్పష్టంచేశాడు.

శ్రీ రెడ్డి గురువారం సాయంత్రం నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెడతారని తెలిసినప్పటికీ ముఖ్యమంత్రి వగరంలో ఉన్నప్పుడు శ్రీ రెడ్డిని బర్తరఫ్ చేయకుండా ఆయన వైదొలగి ఎక్కిన తర్వాత రెండు గంటలలోగానే బర్తరఫ్‌చేయడం శ్రీ రెడ్డి అనుచరులకు విస్మయం కలిగించింది.

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్13:

గురువారం మధ్యాహ్నం రెండు గంటలయింది. రాష్ట్ర రాజధాని సస్పెన్స్ నీమామ మించినసస్పెన్స్-అవరించింది. రెవిన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి తనవద్దకు ఏమవుతుందనే అపక్షి రాజకీయ వర్గాల్లో ప్రబలింది. 2.30 గంటలకు శ్రీ శ్రీనివాసులురెడ్డి మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు వెళ్ళిపోయారు

ముఖ్యమంత్రి నివాసం నుండి మంత్రి శ్రీ శీనయ్యకు ఏమైనావర్తమానం వచ్చిందా అని మంత్రి ఇంటికి, రాజ్‌భవన్‌కు "టెలిఫోన్ కాల్స్" పరంపర

గురువారం ఉదయం నుండి రాజ్‌భవన్‌కు పత్రికా కార్యాలయాల నుండి రాజకీయ ప్రముఖుల నుండి ఒకటే ఫోన్‌కాల్స్ శ్రీ శ్రీనివాసులురెడ్డి గురించి ఏమైనా వచ్చిందా అని వాకబు మీద వాకబు ఏమిజరుగుతోందో నని అందరిలో ఒక విధమైన ఉత్సుకత వ్యక్తమయింది.

ఉదయం పదిహేనుదాటి నుండి విలేకరులు రెవిన్యూమంత్రికి టెలిఫోన్ చేయగా ముఖ్యమంత్రి నుండి ఏమైనా వర్తమానం వస్తే పదిహేనుదాటికి వచ్చి మీకుఅందరికి చెప్పి మరీ వెడతాను మంత్రి హామీనిచ్చారు.

ఒంటిగంట ప్రాంతంలో మళ్ళీ టెలిఫోన్‌కాల్స్. "నేను వెళ్ళేలోగా ఏమైనావస్తే మీకు చెప్పిపోతా" అని మంత్రి శ్రీశీనయ్య అంటూ విలేకరులను ఇంటికి ఆహ్వానించాడు.

ఇంతకీ రాజధానిలో ఏ మిటి ఈ సస్పెన్స్? మంత్రి శీనయ్యను ముఖ్యమంత్రి బర్తరఫ్ చేయిస్తారా అనే ప్రశ్న అందరూ వేసుకుంటారు. బర్తరఫ్ చేస్తే రాజకీయ రంగంలో ఏమార్పులు వస్తాయి అన్నవి ప్రశ్నలు

గురువారం ఉదయం ముఖ్యమంత్రి రెవిన్యూమంత్రి కూడా ఒక వివాహానికి హాజరయ్యాడు. అయితే ముఖ్యమంత్రి వివాహానికి వస్తూనే నూతన వధూవరులకు అక్షతలువేసి, కూర్చోకుండావెంటనే వెళ్ళిపోయాడు. రెవిన్యూమంత్రి ముఖ్యమంత్రికన్న అయిదునిముషాలు ముందు వచ్చాడు. అయితే వారు ముఖాముఖాలు చూచుకొనే అవకాశమే కలగలేదు.

రెవిన్యూమంత్రి పర్యటనకువెళ్ళిపోయారచర్యతీసుకుంటారాలని కొందరిలో సందేహం. పత్రికలవాచు కూడుచున్న హోటల్ కూర్చోకుండా తిరుగుతున్నాడు. సస్పెన్స్ వాయిదా పడుతుందా పటాపంచలు అయిపోతుందా అని అంతా ఆతృతగా చూస్తున్నారు.

రెవిన్యూమంత్రి శ్రీఎన్.శ్రీనివాసులు రెడ్డికి పదవి నుండి ఉద్వాసన చెప్పరాదిశే ముఖ్యమంత్రి శ్రీఎన్.టి.రామారావు కృతనిశ్చయంతో వున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే అందుకు రగిసినసమయం కోసం ఆయన వేచిఉన్నట్లు చెబుతున్నారు. శ్రీశ్రీనివాసులురెడ్డిని పదవినుండి తొలగించడంవల్ల, ఎటువంటి దుష్పరిణామాలు పార్టీపైన ప్రభుత్వంపైన పడకుండా వుండాలనే తలంపుతో ముఖ్యమంత్రి వున్నట్లుగా తెలుస్తోంది.

శ్రీశ్రీనివాసులురెడ్డి పార్టీ ఎన్నికల సంఘం కన్వీనర్ శ్రీ చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేశారనే పాపంతో పదవి నుండి తొలగిస్తే, అయన నైతికంగా, రాజకీయంగా ప్రాముఖ్యం పొందగలరనే సంశయంతో ముఖ్యమంత్రి వున్నట్లు చెబుతున్నారు.

గవర్నర్‌పై పత్రికా గోష్ఠులలోను, హైకోర్టు న్యాయమూర్తులపై కావనవ వాదింపుకున్నట్లు తెలిసింది. శ్రీరామారావు పట్ల శ్రీ శ్రీనివాసులురెడ్డి విడేయతను ప్రకటిస్తూనే, ముఖ్యమంత్రి అల్లుళ్ళవల్ల పార్టీకి చేటు కలగగలదని హెచ్చరించినట్లు తెలిసింది.ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ బాలకృష్ణ శ్రీ ఎన్. టి. ఆర్‌కు రాజకీయ వారసుడు కావాలని, పార్టీలోను, ప్రభుత్వంలోను ముఖ్యమంత్రి అల్లుళ్ల పెత్తనం పోవాలని శ్రీ శ్రీనివాసురెడ్డి కరాకండీగా చెప్పినట్లు తెలుస్తోంది.

శ్రీ శ్రీనివాసులురెడ్డి తన ముందు అంత కరాకండీగా మాట్లాడటం ముఖ్యమంత్రికి దుచింపక పోగా. ఆగ్రహం కలిగించినట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి అత్యంత గంభీరతను ప్రదర్శిస్తున్నప్పటికి, శ్రీ శ్రీ నివాసులురెడ్డికి ఏవిధంగా ఉద్వాసన చెప్పాలనే విషయమై అరోచన కేంద్రీకరించినట్లు చెబుతున్నారు.

ముఖ్యమంత్రి సలహా ఖాతిచ్చిన శ్రీ శ్రీనివాసులురెడ్డి ఇప్పుడురాజీనామా చేయడానికిసిద్ధంగాలేదు. తానుచేసినతప్పు ఏమిటని అయన ప్రశ్నిస్తున్నాడు. పార్టీలో అతర్గతగిక ప్రజాస్వామ్యం వుండాలని అయన పట్టుదలతో వున్నట్లు తెలిసింది. అందువల్ల శ్రీ శ్రీనివాసులు రెడ్డిని ఒదిలించుకోవడానికి బర్తరఫ్ మార్గం ఒక్కటే ముఖ్యమంత్రికి మిగిలింది.

గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి గురువారం ఉదయమే రాజధానికి వచ్చారు. అందువల్ల శ్రీ శ్రీనివాసులు రెడ్డిని బర్తరఫ్ చేయవలసిందిగా ముఖ్యమంత్రి గవర్నర్‌కుసలహా యివ్వగలరనే వదంతులు రాజధానిలో ప్రచలాయి. శ్రీ శ్రీనివాసులురెడ్డి కూడా ఇప్పుడు నగరంలో వున్నారు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి పేట ఎత్తివరికి తె.దే. మంత్రులు, నాయకులు, శాసన సభ్యులు నోరు మెదపకుండా మౌనం వహిస్తున్నారు. పత్రికల వారెవరైనా ఈ అంశం ప్రస్తావిస్తే మంత్రులు సైతం బంగారుబరిపోయన్నాడు. ఏమి జరగబోతోందోనని అందరూ ఎదురు చూస్తున్నారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి పార్టీలో నృష్టించిన దుపాను ఎక్కడ తీరాన్ని తాకుతుందో అంతవట్టక తె.దే పార్టీ వాడు గంభీరమైన మౌనముద్రలో వున్నాడు.

సాయంకాలం దాకా సస్పెన్స్

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12:

తమ సోదరుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హైదరాబాదుకు వచ్చి కూడా తన ఇండికి రాలేదని రెవెన్యూ మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి నేడు వాపోయాడు. శ్రీ శ్రీనివాసులురెడ్డి వ్యవహారంపై పంచాయితీలు జరపడానికి తక్షణం రావాలని పార్టీ అధిష్టానవర్గం ఎలుపునందుకొని శ్రీచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ దేగా నరసింహారెడ్డి ఈ రోజు హైదరాబాదుకు వచ్చారు: పార్టీనుంచి తానే తొలగింపబడినానని

16నమళ్లీకలుసుకుందాం

తమ సోదరుడు ఇంకా అనుకుంటున్నారని ఆయన విలేకరులకు చెప్పాడు. ముఖ్యమంత్రితో, శ్రీ చంద్రబాబు నాయుడుతో వారిదరువురు మాట్లాడారని అయితే ఏమి మాట్లాడారోతమకుతెలియదని అయన చెప్పారు.

"రేపు, ఎల్లుండి నెల్లూరుజిల్లా పర్యటనవుంది. 16న మళ్ళీకలుద్దాం" అని శ్రీ రెడ్డి విలేఖరులకు చెప్పాడు.

కృష్ణమూర్తి నోకామెంట్

శ్రీ శ్రీనివాసులురెడ్డి విశాఖపట్టణంలో శ్రీ చంద్రబాబు నాయుడు చేసిన అరోపణలపై వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి నిరాకరించాడు. శ్రీ చంద్రబాబు నాయుడుపై చేసిన అరోపణల గురించి అయనను విలేఖరులు అడగగా అవినేను చేసిన అరోపణలు కావు చేసిన వారినే అడగండి అని అయన చెప్పాడు.

శ్రీ శ్రీనివాసులురెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రికి తాను, మరికొందరు మంత్రులు సిఫార్సు చేసినట్లు కొన్ని పత్రికల్లో (ఆంధ్రపత్రికకాదు) వచ్చిన వార్తలను అయన ఖండించాడు. రెవెన్యూమంత్రి ఇంటి ఫోటోగ్రాఫ్‌పైన నిఘాపేసి ఉంచినట్లు వచ్చిన వార్తలు తమకు తెలిసినంత వరకు నిజంకావని హోంమంత్రి శ్రీకోటేశ్వరప్రసాదరావు చెప్పాడు.

శ్రీశ్రీనివాసులు రెడ్డి వివాదంపైవ్యాఖ్యానించడానికి నెలూరుజిల్లా ప్రజాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ దేగా నరసింహారెడ్డి నిరాకరించాడు. శ్రీశ్రీనివాసులు రెడ్డి ఇంట్లో అయన సమక్షంలో ఈ వ్యవహారంపై విలేకరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు శ్రీ నరసింహారెడ్డికప్పదాటు సమాధానాలు ఇచ్చాడు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి వ్యవహారం చర్చించడానికి ముఖ్యమంత్రి తమను పిలువలేదని జిల్లాలో తుపానువల్ల నష్టపోయిన అరటితోటలు, తమలపాకు తోటలకు ఎంత నష్టపరిహారం ఇవ్వాలనే విషయం అడగడానికి తమను పిలిపించాడని ఆయన తెలిపాడు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి విషయం గురించి మీతో చర్చించారా అని అడగగా లేదని అయన చెప్పాడు.

ఇప్పుడు కొనసాగుతున్న వివాదం వల్ల జిల్లాలో పార్టీకినష్టం కలుగుతున్నదని భావిస్తున్నారా అని అంటే స్రస్తుతానికి లేదని అన్నాడు.

తమపై కరపత్రాలు వేసి పంచుతున్న వారిపై చర్య తీసుకోవడం లేదని శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన ప్రకటనను ప్రస్తావించగా ఆ విషయంలో చర్య తీసుకోవాలని ఎన్. వి.కి చెప్పామని పత్రికా ప్రకటన కూడా చేశామని అయన చెప్పాడు.

'భయం, భయం, బతుకు భయం'

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 12:

ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం పరిరక్షిస్తాం అని తె.దే నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గత మెత్తి హామీస్తున్నా ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో "భయం భయం బ్రతుకు భయం" వాతావరణం అవహించింది. తమను అప్పృశ్యుడుగా చూస్తున్నారని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి స్వయంగా పత్రికా గోష్ఠిలో చెప్పారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డిని కల్పుకుంటే పార్టీ అధిష్టాన వర్గానికి ఆగ్రహం కలుగుతుందనే భీతి తె.దే పంచాయతీ దగ్గర నుండి కార్యకర్తల వరకు ఏర్పడింది. రాజధానిలో రెవెన్యూ మంత్రి నివాసం వద్ద ఎక్కువ మంది ప్రభుత్వ స్పెషల్ బ్రాంచి సిబ్బంది దర్శనమిస్తున్నారు. రెవెన్యూ మంత్రి ఇంటికి వచ్చి పోయే వారి వివరాలు స్పెషల్ బ్రాంచి సిబ్బంది. పార్టీ అధినాయకులకు తెలియపడుతున్నవే భీతి ప్రబలిపోయింది.

అయితే శ్రీశ్రీనివాసులురెడ్డిమాత్రం స్వర్ణ అవకాశాలతో తమ అధికార నివాసంలో ఉత్సాహంగా కనిపించాడు.

ముఖ్యమంత్రి మండి ఎటువంటి వర్తమానం రాకపోతే నెల్లూరు జిల్లాలో తమ ప్రజాపదన్న కార్యక్రమాలు హుత్తి చేస్తానని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నాడు.

నెల్లూరుకు మళ్లీ తుఫాన్

నెల్లూరు, నవంబర్12:

ఇటీవల సంభవించిన తుఫాను దెబ్బ నుండి నెల్లూరుజిల్లా తేరుకొనక ముందే మళ్లీ తుఫాన్ వస్తుందనే హెచ్చరిక అందింది.

దానితో జిల్లా యంత్రాంగం రిపస్థితిని ఎదుర్కోవటానికి సిద్ధ పడుతోంది.

తీరప్రాంతం అంతటా కీలక ప్రాంతాలకు సహాయక బృందాలను పంపి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. మండల కేంద్రాలకు విత్యావసర వస్తువులను తరలిస్తున్నారు. అవసరమైతే ఆహార శిబిరాలను నెలకొల్పటానికి సిద్ధంగా వున్నారు. తుఫాన్ పరిహాయక చర్యలు ప్రత్యేకాధికారిణి కుమారి తె. సుజాతారావ్, ఇన్ చార్జి కలెక్టర్ శ్రీ ఎన్.పి. సింగ్ ముందుజాగ్రత్త చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో గంటకు 100 కి.మీ. వేగంతో యివాళ సాయంత్రం నుంచి

విశాఖ రిఫైనరీ పైప్‌లైన్‌లో మంటలు: కోట్లాది నష్టం

విశాఖపట్టణం, నవంబర్ 12:

హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన మానెపరిశుద్ధి కర్మాగారం (రిఫైనరీ)కి సంబంధించిన ఒక అయిల్ పైప్‌లైన్‌లో గత అర్ధరాత్రి సమయంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయని పోలీస్ కంట్రోల్‌రూమ్ వాడు తెలిపాడు.

ప్రమాదం జరిగిన ప్రదేశానికి సుమారు పది కిలోమీటర్ల దూరంనుంగి కూడా ఈ మంటలు కనిపించాయి.

తూర్పు నౌకాదళానికి చెందిన శాఖ వాహనభవనం ప్రాంతం సమీపంలో అయిల్‌పైప్‌లైన్‌కు విస్ఫుటంకున్నట్లు కలెక్టర్ మకాం కార్యాలయానికి సమాచారం అందింది. మంటలు రిఫైనరీకి వ్యాపించకుండా ఉండేందుకుగాను, అంటుకున్న పైప్‌లైన్‌ను వెంటనే వేరుచేశారు. రిఫైనరీలోనిఅయిల్ టాంకులు సురక్షితంగా ఉన్నాయని కూడా సమాచారంలో పేర్కొన్నాయి.

ఈ ప్రమాదం వల్ల గణనీయమైన నష్టం కలిగింది.

గత అర్ధరాత్రి కర్మాగారంలో బ్రహ్మాయిల్, ప్రెషర్ పంపులు ప్రద్దలు కావటంతో బ్రహ్మోంధమైన మంటలు చెలరేగాయి పరిసరాలను పైర్‌యూనిట్ల హుటాహుటిన ప్రమాదస్థలానికి వెళ్ళి అగ్నిమాపక చర్యలు ప్రారంభించాయి ఆ ఇండికి ఎగసిన మంటల దగ్గరకి వెళ్లిన ఒక ఫైర్ యూనిట్, ఒక జీపు మంటల్లో తగలబడిపోయాయి. ఆ వాహనాల్లో ఉన్న వారు దూరంగా పరుగులుతీసి ప్రాణాలు రక్షించుకున్నారు.

తెగంటలకు మంటలు పూర్తిగా అర్పడం జరిగింపబడి ఇటీవల కాలంలో ఇంత పెద్ద అగ్ని ప్రమాదం విశాఖపట్టణంలో సంభవింపలేదని చెప్పారు.

ప్రమాదంవల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఇది కొన్ని కోట్లరూపాయల వరకు ఉండవచ్చునని అయన తెలియజేశారు.

రిఫైనరీ ప్రాంతానికి బయట ఉన్న లిప్ట్ పంప్ హౌస్ వెనుకఉన్న పైప్‌లైన్ అర్ధరాత్రి ప్రాంతంలో అంటుకొన్నదని రిఫైనరీ అధికారులు చెబుతున్నారు. రిఫైనరీ ఆవరణలోని అయిల్ టాంకులన్నీ సురక్షితంగానే ఉన్నాయి. అగ్ని ప్రమాదానికి కారణం వెంటనే తెలియలేదు.

పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం.ఎ.బాసిత్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. భట్టాచార్య రిఫైనరీ ఉన్నతాధికారులు. ప్రమాద స్థలానికి వెళ్ళి మంటలను అర్పే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

ఈ ప్రమాదంవల్ల మరణాలు సంభవించినట్లుగాని, గాయాలు పడినట్లుగాని ఈ ఉదయం వరకు ఈ సమాచారం ఏమీలేదు కాని ఎలాంటి అత్యవసర పరిస్థితినయినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండవలసిందని కింగ్‌జార్జి ఆసుపత్రి డాక్టర్లను, ఇతర సిబ్బందిని ఆదేశించారు.

బంగ్లాదేశ్‌లో నలుగురి మృతి : బస్‌డిపో దగ్ధం

ఢాకా, నవంబర్ 12

బంగ్లాదేశ్‌లో శ్రీ ఎర్షాద్ ప్రభుత్వాన్ని తొలగించడానికి తలపెట్టిన ఉద్యమంలో భాగంగా కొందరు ఆందోళనకారులు బస్‌డిపోకు నిప్పుపెట్టారు. ఘర్షణలో యిద్దరు పోలీసులు యిద్దరు నిరసన ప్రదర్శకులు మరణించారు.

ఢాకాలోని పెద్దమార్కెట్‌లు అన్నీ మూసివేశారు. మూడు ప్రతిపక్షాలు నిలుపుమేరకు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి.

పెలిబిజన్ స్టేషన్ పై దాడి చేసిన నిరసన ప్రదర్శకులను అదుపుచేయబోయిన పోలీసులపై దాంబులు పడటంతో యిద్దరు, పోలీసులు మరణించారు.

రెండవ పారామిలిటరి దళాలు మెషీన్ గన్‌తో జరిపిన కాల్పులలో యిద్దరు ప్రదర్శకులు మరణించారు

ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాలపై రాళ్ళు విసురుతుండగా పోలీసులు దాష్పవాయువు ప్రయోగించి లాఠీచార్జి చేశారు. ప్రదర్శకులు ఒక గాడేజికి వాహనాలకు నిప్పుపెట్టారు.

కొందరు బస్ డ్రైవర్లు బంద్ పిలుపును పెడచెవిన పెట్టడంతో మీర్‌పూర్ బస్‌డిపోకు నిప్పుపెట్టారు.

రాముడే రావణుడైతే...

హైదరాబాద్, నవంబరు 12:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా శిశు సంక్షేమ పథకాలు కాంగ్రెసేతర ప్రభుత్వాలు గల రాష్ట్రాలలో సక్రమంగా అమలు జరగడం లేదని విద్యాదులు వస్తున్నట్లు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మార్గరె

అధికారులు 'కాప్ర'లో అగచాట్లు 'నాచారం'లో

హైదరాబాద్, నవంబరు 12:

నగరానికి అనుటుని ఉన్న వివిధ పారిశ్రామిక వాడలలో నాచారం ఏరియా ఒక పెద్ద పారిశ్రామిక వాడ. కీలో పందలాది చిన్నపరిశ్రమలే కాక పాటు ప్రఖ్యాతి గాంచిన కొన్ని పెద్ద పరిశ్రమలు నాచారం ఎక్స్‌రోడ్స్‌నుండి హేమానగర్ వైపుగా వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్నాయి.

వాటిలో కాకతీయకర్బన్, లిక్కర్స్ ఇండియా,యునైటెడ్ బ్రేవరీస్, మెక్‌డోవెల్ లిమ్కా స్పిర్ట్స్‌లలోపాటు పెద్ద ఆయిల్ మిల్లులు, స్టీల్‌రోలింగ్ మిల్లులూ ఉన్నాయి.

ఈ కంపెనీలకు ప్రతిరోజు వచ్చి పోయే వందలాది లారీలు, ఇతర వాహనాలు నాచారం ఇబ్బందులు గురవుతున్నాయి. కారణం ఇండస్ట్రియల్ ఏరియాలోని వివిధ క్రాస్ రోడ్స్‌ను కలుపుతూ ప్రధానంగా ఈ చివరినుండి ఆవిరివరకూ వెళ్ళే ఈ ప్రధాన రహదారి పూర్తిగా పాడయిపోయింది.

పోస్టాఫీస్ సెంటర్‌లోను, డ్యూరోపెస్ కంపెనీవద్ద, దారోజీ కంపెనీ ముందు, లక్ష్మీస్పిన్నర్స్, దార్మినార్‌స్టీల్ కంపెనీముందు, ఇంకా ముందుకుపోతే ఆయిల్ మిల్ దగ్గర రోడ్డు భయంకరంగా గుంటలు పడిపోయి, ప్రమాదాలు జరుగటానికి దారితీస్తున్నాయి. చిన్నవర్షంపడితే గుంటలో, కయ్యాలోనునీడునిండి, దారికనిపించక, రాత్రి వేళలో డ్యూటీలు చేసివచ్చే వందలాది మంది కార్మికులు ప్రమాదాలకు లోనౌతున్నారు.

పరిశ్రమల నుండి వివిధ రకాల పన్నులు, సౌకర్యాలకోసం డబ్బు ఎ.సి.బి.బి.నివాడ పారిశ్రామికవేత్తల నుండి గోళ్ళు ఒకగొట్టి వసూలు చేస్తున్న సౌకర్యాలు కలిపించటంలో మాత్రం నున్నా అని కొందరు పారిశ్రామికవేత్తలు తెలియజేశారు.

నాచారం చౌరాస్తానుండిచిలుకానగర్ వరకుపోయే ఈ ముఖ్యమైన రహదారి 1సంవత్సరం క్రితం చాలాదాగున్నదనీ, ఇటీవల రోడ్డుకు ఒక ప్రక్కన ద్రయినేజీకొరకు, రెండో ప్రక్కన నుండిపి రైన్‌కొరకు సుమారుగా 10 అడుగులోతు కాల్వలుత్రవ్వారని, రైన్స్‌పూర్తి అయిన తరువాత లరిగి అమర్చని కాల్వలలో పూడ్చగా వదిలి చేసినమట్టి ఎక్కడిదక్కడే ఉండి వర్షాలు పడగానే అదికరిగి డాంబర్ రోడ్డుమీదకు పారివచ్చే ప్రమాదాలకు దారితీస్తోందని, అయినా అధికారులు పట్టించుకోవటంలేదని అనేక మంది స్థానికులు తెలియచేశారు.

దానికితోడు ఎక్కడో దూరంగా ఉన్న 'కాప్ర' మొదలిపాలిటీలో ఇక్కడ ఉన్న నాచారం గ్రామాన్ని విలీనం చేయటంతో, అధికారులు అక్కడ, అగదాట్లు ఇక్కడ ఉన్నాయనీ ప్రజలు వాపోతున్నారు.

పారిశ్రామికవాడలోని ప్రధాన రహదారి మీద ఇటీవల లైట్లు సగం దూరంవరకేవేయించాడు. వాటిలో కొన్ని వెలుగుతాయి. కొన్ని వెలగనే వెలగవు. ఒక వేళ వెలిగినా రోజుల తరబడి రాత్రింబవళ్ళు అలావెలుగుతూనే ఉంటున్నాయి. అయినా వాటిని పట్టించుకునే అధికారులు కనిపించటం లేదని కొందరు పారిశ్రామికవేత్తలు తెలియజేశారు.

గురునానక్ జన్మదినం

హైదరాబాద్, నవంబరు 12:

జంటనగరాల నిక్కుడు, సిఖీలు తదితరులు గురునానక్ జన్మదినోత్సవం పిద్దియురబ్ బజారులోవున్న ఎర్ర వైద్యశాలలోను. ఇతర గురుద్వారాలలోను నేటి సల్వాంగ్ దర్బార్‌వద్ద సైభవంగా జరుపుకున్నారు. శ్రీ జేశానంద్ రాష్ట్రవాది గురునానక్‌పై ఒక పుస్తకం అవిష్కరించారు. శ్రీ గురుదయాల్‌సింగ్ స్వామి జ్ఞానేశ్వర్, శ్రీ బాబానానక్ సింగ్, స్వామి పరమానంద్, డా. శకుంతల, శ్రీమతి వందిని, ప్రసంగించారు. కుమారి సుచారాణి వందన సమర్పణ చేశారు.

కోనసీమ ద్రావిడసంఘం

పేదలు లక్షలు అయిన కోనసీమ ద్రావిడ విద్యార్థులకు 87-88సం.కు ప్రాథమిక విద్యనుంచి పోస్టు-గ్రాడ్యుయేట్ స్థాయివరకు ఉపకారవేతనాలు, తిరిగి చెల్లించే అప్పులు యివ్వబడగలవని, దరఖాస్తులు ఈనెల 30లోగాచేరాలని కోనసీమ ద్రావిడ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ కట్టా కామేశ్వరరావు తెలియజేస్తున్నారు.

నగర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి

నగర యువజన కాంగ్రెసు (ఐ) ఉపాధ్యక్షుడుగా పంజాగుట్ట మున్సిపల్ కాంగ్రెసు చెందిన శ్రీ చేగిరెడ్డిమదన్ మోహన్‌రెడ్డి నియమితులైనారు. పార్టీని అట్టడుగు స్థాయివరకు బలపరచి ఆదేశాలను అమలుపరచి, పార్టీ పటిష్టతకు కృషి చేయగలరని ఆశిస్తున్నట్లు నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. సూర్యప్రకాశ్‌రావు ప్రకటించారు.

పక్షిబోర్డు చైర్మన్‌పై అరోపణలు

పక్షిబోర్డు చైర్మన్ శ్రీ సయద్ అహమద్ అలీ తమ పదవికి రాజీనామా చేయాలని పక్షి సమ్యోగితి కౌన్సిల్ కార్యదర్శి శ్రీ మొయిన్‌కార్యాపి కోరారు. పక్షి జాతులు రాష్ట్రపక్షి హోయానని, ముస్లిం గ్రామాలపై సంఘ ఆక్రమణ నిరోధించలేక పోయారని ఆరోపించారు. అప్జల్‌గంజ్‌లో జనరల్ షా నుండీదు చేరును పదుగ్‌మీదుగా హర్షి మ్మ కాలనాన్ని ఆక్రమించిన లారీ యజమానులో దోస్తు ఏర్పాటు చేసిన కమిటీ కుమ్మక్కు అయిందని యీ కమిటీని రద్దు చేయవలసిందిగా హైకోర్టు పుత్తర్వు చేసిందని కనుక పక్షి బోర్డు మొత్తం రాజీనామా చేయాలని కోరారు.

సైన్స్ సెంటర్

ఎ. సి. సైన్స్ సెంటర్ కంప్యూటర్ అడిరెనెస్ కోట్సులో తరగతులు యీ నెల చివరి వారంలో నిర్వహిస్తుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు చేరవచ్చు. 10 రోజుల పాటు జరుగుతుంది. 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బోధన జరుగుతుంది. రుసుము 20 రూపాయలుగా చేరాలి.

'బెల్‌కు' బ్రిటిష్ అవార్డు

దారక్ హెవీ ఎలక్ట్రికల్స్ రామచంద్రాపురం, ప్రభుత్వాధీనపరచబడిన 1987 గౌరవ కృషానం అవార్డును సాధించింది. 1984లో కూడా యీ అవార్డు పొందింది. బ్రిటిష్ ఫ్రభుత్వ విషయాలమంత్రి యీ అవార్డునిస్తున్నది. ప్రపంచంలోకల్లా సురక్షితమయిన 30 పారిశ్రామిక సంస్థలకు యీ ఏటా అవార్డులిస్తారు. ఇది ఆస్కార్ అవార్డు వంటిది. అధిక ఫ్రభావ, తక్కువగా ప్రమాదాలు అధారంగా ఇవి లభిస్తుంది.

నగర నృత్యోత్సవం

పోతుకూచి బృందం హైదరాబాద్ నగర నృత్యోత్సవాలు డిసెంబరులో నిర్వహిస్తుంది. ఎంట్రీలు యీ నెల 15లోగా చేరాలని డైరెక్టరు-కన్వీనరు మీనా భారతి ప్రకటిస్తున్నారు.

జాపనీస్ లలితకళలు

భారత - జాపనీస్ మైత్రి సంఘం ఇండియన్ ఫ్రెడిపవల్ దియేటరు సహకారంతో డిసెంబరు 25 నుంచి 27 వరకు నగరంలో లలితకళలు, జానపద కళల ఉత్సవం నిర్వహిస్తారు.

జపాన్‌నుంచి ఒక ప్రతినిధిబృందం యీనెల 25న హైదరాబాదు వస్తుంది. వాడు పోచంపల్లి, విజయవాడ, పటిపట్టణం, అమరావతి సందర్శిస్తారు.

ఎగ్జి. ఇంజనీరుకు వీడ్కోలు

రిగేషన్‌శాఖ డివ్యూటీ ఎగ్జి. ఇంజనీరు శ్రీ లక్ష్మీనారాయణకు ఇటీవల డిప్లొమా ఇంజనీర్ల సంఘాల వారు ఎర్రమంజిల్‌లోవీడ్కోలు యిచ్చారు. డివ్యూటీ డైరెక్టరు (అడ్మి) శ్రీ చక్రపాణి అధ్యక్షత వహించారు.

శ్రీ వి. రామచంద్రబ్రహ్మణ్యం స్వాగతమిచ్చారు. శ్రీయుతులు భూపాల రెడ్డి, కె.ఎల్.ఎన్‌రెడ్డి, కుప్పుస్వామి ప్రసంగించారు. శ్రీ లక్ష్మీనారాయణ సమయోచిత రీతిన సమాధానమిస్తూ తమ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సై. ఎ. గోపాలకృష్ణమూర్తి వందన సమర్పించారు.

సాంస్కృతిక పునరుర్జీవనం కావాలి

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కళా పరిషత్ నగరంలోని నగర ఉత్సవాలు ఇండియన్ నేవల్ థియేటర్ – పేదిక మీద జవహర్‌నగర్‌లో, జరిగాయి. శ్రీయుతులు టి.యు.కృష్ణన్ కె. కామేశ్వరరావు, వి. నాగభూషణం, పోతుకూచి సాంబశివరావు, బొల్లిముంత శివరామకృష్ణ,ఎ.ఆర్.కృష్ణ, ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక పునర్జీవనం కలగాలని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మంచి పరిపాలన ఉండాలంటే సాంస్కృతిక ప్రాతిపదిక అవసరమన్నారు. శ్రీ శ్రీనివాస, జయదేవ్, కామయ్య, పోతుకూచి రామన్న తమ కవితలు, పాటలు వినిపించారు. గంగిరెద్దుమీదదిన్నరూపకంప్రదర్శించారు. ఈ సంస్థ కార్యదర్శి శ్రీ కె. ప్రతాప రెడ్డి ప్రథమంలో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి ఉన్నదాదే ఆంధ్ర ప్రదేశ్ ఉత్సవాలు అర్థం ఉండగల దని అన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది పర్యటన

హైదరాబాదు, నవంబరు 12:

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం సభ్యులు 60 మంది ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. రంగనాథ్‌నాయకత్వంలో ఈ నెల 13న దక్షిణ రాష్ట్రాలలోని ప్రసిద్ధ సాంస్కృతిక స్థలాలను చూడటానికి విద్యాసాంస్కృతికపర్యటన పేరిట 17 రోజులపాటు పర్యటించ బయలు దేరుతున్నారు. తిరుపతి, కంచి, మద్రాసు, పాండిచేరి, తిరుచునాపల్లి, రామేశ్వరం,కన్యాకుమారి,త్రివేంద్రం, మదురై, గురువయ్యాడు, రెంగుబాడు, మంత్రాలయం వీరు సందర్శిస్తారు.

నెహ్రూ శత జయంతి

హైదరాబాద్, నవంబరు 12:

భారత్ సేవక్ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులైన స్వర్గీయ పండిత జవహర్‌లాల్ నెహ్రూ శతజయంతోత్సవాల సందర్భంగా నవంబర్ 14న రాష్ట్రమంతా జిల్లా, మండల, గ్రామ ప్రాంతాలలో భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో బాల దినోత్సవం ఘనంగా జరుపుతారు. ఈ సందర్భంగా బాల బాలికలకు ఆటల పాటలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు.

నెహ్రూజీ జీవితాన్ని భావి భారత పౌరులైన పిల్లలకు, తెలియ చేస్తారు. నెహ్రూజీ జీవిత చరిత్ర చలన చిత్ర ప్రదర్శన కూడా ఉంటుంది.

స్త్రీలకు ఉద్యోగాల పేరిట దగాములాలు

లోక్యా,నవంబరు 12: జపాన్‌లో పంచి ఉద్యోగాలు ఎరజూపి దగాకోరు మాటలు అగ్నేయా దేశాల్లో చాలా కనిపిస్తున్నట్లు తేలియవస్తోంది.

జపాను న్యాయశాఖమంత్రి చెప్పిన ప్రకారం చట్టవిరుద్ధంగా వలసవచ్చే వారిసంఖ్య విపరీతంగా పెరిగిపోయి 1986లోఅది 38.2శాతంఅయింది. అగ్నేయాసియా దేశాలనుండి చట్టవిరుద్ధంగా వచ్చే వలసదారుల సంఖ్య చాలా పెరిగిపోయింది అన్నారాయన.

వలసకాల చెక్కం ప్రకారం చట్టవిరుద్ధంగా వలసవచ్చే వారిలో 60 శాతం విదేశీమహిళలని, ముఖ్యంగా అగ్నేయాసియావారని వారు అనుమతింపబడిన కాలంకన్న ఎక్కువగా జపాన్‌లో నివసిస్తున్నారని తెలియవస్తోంది.

ప్రేమ, శాంతి అవసరాల్లో వహోయిం(హెల్ప్ ఇవ్‌ఎ) అనేస్వచ్ఛంద సంస్థ శుశూషరి చిక్కుల్లో పడ్డమహిళలకు సాయపడుతూ ఉంటుంది. ఆసంస్థ చెప్పిన ప్రకారం శుశూషరి మహిళలు పరిమితి లేనివస్త్రపు బొమ్మలుగానూ, బార్ గర్ల్స్‌గానూ తప్పనిసరిగా పనిచేయవలసివస్తూ ఉంటుంది.

స్వదేశాల్లో ఉపాధి లేకపోవడం జపాన్‌లో లాభదాయకంగా అవకాశం ఉండటంతో వీరంతా ఈ తగాకోరు మాటలకు బలిఅయిపోతూ ఉంటారు. శుశూషరాలు"యూకిజాన్ (కూలీ) అని పేరు.

జపాను చట్టం ప్రకారం వలస కార్మికులను గుర్తించడం, సైగాతరచు వేధిస్తుంటారు కనుక ఇండస్ట్రియల్ ట్రైనింగ్ పేరుతో వచ్చిన వారిని తమ యజమానులపై దాడాచేసే శక్తి లేకుండా తమకు తరచు పనిచేయవలసివస్తుంటుంది.

శుశూషరి మహిళలు చేరగానే యజమానులు వారి పాస్‌పోర్టులను తీసేసుకుంటారు. ఇక అప్పటి పనికి తప్ప మరెక్కడికి వెళ్ళడానికి వీలు ఉండదు.

విదేశ హెల్ప్‌ఎవ్‌ఎ సంస్థ అక్రమ భయపడ్డవేళనుండి మొత్తం 119 మంది ఈ మాదిరివారికి సహాయం చేసింది. వారికి అసలు జీతమనేదే శేకపోకపడమో, లేక తక్కువజీతమో ఉండేది అని అసంస్థ చెప్పింది. ఈ మాదిరి మహిళలను "జపయుకిపాన్" అంటే దాల్లు, కాంటెల్లు, సైల్ గర్లు వంటి విలాప వ్యాపారమంచి రాల్లో దాసిలు-అంటుంటారు. "కరయూకిపాన్" అంటే విదేశాల్లోఉండే జపాను పామలు అనేమాట మంచి "జపయూకిపాన్" అనేమాటఅల్లాడు.

హెల్ప్‌సంస్థ రక్షణ సహాయంకోరే మహిళలకు ఆహారం, వసతిలేంది వలసవచ్చిన వ్యవహారంలో పాయ పడుతుంది. కొన్ని సందర్భాలలో శుశూషరాలు వంచనకుగురై కూడా జరిపుతారు. జపాన్‌కు వలసమానవులనే ప్రదేశాన్ని కూడా ఈసంస్థ ఇతర దేశాల్లో చేస్తుంది.

జపాను చట్టాల ప్రకారం అవసరమైన సంక్షేమచర్యలు జపానీయులను పెళ్ళాడి ఉండేటప్ప విదేశీ వనితం వివరం దాక్షత వహించడం. ఈ చట్టాన్ని మార్చించేందుకు ఈహెల్ప్ సంస్థ పత్రికీకరణకు ప్రయత్నిస్తోంది.

జీపుతో బస్ ఢీ: ఇద్దరు మహిళల మృతి

పెదురాంతకం, నవంబరు 12: చెంగల్పట్టుకు 25 కిలోమీటర్లదూరంలో గుడువంచి సమీపం లోని ఉరవకక్కం వద్ద అదివారం ఉదయం ఒక జీప్ లిడు వల్లూర్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులో దీకొన్న సంఘటనలో ఇద్దరు మహిళలు మరణించగా మరొక 5 గురికి గాయాలు తగిలాయి.

చెంగల్పట్టు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చిన అనంతరం ఆ మహిళలు మరణించారు. ఈ ఏరుగుడు జీప్‌లో ప్రయాణం చేస్తున్నారు. బస్ డ్రయివర్‌ను అరెస్టు చేశారు.

సోషలిస్ట్ ఫోరం అసంబద్ధ ప్రేలాపన

హైదరాబాద్, నవంబర్ 12:

హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం చేసిన తీర్మానాలు, పథకాలు పరిశీలించిన ప్రజలంగాలు, కాంగ్రెస్‌పార్టీ దివాళా కోరుతనానికి, అసంబద్ధ ప్రేలాపనకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షులు పెంటె పర్మానాథం కనీస పేరతనాం సంఘం అధ్యక్షులు గద్దే దాబురావు, గిరిజన సహకార అధ్యక్షులు నరసింగ్‌నాయక్ వి. సి. కార్పొరేషన్ అధ్యక్షులు కొంచాడ సత్యనారాయణ ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

ఈ మధ్య ప్రధానమంత్రి, వారి కుటుంబసభ్యులు అవినీతి చిట్టిలో కూడుకుపోవడంలో కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన సంక్షోభానికి ప్రత్యామ్నాయంగా ఎప్పటో మరుగున పడిపోయిన సోషలిస్టుఫోరంను పునర్జీవితం చేసిన విషయం అందరికీ తెలుసు. అది కేవలం ప్రధానమంత్రి రక్షణకవచం.

సోషలిజం దాని విలువలపట్ల వీరికి ఏ మాత్రం విశ్వాసంలేదని, పైగా వీరిలో కొంతమంది ప్రజాస్వామ్యవాద సిద్ధాంతాలు వ్యతిరేకమనే సంగతి తెలుగునాట అందరికీ తెలుసునని వీరు అన్నారు.

తెలుగుదేశంపై చేయబడిన అరాచకాలను స్వార్థంతోను, కుట్రలోను చేసినవి. తెలుగుదేశం అవిర్భావం సి.బి.ఎ కుట్ర అనడంకన్నా హాస్యాస్పదమైన విషయం మరొకటిలేదు. సి. బి. ఎ. ఏజంట్లు ఎవరైనాయుంటే వారందరూ కాంగ్రేసే ఉన్నారు. విదేశీగూఢచారి సంస్థలలో లాలూచీపడి దేశభద్రతకు సంబంధించిన రహస్యాలు విదేశీయులకు చేరవేయడంలో కాంగ్రేనాయకులనేక మందికి ప్రత్యక్షంగా సంబంధాలున్నట్లు అరోపణలు రోజూ వింటూనే ఉన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని తాకట్టుపెట్టి వెన్నుపోటు పొడవటానికి కూడ వెనుదీసని జయచంద్‌లు, మీర్జాఫర్లు కోకొల్లలుగా కాంగ్రెస్‌లో ఉన్నట్లు శ్రీ రాజీవ్‌గాంధీ గారే అంగీకరించాడు.

1956 నుండి 1983 వరకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో చేసిన దురాగతాలు, దుర్వ్యవస్థలే, తెలుగుదేశం అవిర్భావానికి అవకాశంలోకి రావడానికి కారణం అనేవిషయాన్ని యిప్పటికైనా కాంగ్రేనాయకులు గుర్తించటం విజ్ఞత కాగలదని వీరు హితవు చెప్పారు. అంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా యీ విధంగా ఒక్కొక్క రాష్ట్రమే కాంగ్రెస్ పార్టీ నుంచి విముక్తమవుతూ వుంటే దిక్కుతోచక యీ విధమైన వక్ర ప్రలాపనలు చేస్తున్నారని వీరు చెప్పారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగుతూ యుంటే యూనియన్ ప్రభుత్వం కూడ పతనం కాగలదు.

ప్రధానంగా కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మౌలికమైన మార్పులు అవసరమని దేశమంతా గుర్తించింది. రాజ్యాంగం అవిర్భవించినాటి నుండి ఎన్నికల్లో మార్పు గవర్నర్లు, కేంద్ర ప్రభుత్వస్వార్థ రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కాంగ్రేసేతర రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసింది ప్రజలు తెలుసు. రాజ్యాంగంలో ఏ వ్యవస్థ ఇంత మొరంగా దుర్వినియోగం చేయబడలే, దన్న విషయం అందరూ అంగీకరించింది. అటువంటి వ్యవస్థను రద్దుచేయమని తీర్మానించడంలో పారిపాలిమిలీగా ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. వంటి యావద్భారత సర్వీసులను కేంద్రం రాజకీయ స్వార్థంలో తమకు ఏజెంట్లుగా వినియోగించుకోడం మూలంగా ఉద్యోగవర్గంలో క్రమశిక్షణ, సామర్థ్యం లోపించడం నీడు కాదనగలరా! రాష్ట్రాలు తలపెట్టిన వివిధ ప్రాజెక్టులందు ప్రపంచ ద్రవ్య సంస్థల నుండి ఆర్థికసహాయం కోసం 'విదేశాలతో ఒప్పందాలు'గా చిత్రీకరించడం ఎంత అసంబద్ధమో ప్రజలు తెలుసుకొనగలరు. ప్రపంచ బ్యాంకు మొదలగు సంస్థలనుండి రాష్ట్రాలు సాధించుకునే ఋణాలు మొత్తం నుండి సుమారు 30 శాతం డబ్బును కేంద్రం మినహాయించడం, ఆ సొమ్ముకుకూడా రాష్ట్రాలు వడ్డీ చెల్లించవలసి రావడం అన్యాయం, అక్రమంకాదా? యూనియన్ ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రాలు అభివృద్ధికి విఘాతం కలగదం లేదా? ఈ విషయాలను ఎత్తిచూపి విమర్శిస్తే, ప్రజాభిప్రాయాన్ని యీ దుర్విధానాలకు వ్యతిరేకంగా సమీకరించడం నేరమా?

సుమారు 40 సంవత్సరాలకాంగ్రెస్ పాలనలో అత్యవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పాలనయంత్రాంగాన్ని ప్రజాశ్రేయంచేసి పవర్ధవంతమైన పటిష్టమైన ప్రభుత్వాన్ని ప్రజలకు అందించడానికి సహకరించవలసిన కాంగ్రెసు నాయకులు వ్యక్తి దూషణలకు శీలసంహారంలాంటికుట్రలకు దిగజారడం దురదృష్టం. 'ఇవి ఆంధ్రులపట్ల అపచారమే అవుతుందని వీరన్నారు. రాష్ట్రం దుర్విషమంగా అనేక వివక్షరాపరిస్థితులనుఎదుర్కొంటున్నవి.

యూనియన్ ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం అంతక మాత్రమే. కాంగ్రే నాయకులు యూనియన్ ప్రభుత్వం నుండి సహాయం సాధించడానికి సహకరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

(మిగతా తొమ్మిదవ పేజీలో)

సభలు-సమావేశాలు

సా. 6. రవీంద్ర భారతిలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అధ్వర్యంలో బాలల దినోత్సవసందర్భంగా సంగీత నాటక కార్యక్రమాలు.

సాయంకాలం 7.30కు రామ్‌కోటి కచ్చి భవన్‌లో దీవన్ ట్రాన్స్‌పోర్టు ఎంప్లాయీస్ కష్టమర్ల సమావేశం రాష్ట్ర జనతా సంఘాల ప్రెసిడెంట్ శ్రీ సోమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథి శ్రీ టి. ఎల్. కపాడియా అధ్యక్షులు.

* * *

ఉదయం 10 నుండి రాత్రి 7 వరకు ఉప్పల్‌రోడ్‌లోని సి.వి.ఎం.ఇ సెంట్రల్ కోర్టులో 1980లో భారతీయ చిత్రకళ ప్రదర్శిన డిసెంబరు 8వరకు ఈనెల 25, 26 తేదీల్లో కొనవు.

* * *

సాయంకాలం6గం.కు బంజారాహిల్స్ రోడ్‌నెం11లోనిట్రస్టుహౌస్‌లో శ్రీమతి కాపిరాజు పేల్ బజార్‌పై ప్రసంగం

మానవ హక్కులకు నేపాల్ సమాధి

లండన్, నవంబరు 12:

తమ ధాలను స్వేచ్ఛగా ప్రకటించే జర్నలిస్టులను, కార్మిక సంఘాల కార్యకర్తలను, విద్యార్థులను నేపాల్ ప్రభుత్వం జైళ్ళలో పెడుతోందని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆరోపించింది.

"నేపాల్–మానవ హక్కుల ఉల్లంఘన" అనే నివేదికలో యీ సంస్థ నేపాల్ ప్రభుత్వం అనుసరిస్తున్న 'దమన వైఖరి' ని ఖండిస్తూ నేపాల్‌లో ఎప్పుడు చూసినా 100 మంది రాజకీయ ఖైదీలుజైళ్లలో వుంటారని, వారందరూ ఖైదీలేనని వివరించింది.

ఇక పోలీసు కస్టడీలోచిత్రహింసలు అతిసాధారణమైపోయాయని, అనుమానితులను చితకబాదుతున్నారని ఆ సంస్థ ఆరోపించింది.రాజకీయఖైదీలచేతవారిపై ఆరోపణలైన నేరాలను 'ఒప్పించటానికి' వారిని కూడా చిత్రహింసం పాలు చేస్తున్నారని ఆ నివేదిక విమర్శించింది.

ఈ చిత్రహింసల వార్తలు బయటికి పొక్కటంలో 1985 మధ్య కాలంలో పోలీసుల కస్టడీలో యిదు క్కుని కనిపించకుండాపోయిన అనేక మంది గురించి ఆందోళన పెరుగుతోందని నివేదికలో తెలిపాడు.

నేపాల్‌లోని కొన్ని చట్టాలను సవరించాలని "అదృశ్యమై"పోయినవ్యక్తుల జాడల గురించి త్వరగా పక్షపాతరహితమైన దర్యాప్తు జరిపించి రాజకీయ ఖైదీలు అందరినీ విడుదల చేయాలని ఆ సంస్థ కోరింది.

ఖైదు పాలయిన రాజకీయ ఖైదీలలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బిష్ణుబహదూర్ మనంధర్, జర్నలిస్టు శ్రీ భైరవప్రసాద్, సంపాదకుడు దోస్తీలామా, విద్యార్థి నాయకుడు శ్రీ రాధేశ్యాం శివకోటి వున్నారు.

1961 ప్రజాభద్రతా చట్టం క్రింద జోనల్ కమీషనర్లు "నేపాల్ శాంతి భద్రతలకు భంగకరంగా వ్యవహరించే వ్యక్తులు"ను 9 నెలలపాటు నిర్బంధ లేకుండా నిర్బంధించ వచ్చు. ఈ డిక్షన్ ఆదేశాలు మూడేళ్ళ వరకు పొడిగించవచ్చు.

"ఏ విధమైన చట్టబద్ధతా లేకున్నా నేపాల్ రాజ నియమించే యీ కమీషనర్లు కొన్ని రాజకీయ విచారణలలో జడ్జీలుగా వ్యవహరిస్తున్నారు" అని యీ నివేదిక ఆరోపించింది.

నేపాల్ రాజ్యాంగం ప్రకారం రాజకీయ పార్టీల నిషేధంవల్ల "సంఘంగా ఏర్పడటానికి"స్వేచ్ఛగా భావ ప్రకటన చేయటానికి వున్న ప్రాథమిక హక్కు పోరోందని ఆ నివేదిక అభిప్రాయపడింది. అంతేకాకప్రెసిడెంట్ డిక్షన్ క్రింద నిర్బంధితులయిన వ్యక్తులకు యితర ఖైదీలకు వున్న మౌళిక హక్కులు కూడా వుండవు" అని నివేదిక విమర్శించింది. 'నేపాల్ రాజకీయ వ్యవస్థ, అధికారంలో వున్న వ్యక్తుల రాజకీయ కార్యకలాపాలను ప్రశ్నించేవారిని అరెస్టుచేసే చట్టంకూడా నేపాల్‌లో అమలులో వుంది.

లండన్‌లో మితవాద సిక్కు మతాచార్యుని హత్య

లండన్, నవంబరు 12:

లండన్‌లోని ఒక స్కూల్ హాలులో జరుగుతున్న ప్రార్థన సమావేశంలో పాల్గొనడానికి యిద్దరు సాయుధులు ఒక మితవాద సిక్కు నాయకుణ్ణి కాల్చి చంపారు. ఈ కాల్పులలో మరో ముగ్గురు గాయపడ్డారని ప్రత్యక్షసాక్షులు, పోలీసులు వెల్లడించారు.

మరణించిన సిక్కు నాయకుని పేరు దర్శన్‌దాస్ వయదేవ్. వయస్సు 33. తమను నామ్‌ధారీసిక్కు తెగకు చెందిన మతాచార్యుడు.

ప్రార్థన సమావేశంలో శ్రీవయదేవ్ ప్రసంగం వినటానికి వచ్చిన వారిలో సిక్కులు, హిందువులు కూడా వున్నారు.

"అదాద్యుడు తన అనుచరుల కెదురుగా ఒక కుర్చీలో కూర్చున్నాడు. ప్రేక్షకులు ఒక్కొక్కరే అయన వద్దకు వెళ్ళి తమ కష్టసుఖాలు చెప్పుకొని ఆశీస్సులు పొంది తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో ప్రేక్షకులలో ఒకరు "సింగారీ సింగ్‌కెల్లె" అనటం వినిపించింది. ఆ వెంటనే ఒక వ్యక్తి తుపాకీ తీసి కాల్పటం ప్రారంభించాడు" అని ఒక ప్రత్యక్షసాక్షి వెల్లడించాడు.

"మొదట అదేదో అటయపాకీ అనుకున్నాను. అయితే ఆ వెంటనే అదాద్యుని నుదుటినుంచి, పొత్తికడుపునుంచి నెత్తురుకారటం కనిపించింది. అయనపై మొత్తం మూడుకాల్పులు జరిగాయనుకుంటాను" అని అయన అన్నారు.

కాల్పులు జరిపిన యిద్దరు సాయుధులను ప్రార్థన సమావేశానికి హాజరైన ప్రేక్షకులు అ వెంటనే పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు వారిని ప్రశ్నిస్తున్నారు.

ఈ కేసును "అంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్"కు అప్పగించాలా వద్దాఅన్న విషయం ఆలోచిస్తున్నట్లు ఒక పోలీసు అధికారి వెల్లడించాడు.

కాల్పులలో గాయపడిన ముగ్గురి అత్యవసర శస్త్రచికిత్సచేశారనీ, వారిలో యిద్దరి పరిస్థితి అందోళనకరంగా వుందనీ పోలీసు వర్గాలు వెల్లడించాయి.

మరణించిన నామ్‌ధారీ మతాచార్యుడు వసుదేవ్ సిక్కు మతగురువు మనకీ దేవ్‌జీ శిష్యుడు.

నామ్‌ధారీ సిక్కులు సిక్కుఉగ్రవాదులకూ, వారు కోరుతున్న ఖలిస్తాన్‌కూ తీవ్ర వ్యతిరేకులని, భారత కార్మిక సంఘం అధ్యక్షుడుశ్రీ దియారాభాబ్రా వెల్లడించారు.

హత్య జరిగిన సమయంలో స్కూల్ హాలులో దాదాపు 200 మంది భక్తులు వున్నారని పోలీసులు చెప్పారు. ఈ స్కూల్ పశ్చిమ లండన్‌లోని సౌథాల్‌లో వుంది. భారత్ ఉపఖండం నుంచి వచ్చిన చేలాది హిందువులు,ముస్లింలు సిక్కులు ఈ ప్రాంతంలోవుంటున్నారు.

రెండో పంటకు నీరు: మసాల ఈరన్న డిమాండ్

కర్నూలు, నవంబర్ 12:

రెండో పంటకు నీరు విడుదల చేయాలని జిల్లాప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ మసాల ఈరన్న డిమాండు చేశాడు. బుధవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ కె. సి కాల్వ ద్వారా రెండో పంటకు నీరు పరపరా విషయంలో ఇటీవల జరిగిన చర్చల్లో కానీ సభ్యులు పార్లమెంటు సభ్యులు మంత్రులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున జిల్లామంత్రి నీటి పారుదల శాఖమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి పాల్గొన్న ఎలాంటి హామీ ఇవ్వలేదనే ముఖ్యమంత్రితో ఈ విషయం చర్చించి నిర్ణయిస్తామని చెప్పినట్లు శ్రీ ఈరన్న తెలిపాడు.

రైతులకు జీవనాధారం రెండో పంటకు లేదని కరువు పరిస్థితులు గుర్తించి మానవత

స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి మూడవవర్ధంతి సందర్భంగా అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెసు(ఐ) కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరచౌదరి జిల్లా యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణ కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాద్ తదితరులు.

విద్యా సంవత్సరాన్ని కాపాడండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 12 :

విద్యా సంవత్సరాన్ని కాపాడేందుకు అన్ని చర్యలూ తీసుకోవలసిందిగా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను, రిజిస్ట్రార్‌లను విద్యా శాఖామంత్రి శ్రీ వి. ఇంద్రారెడ్డి ఆదేశించారు.

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, రిజిస్ట్రార్‌లతో శ్రీ ఇంద్రారెడ్డి మంగళవారం ఇక్కడ సమావేశం జరిపి, విశ్వవిద్యాలయాలకు సంబంధించిన వివిధ సమస్యల గూర్చి చర్చలు జరిపారు. పాఠశాల విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. నరసింహులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఇప్పటికే విద్యాసంవత్సరం నాలుగైదు నెలలు వెనుకబడి ఉన్నదనీ, అందువల్ల ఇతర రాష్ట్రాల్లో మరొకసారి విద్యార్థులకు సీట్లుదొరకే అవకాశం ఉందనీ, అందువల్ల ఎట్టి పరిస్థితులలోను విద్యాసంవత్సరం నష్టపోకుండా ఈ విద్యాసంవత్సరాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ ఇంద్రారెడ్డి విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల సమస్యలను, స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీల పెంపుగూర్చి గూడా ఈ సమావేశంలో చర్చించారు.

సమావేశానికి హాజరైన విద్యార్థి ప్రతినిధులు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని కోరారు. విద్యార్థులు హాస్టల్‌లో ఉన్నా, లేకున్నా మెస్‌చార్జీలు చెల్లించాలని వాడి డిమాండ్ చేశారు.

అన్ని విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల హాస్టళ్ళలో విద్యార్థినులకు పూర్తి రక్షణ కల్పించాసే అవసరమైతే కొత్త భవనాలను నిర్మించాలని శ్రీ ఇంద్రారెడ్డి విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను ఆదేశించారు.

విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న మంది రాలను, గ్రంథాలయాలను పరిపుష్టం చేయాలనీ, విద్యుత్, మంచినీటి కొరత లేకుండా తగ్గకుండా తీసుకోవాలని గూడా శ్రీరెడ్డి ఉపాధ్యక్షులను ఆదేశించారు.

మైనారిటీలపైనాన్స్ కార్పొరేషన్

అనంతపురం, నవంబరు 12 :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కొత్త మార్పును తలపెట్టింది. మైనారిటీలు, బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది.

1984 నవంబరు 22వ తేదీ జి.ఓ. ప్రకారం ఈ సంస్థకు చైర్మన్‌ను ప్రభుత్వం నియమించాడు. అర్థికంగా వెనుకబడిన తరగతులకు, మైనారిటీలలో దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవి. ఇందులో కొన్నిటికి రుణాలు కల్పించి సమూన పథకాలు, స్వయం ఉపాధిపథకాల ద్వారా సహాయం చేయడానికి ఈకార్పొరేషన్ కృషి చేస్తుంది. ఈ పథకాలకు సహాయ పడేందుకు అనేక బ్యాంకులు ముందుకు వచ్చాయి. ఈ సంస్థ రిజిస్టర్డు కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. ప్రతి జిల్లా కేంద్రంలోను దీని కార్యాలయాలున్నాయి.

ఈ సంస్థ రెండు రకాల కార్యక్రమాలు ప్రారంభించింది. 1) దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం. 2) స్వయం ఉపాధికల్పనా పథకం.

దారిద్ర నిర్మూలన కార్యక్రమం క్రింద గరిష్ఠ రుణం రు 5 వేలు మేరకు ఇస్తారు. ఇందులో 30 శాతం మొత్తాన్ని కార్పొరేషన్ మార్జిన్ మనీ కింద ఇస్తుంది. మిగతా 70 శాతాన్ని బ్యాంకులు సమకూర్చుతాయి.

స్వయంఉపాధికల్పనాపథకం క్రింద గరిష్ఠ రుణం లక్ష రూపాయలు కాగా అందులో 25 శాతం మార్జిన్ మనీ ఇస్తారు. అభ్యర్థి 10 శాతం పెట్టుకోవాలి. మిగతా 65 శాతం బ్యాంకు నిస్తాయి.

కరువు సహాయానికి 747 కోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 12 :

దేశంలో కరువులో అల్లాడుతున్న 15 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో సహాయక చర్యలకు రు747.29 కోట్లు మంజూరుచేసినట్లు వ్యవసాయ సహాయ మంత్రి శ్రీయోగేంద్ర మక్వానా తెలిపారు.

పార్లమెంటు ఉభయసభలలో చేసిన ప్రకటనలో ఆయన అస్సాం, బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్, సిక్కిం, పంజాబ్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్ వరద వస్తాయికి సహాయంగా రు244.16కోట్లు కేంద్రం యిచ్చిందని తెలిపారు.

గత ఏడేళ్ళ కాలంలో అనావృష్టివల్ల సంభవించిన నష్టాన్ని రానున్న రబీ కాలంలో పూడ్చటానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఆయన అన్నారు.

రాష్ట్రాలవద్ద మంచినీటి సమస్యను పరిష్కరించటానికి యింకా రు. 600 కోట్లుఉన్నాయని, శ్రీ మక్వానా తెలిపారు. అయితే ఈ పథకాలు అనుకున్నంత వేగంగా పుంజుకోడం లేదని తెలుపుతూ ప్రస్తుతఅమలులోవున్నపథకాలను సంవత్సరం పూర్తి చేయాలని రాష్ట్రాలను కోరినట్లు ఆయన చెప్పారు.

కరువు సహాయంలో అతిముఖ్యమైన భాగంగా ఉపాధి కల్పనకు గాను రు. 400 కోట్లు కేటాయించినట్లు శ్రీ మక్వానా తెలిపారు. ఈ కేటాయింపులకు రోడు యీ కార్యక్రమం అమలులో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయానికి కొందరు కేంద్రమంత్రులకు, కొన్ని రాష్ట్రాల వంతున కేటాయించారని ఆయన అన్నారు.

జానపద విజ్ఞానంపై శిక్షణ తరగతులు

హైదరాబాద్, నవంబరు 12 :

తెలుగు విశ్వవిద్యాలయం జానపద విజ్ఞానంపై 1988మే నెలనుంచి శిక్షణ తరగతులు నిర్వహించడానికి తలపెట్టింది. విస్తాపితులయిన దేశ విదేశాల కాపుజీవులు అధునిక పద్ధతులలో శిక్షణ ఇస్తాడు, ఆ శిక్షణ మూడు విధములుగా జరుగుతుంది. 1988 మే – జూన్ వెల్లో ఒకసారి, 1989 జనవరిలో రెండవసారి, 1989 జూన్‌నెలో మూడో సారి జరుగుతాయి.

భాషాశాస్త్రం లింగ్విస్టిక్స్, మానవ శాస్త్రం ఎంథ్రోపాలజీ, తెలుగు సాహిత్యంలో ఎం. ఏ. మొదటి తరగతిలోగాని, ఉన్నతస్థాయి రెండో తరగతిలోగాని ఉత్తీర్ణులయిన, తెలుగు మాతృభాషగా కలిగినవారు ఈ తరగతులలో చేరటానికి అర్హులు. గిరిజన జానపద కళ్యం ఉంటుంది.

జానపద విజ్ఞానంలో పరిశోధన చేసినట్లుగాని, చేస్తున్నట్లుగాని అధారంఉండాలి. కనీసం గిరిజన జానపద విజ్ఞానాలలో అసక్తి ఉన్నట్లు అధారాలు చూపించాలి. దరఖాస్తు ఫారాలకోసం రిజిస్ట్రారు, తెలుగు విశ్వవిద్యాలయం కళాభవన్, హైదరాబాదు–500004, అనే అడ్రసుకు తగిన స్టాంపులు అంటించిన సొంత అడ్రసుకల కవరు పంపించి తెప్పించుకోవాలి. దరఖాస్తు అందవలసిన చివరి గడువు వచ్చే నవంబర్30, దిశంబరు అనారి వారంలో జరిగే ఇంటర్వ్యూకి పిలువువచ్చిన అభ్యర్థులు సొంత ఖర్చుతో హాజరు కావాలి.

ఎన్నికయిన అభ్యర్థులు శిక్షణ తరగతులకు హాజరు కావడానికి రాను పోను ప్రయాణపు ఛార్జీలిచ్చే ఏర్పాటుంది. వసతి అభ్యర్థులే చూసుకోవాలి. మధ్యాహ్న భోజన సదుపాయం ఉంది. నియమ నిబంధనల ప్రకారం దినకర్యం ఉంటుంది.

ఐ. ఎల్. టి. డి. డివిజను పత్తికొండ మండలంలోని హోసూరు గ్రామంలో ప్రొద్దుతిరుగుడు పువ్వు పైరుపై నిర్వహించిన రైతు సదస్సులో ప్రసంగిస్తున్న వ్యవసాయశాఖ అధికారి శ్రీ జి. మాధవయ్య.

మూడవ రోజునకూడా జమ్మూ బంద్

జమ్ము, నవంబరు 12 :

జమ్ము గవర్నర్ అపాయింట్‌మెంట్ విషయం మీద సాగుతున్న నిరవధిక బంద్ మూడవ రోజు కూడా పాక్షికంగా అమలుకొనసాగింది.

రాజధానిని పాక్షికంగా మార్చటానికి నిరసనగా యీ బంద్ జరుగుతోంది. జమ్మునగరం, పూంచ్, రజౌరి, కథువా, సాంబా, ఉద్దంపూర్, అర్. ఎస్. పురా ప్రాంతాలలో దుకాణాలు మూసివేశారు, వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.

ఈ బంద్‌కు అనేక విద్యార్థి సంఘాలు, బి.జె.పి. జనతా, లోక్‌దళ్(బి), జమ్ము కాశ్మీర్ పాంథర్స్‌పార్టీ అవామీ నేషనల్ కాన్ఫరెన్స్ వంటి రాజకీయ పక్షాలు మద్దతు యిస్తున్నాయి.

కాశ్మీర్ బంద్

గురువారంనాడు విద్యార్థుల పూరేగింపుపై పోలీసుల దాష్టీకానికి నిరసనగా కాశ్మీర్ వర్తక, ఉత్పత్తిదారుల సమాజ్ పిలుపుమేరకు శ్రీనగర్‌లో అనేక ప్రాంతాలలో దుకాణాలు మూసివేశారు.

ప్రభుత్వ, ప్రయివేట్ వాహనాలు మామూలుగానే తిరిగాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, బాంకులు పనిచేశాయి.

నగరంలో భిన్నేదాజ్జంను దిక్కరించి పాకిస్తాన్ అనుకూల ముస్లిం విద్యార్థుల సంఘం ఒక పూరేగింపు జరిపింది.

నాగాలాండ్‌పై ఆంక్షల తొలగింపుకు విజ్ఞప్తి

కొహిమా, నవంబరు 12 :

నాగాలాండ్‌కు నిత్యావసర వస్తువుల సరఫరా నిలిపివేయాలని అస్సాం విద్యార్థి సంఘం 'ఆసు' తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని కేంద్ర మంత్రి శ్రీ రాజేశ్ పైలట్. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంతకి విజ్ఞప్తి చేశారు.

నాగాలాండ్‌లో జరగనున్న ఎన్నికలకు కాంగ్రెస్ (ఐ) తరపున ప్రచార పర్యవేక్షకునిగా వెళ్ళిన శ్రీ పైలట్ కొహిమా నుండి అస్సాం ముఖ్యమంత్రికి ఫోన్ చేసి పెట్రోలియమ్ వంటి నిత్యావసర వస్తువుల రవాణాపై విధించిన ఆంక్షలను పార్యమైనంత త్వరలో ఎత్తివేయాలని కోరారు.

నాగాలాండ్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అస్సాం భూభాగంలో ఏర్పాటుచేసినందుకు నిరసనగా అస్సాం విద్యార్థి సంఘం మంగళవారం నుండి నాగాలాండ్‌పై అర్థిక ఆంక్షలను విధించింది.

రూపా రాజీనామా అంగీకారానికి చైనా నాయకుల సమావేశం

బీజింగ్, నవంబరు 12 :

గతవారం చైనాలో అధికారంలో వున్న కమ్యూనిస్టు పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందున శ్రీ రూపాతియాంగ్ తన ప్రీమియర్ పదవికి ఇచ్చిన రాజీనామాను అంగీకరించడానికి సీనియర్ నాయకులు మంగళవారం సమావేశమయ్యారు.

1980లో ప్రీమియర్‌గా ఎన్నికైన శ్రీ రూపా గడ్డూరంలో పదవికి రాజీనామా ఇస్తూ రాబోయే మార్చిలో పార్లమెంటు సమావేశమై కొత్త నాయకుణ్ణి ఎన్నుకొనే వరకు బాధ్యతలను నిర్వహించడానికి అంగీకరించాడు.

తన వారసుడి పేరు చెప్పడానికి శ్రీరూపా నిరాకరించాడు. అయితే అతను తనకంటె చిన్నవాడని మాత్రం చెప్పాడు. ప్రస్తుతం వైస్ ప్రీమియర్‌గా ఉన్న 59 సంవత్సరాల లీపెంగ్ ప్రీమియర్ కావచ్చని అభిజ్ఞవర్గాలు ఊహిస్తున్నాయి.

'సతి'పై బిల్లు ఆమోదం

జైపూర్, నవంబరు 12 :

1987 రాజస్థాన్ సతి నిరోధక బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. అయితే ఈ బిల్లును ఆమోదించడానికి ముందు పశు రాష్ట్ర హోంమంత్రి శ్రీ గులాబ్‌సింగ్ శక్తావత్ మండి 'ఈ కొత్త చట్టం ఎట్టి పరిస్థితిలోనూ దుర్వినియోగం చేయబడదు' అన్న హామీని తీసుకున్నది.

రెండురోజులపాటు ఈ బిల్లుపై చర్చ జరిగింది. 'సతి' వంటి పాశవిక చర్యను నిషేధించడానికి, ఈ అదాన్ని ప్రోత్సహించినవారికి మరణ దండనను విధించడానికి ఈ బిల్లు అవకాశమిస్తున్నది. అమాయకులను పేడించటం ప్రభుత్వ ఉద్దేశ్యంకాదని, అయితే నేరస్థులను ఎంత మాత్రమూ క్షమించేదిలేదని శ్రీ శక్తావత్ అన్నాడు.

''విధవలను సతీపంగా తగులబెట్టడం మానవతకు విఘాతమని'' ఆయన ఈ ఆచారంపట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

సెప్టెంబరు నెలలో దేవరాల గ్రామంలో రూప్‌కన్వార్ అనే యువతి ఈనాటి ఆచారానికి గురవడంవలన, ఈ ఆచారాన్ని నిషేధించడానికి ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేసిందని, అయితే భవిష్యత్తులో ఈ అమానుష చర్యలను సంపూర్ణంగా నిషేధించడానికి చట్టం చేయటం జరిగిందని ఆయన అన్నాడు.

యూనివర్శిటీ ఉద్యోగులపై దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 12 :

రాష్ట్రంలోని యూనివర్శిటీలలో భోధన భోధనేతర సిబ్బందిని నియమించే సమయాల్లోను, ప్రమోషన్లిచ్చే సమయంలోను రిజర్వేషన్లను పాటించటం లేదని వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపటానికి ఉన్నతాధికార దర్యాప్తు సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

బుధవారంనాడు 60వ వైస్ చాన్సలర్ల సదస్సు ముగిసిన వెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి శ్రీ వి.ఇంద్రారెడ్డి పైవివరాలను వెల్లడించారు. రెండునెలల్లోపల దర్యాప్తు నివేదికను అందజేసే ఈ సంఘానికి నాగార్జున యూనివర్శిటి వీడీ వైస్ చాన్సలర్ శ్రీ వి. స్వామి చైర్మన్‌గా వ్యవహరిస్తారని, ఇందులో ఇద్దరు సభ్యులు కూడా ఉంటారని శ్రీ ఇంద్రారెడ్డి వివరించారు.

ఈ సదస్సుకు 9 మంది వైస్‌చాన్సలర్లు హాజరైనారని మంత్రి పేర్కొంటూ స్కాలర్‌షిప్పుల సంపాదన విషయంలో వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు కూడా మరో కమిటీ ఏర్పాటు చేశామని చెప్పాడు. హాస్టళ్ళలో ఉంటున్న వి. సి. ఎస్. ఎ. ఎస్. టి. విద్యార్థులకే స్కాలర్‌షిప్పులు లభిస్తున్నాయేగాని బయట వుంటున్న ఆ వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు లభించటంలేదని కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన ఆరోపణల మేరకు పై కమిటీని నియమించామని ఆయన అన్నాడు. అవసరమైతే ఈ విషయంలో నియమ నిబంధనలను మార్చే విషయాన్ని పరిశీలించగలమని ఆయన అన్నాడు.

రాష్ట్రంలోని కొన్ని కాలేజీలకు కేంద్రం నుంచి, యు. జి. సి. నుంచి నేరుగా నిధులు వస్తున్నాయని, దీనికి సంబంధించిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం తెలియకుండా పోతున్నాయని, ఈ విషయంలో జోక్యం చేసుకొని నిధుల వినియోగం విషయంలో సమగ్రమైన ఆడిట్ దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని విద్యా మంత్రి తెలిపాడు.

భోధన భోధనేతర సిబ్బందికి సంబంధించిన నేరత సవరణలోని వ్యత్యాసాలను గురించి పరిశీలించేందుకు కృష్ణదేవరాయ యూనివర్శిటి వైస్ చాన్సలర్ శ్రీ ఏబెల్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించామని శ్రీ ఇంద్రారెడ్డి చెప్పాడు.

వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని స్వతంత్ర ప్రతిపత్తిగల 23 కళాశాలల్లో అక్షరాస్యత కార్యక్రమాన్ని అమలుపరుస్తామని, ఈ మేరకు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 250 మంది నిరక్షరాస్యులయిన వయోజనులను అక్షరాస్యులుగా మార్చాలని, దీనికి మార్కులు కూడా వేస్తామని మంత్రి అన్నాడు.

దళిత వారీగా దీనిని మిగతా కళాశాలల్లో కూడా అమలుచేస్తామని ఆయన తెలిపాడు.

అమ్మాయిల హాస్టల్ తనిఖీ

శ్రీ ఇంద్రారెడ్డి అకస్మాత్తుగా యూనివర్శిటీలో అమ్మాయిల హాస్టల్‌ను తనిఖీ చేశాడు, అనమయంలో అత్యంత సెక్యూరిటీ సిబ్బంది, పనివారిని సిబ్బంది లేకపోవటంతో మంత్రి ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు.

చంద్రబాబు 'నో కామెంట్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 12: రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి పంపించిన విపర్యవసాన్తాం పట్ల తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిటీ కన్వీనర్ శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ఎంతమాత్రం ప్రతిస్పందించలేదు.

మంగళవారం సాయంకాలం సుంచే పత్రికా ప్రతినిధులకు అందుబాటులో లేకుండా పోయిన శ్రీ చంద్రబాబు బుధవారం సాయంకాలం గంతిపేటలోని తెలుగు విజయంలో దాకాడు.

కాబట్టి పార్టీ ఆయనతో విదారం తొంగిచూస్తున్నప్పటికీ విలేకరులతో నవ్వుతూనే మాట్లాడేందుకు ప్రయత్నించాడు. అయితే అసలు విషయమేమిటో పెదవి విప్పి చెప్పేందుకు నిరాకరించాడు.

పత్రికలవాడు అడిగిన పలు ప్రశ్నలకి శ్రీ చంద్రబాబు "నో కామెంట్" అనే జవాబిస్తూ కన్పించాడు. మా పార్టీ ఎన్నికల కమిటీ మీటింగ్ జరిగింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావుగారు సమావేశానికి అధ్యక్షత వహించి ఇంతవరకు జరిగిన విషయాలన్నీ వివరించారు అని ఆయన చెప్పాడు. శ్రీ శ్రీనివాసులరెడ్డిపైఎలాంటి చర్య తీసుకోబోతున్నారు? ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? లాంటి ప్రశ్నలకి సమాధానాల్లో ఆయన "నో కామెంట్" అని జవాబిచ్చారు.

అంధులకు ఉపాధి అవకాశాలు

హైదరాబాద్, నవంబరు 12 :

"ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ సంఘాలకు సంఘం" ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న సహాయ సంఘాలకు కార్యాలయాలలో అందులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించడంలేదని దిల్‌సుఖ్‌నగర్ అంధ విద్యార్థుల వసతిగృహం ప్రతినిధి పోస్టుగ్రాడ్యుయేట్ అయిన శ్రీ టి. శంకర్ ఆరోపించాడు. ఈ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉద్యోగాలు కల్పించటకు ప్రభుత్వం ఒక అధికారిని నియమించింది. కాని ఆ అధికారి ప్రభుత్వానికి 14మంది అందులకు ఉద్యోగాలు కల్పించినట్లు తప్పుడు రికార్డు చూపడం వారంతా ఉద్యోగాలులేక చాలా అవస్థలకు గురౌతున్నారని శ్రీ శంకర్ తెలిపాడు.

రాష్ట్రంలో అందులకొరకు అక్రమ పాఠశాలలు తెరిచామని ప్రభుత్వం పదే పదే ప్రకటిస్తుంది. కాని ఇప్పటివరకు ఏ పాఠశాల కూడా తెరవలేదని ఆయన అన్నాడు. ప్రభుత్వం వికలాంగుల డైరెక్టర్ అందులకు అవకాశం యివ్వకుండా శేషం వికలాంగులకే ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపాడు. ప్రభుత్వం వెంటనే వికలాంగుల డైరెక్టరుగా ఐ.ఎ.ఎస్. అధికారిని నియమించి అన్ని వర్గాలకు ఒక్కొక్క డిప్యూటీ డైరెక్టర్‌ను వేయాలని కోరాడు.

రాష్ట్రంలో వికలాంగులు అనేక సమస్యలతో సతమతమవ్తూ మౌనంగా రాజకీయనాయకులు కూడా పట్టించుకోవడంలేదని బహుశా వారికి మాలో పని లేదా అని ఆయన ప్రశ్నించాడు. మాకుకూడా ఓట్లుఉన్నాయి మానవహక్కులు కూడా పరిష్కరించండి, అని ఆయన రాజకీయ నాయకులను అభ్యర్థించాడు.

వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీసాయిబాబా క్రొత్తలో అందులగురించి అధికారులపై పత్రికి తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పించారని కాని ఇపుడు ఆయన కూడా పట్టించుకోవడంలేదని గత 2నెలల నుండి అందులను కలవడమే మానివేశారని శ్రీ శంకర్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు, యం.

పాపయ్య అనే అందుడికి వయస్సు దాటి పోయిందని, ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు కాని ఇంతవరకు నెరవేర్చలేదని ఆయన అన్నాడు. అందులకు ఇవ్వవలసిన ప్రూఫ్‌రీడర్ పోస్టు అధికారులు నిర్లక్ష్యం చేసి ఆ ఉద్యోగాన్నే రద్దు చేశారని ఆయన ఆరోపించాడు.

రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలలో కొద్దిగా కండ్లు కనిపించే అందులకు వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరాడు.

(కం)

మదీనాగూడా, హఫీజ్‌పేట నివాసుల బాధలు

హైదరాబాద్, నవంబరు 12 :

శేరిలింగంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మదీనాగూడా, మదీనాగుడాకాలనీ మరియు హఫీజ్‌పేటలలో ప్రజలు కనీస సౌకర్యాలు లేకుండా చాలా నికృష్టంగా జీవిస్తూ గడుపుతున్నారని నగర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. దాంతృష్ణ తెలిపాడు. 5సంవత్సరాలక్రింద వేసినతారింగుపై నీరు సరిగ్గారావడంలేదని, నీరు సక్రమంగా చేసే తారింగుదాని మోటాడు కాలిపోయిందని, అయినా పట్టించుకోకపోయిందని, నగర పరిహద్దులోని ఈ ప్రాంతంలోనే ప్రజలు ఇన్ని కష్టాలకు గురౌతుంటే గ్రామాల్లో ప్రజలు బాధలు చెప్పనలవికాదని శ్రీ దాలకృష్ణ అన్నాడు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినతర్వాత ఎక్కడచూసినా సమస్యలు పేరుకొనిపోయాయని అనడానికి నిదర్శనం ఈ గ్రామమేనని శ్రీ దాలకృష్ణ అన్నాడు. ఈ గ్రామంలో సౌకర్యాలు కల్పించడంగాని ఏ టా పన్నులు మాత్రం వసూలుచేస్తారని ఆయన చెప్పారు. ఈ సమస్యలపై మున్సిపల్ కమీషనర్‌కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకునేవారు లేరని అన్నాడు. ఈ గ్రామంలో ప్రజలు మంచినీటి కొరకు దూరంలోఉన్న చెరువుకువెళ్ళి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపాడు. అంతేగాక ఈ ప్రాంతంలోని ప్రజలు వ్యవసాయం చేసుకొని జీవిస్తారని, అయినా ఇక్కడ పశువుల వైద్యశాల లేకపోవడంవల్ల వీరి పశువులకు రోగం వచ్చిందంటే అవి మరణించాల్సిందేనని ఆయన అన్నాడు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని ఈ గ్రామాలలో సౌకర్యాలు కల్పించాలని, లేనట్లయితే యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంవద్ద ధర్నా చేస్తారని శ్రీ దాలకృష్ణ హెచ్చరించాడు.

(కం)

ఆంధ్రచిత్ర వారపత్రిక చదవండి

హైదరాబాద్ నుండి
ఆంధ్రప్రదేశ్ టూరిజం వారు మీకు అందిస్తున్నారు
మైసూరు – బేలూరు – హలేబీడు – హంపీ యాత్ర.
ప్రతి నెల నాల్గవ శనివారం నాడు.
యాత్రా సమయం : 8 రోజులు. ఖర్చు : మనిషికి రూ. 700/–
ఎల్.టి.సి సౌకర్యం కలదు.
వివరములకు సంప్రదించండి : ఆంధ్రప్రదేశ్ టూరిజం
మొదట అంతస్తు. గగన్ విహార్,
యమ్.జి. రోడు. హైదరాబాద్-500 001. ఫోన్లు : 556493. 556523, 70087. 77192. గ్రామ్స్ : ఆపిటూర్. టెలెక్స్ : 0425 – 6760 టూర్ ఇన్.
ANDHRA PRADESH TOURISM

నేవల్ సైన్స్ & టెక్నాలాజికల్ లేబొరేటరీ, విశాఖపట్నం
NSTL తో మెయింటనెన్సు కాంట్రాక్టుకు ప్రతిపాదన
Open Tender No. NSTL/301/ST/87-88/ NA/QT/02
విశాఖపట్నం, NSTL వద్ద హైస్పీడ్ బోయింగ్ లాంటి సంబంధించిన మెయింటనెన్సు కాంట్రాక్టుకు ఎన్.ఎస్.టి.ఎల్. కుదుర్చుకోనున్నది.
"హెచ్ విద్యుత్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్–వార్డు రెపేర్ పద్ధతుల బోయింగ్ క్యాబిన్ మెయింటనెన్సుకు."
అర్హత గల పార్టీలు డైరెక్టర్ నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ, విశాఖపట్నం-530 006 వారిని సంప్రదించవలెను.
davp. 683 (1704) 87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
భూసేకరణ ప్రకటనకు ఉపసంహరణ
ఆర్. వి. నెం. భూ. సె. 4/1555/86 తేది :
భూసేకరణ చట్టము 48 (1) యొక్క నిర్ణయము 1894వకు సవరించబడిన భూసేకరణ చట్టము 38 సెక్షన్ 1923 ప్రకారము భూసేకరణ చట్టములోని సెక్షన్ 4 (1) మరియు 6 సెక్షన్ క్రింద షెడ్యూలులోగల భూమి జిల్లా కలెక్టరు నల్లగొండ స్పెషల్ డిప్యూటీ ప్రచురితమైన జిల్లా రాజ పత్రము నెం. 2026 తేది 25-5-1986. మరియు నెం. 2163 తేది 29-9-86కు సంబంధించి నల్లగొండ జిల్లా పోచంపల్లి మండలంలోని ఇనారెడ్డి గూడ మౌజా ఇండ్రియాలో ఇండ్ల స్థలముల కొరకు సేకరించబడిన భూములు భూసేకరణ చట్టము. నుండి ఉపసంహరించదగినవి.

జిల్లా : నల్లగొండ
మండలము : పోచంపల్లి
గ్రామం : శివారెడ్డిగూడ మౌజాఇండ్రియాల
స. నెం. : 312 మరియు 313
వర్గీకరణ : బంజరు
విస్తీర్ణము : ఎ. 8–95 సెం.

(సం) పి. దయాచారి
జిల్లా కలెక్టరు నల్లగొండ
తెలుగు సమాచారము: RoNo. 23–91/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన
భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద జారీచేయబడిన ప్రకటన
ఆర్. వి. నెం. సే. నె.4/40/87 తేది :
నల్లగొండ జిల్లా భువనగిరి మండలము మనిమద్దె గ్రామంలోని ఈ క్రింది షెడ్యూల్‌లో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తము అవగా మనిమద్దె గ్రామము వందలి పేదవారికి ఇండ్ల స్థలముల కొరకై అవసరమగునని నల్లగొండ జిల్లా కలెక్టరు దాఖలించినందునే 1923వ సంవత్సరపు (38వ నెంబరు) భూసేకరణ చట్టము ద్వారా 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టం ద్వారా మార్పు చేయబడిన 1983వ సంవత్సరపు (9వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ చట్టము ద్వారా సవరణ చేయబడిన మరియు 1984వ సంవత్సరపు (68వ నెంబరు) చట్టము ద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు నెం(1)భూసేకరణ చట్టము4(1)సెక్షన్ ననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియగలందుకు ప్రకటించదగినది. మరియు నల్లగొండ జిల్లా కలెక్టరుగారు మండల రెవెన్యూ అధికారి భువనగిరి గారిని వారి సిబ్బందిని పని మనుషులను 4 (1) సెక్షన్ క్రింద అధికారము చెలాయించుటకు ఇందు మూలముగా అధికారము ఇచ్చియున్నాడు. ఇదే చట్టములోని 3 (సి) యొక్క సెక్షన్ క్రింద నల్లగొండ జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ అధికారి భువనగిరి గారిని 5 (ఎ) పరిచ్ఛేదము క్రింద కలెక్టరుగారి విధులు నిర్వహించుటకు అధికారము ఇవ్వదగినది.

షెడ్యూలు

జిల్లా : నల్లగొండ మండలము : భువనగిరి గ్రామము : మనిమద్దె

భూమియొక్క వివరములు	సర్వే నెం.	పట్టాదారుపేరు లేక సుమారు అనుభవదారుపేరు యుద్దేశించిన	సేకరించుటకు విస్తీర్ణము ఎ. సెం.
బంజరు	67	1) బోయపల్లి లింగయ్య	2–82/ 1/
		2) బొడ్డుపల్లి ఏశయ్య	
		3) బొడ్డుపల్లి వెంకయ్య	
	68	4) కర్తుం ఈదయ్య	0–25
	69	5) బొడ్డుపల్లి ఊశయ్య	0–53
		6) మెడ్డుపల్లి రామయ్య	
		7) బొడ

అస్సాం – నాగభూమి దగాదా

అస్సాం–నాగభూమి మధ్య చాలాకాలంగా సరిహద్దు తగాదా నడుస్తోంది. అది ఇప్పుడు తీవ్రరూపం ధరించే ధోరణి కనిపిస్తోంది. ఈనెల 18న నాగభూమి అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల సందర్భంగా వివాదాస్పదమైన సరిహద్దుప్రాంతాల్లో పోలింగ్ నిర్వహించడానికి అడ్డుచెబుతున్న 'ఆసు' (అఖిల అస్సాం విద్యార్థిసంఘం) వాలంటీర్లు నాగభూమికి ఆహార పదార్థాలు, పెట్రోలియం, ఇతర నిత్యావసర వస్తువులు తీసుకువెళ్లే ట్రక్కులను సిబ్సాగర్, గోలాఘాట్, జోర్హాట్ జిల్లాల సరిహద్దుల్లో నిలిపివేస్తున్నారు. దీనివల్ల పరిస్థితి ఉద్రిక్తంగా తయారయింది.

నాగభూమిలో ప్రస్తుతం వివాదాస్పదమైనవిగా పేర్కొంటున్న ప్రాంతాల్లో 1980లోను, 82లోను, 84లోను పోలింగ్ కేంద్రాలను నెలకొల్పడం జరిగింది. అయితే కొన్ని షరతులకు లోబడి ఎప్పటికప్పుడు తాత్కాలికప్రాతిపదికపై అస్సాం ప్రభుత్వం ఆమోదంతో ఈ పోలింగ్ కేంద్రాలను నిర్వహిస్తూ వచ్చారు. ఈసారి ఈ రెండు రాష్ట్రాల మధ్య అవగాహన కుదిరినట్టు కనిపించదు. నాగభూమి శాసనసభకు ఎన్నికల కార్యక్రమం కొనసాగుతున్నందున ఈ దశలో వివాదానికి తావు ఇవ్వవద్దని కేంద్రప్రభుత్వం చేసినసూచన అస్సాంలోని ప్రభుత్వ పక్షానికి, ప్రతిపక్షాలకుకూడా నచ్చినట్టు కనిపించదు. అస్సాం నాగభూమి సరిహద్దు వివాదం పరిశీలనకు కేంద్రంచే నియమితులయిన మాజీ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె.వి.కె. సుందరం చేసిన సిఫార్సులు ఏమయ్యాయో తెలియదు. ఈ సిఫార్సులు నాగభూమి ప్రభుత్వానికి నచ్చలేదని, రాజకీయ కారణాలవల్ల నాగభూమి ప్రభుత్వంపై కేంద్రం ఒత్తిడిచేయడంలేదని చెప్పబడుతోంది. నాగభూమిలో అధికారంలో వున్న కాంగ్రెస్(ఐ) మళ్ళీ అధికారం చేజిక్కించుకోవాలన్న ఉద్దేశంతోనే ఆ రాష్ట్రంపట్ల కేంద్రం పక్షపాతబుద్ధి



చూపుతోందని అస్సాం నాయకులు ఆరోపిస్తున్నారు.

ఏమైనా రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలు దీర్ఘకాలంగా కొనసాగడం మంచిదికాదని అనిపిస్తుంది. ఆందోళనలు, అల్లర్లు చెలరేగి, శాంతి, భద్రతలకు ముప్పువచ్చే పరిస్థితి ఏర్పడేవరకూ ఏ సమస్య అయినా పరిష్కారం కాదనే అభిప్రాయం జనసామాన్యంలోవుంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలు చూపవచ్చుకూడా. ఇందువల్ల జాతికి కలిగే నష్టాన్ని నాయకులు పరిగణలోకి తీసుకుంటున్నట్లుకనిపించదు.

ఎర్షాద్ దమన నీతి

బంగ్లాదేశ్‌లో ప్రతిపక్షాలు తలపెట్టిన 'ఢాకాముట్టడి' ఉద్యమాన్ని నిరోధించడానికి అధ్యక్షుడు జనరల్ హెచ్.ఎం. ఎర్షాద్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. మంగళవారంనాడు ఢాకా నగరంలో పలుచోట్ల ప్రదర్శకులకు, రక్షకదళాలకు మధ్య సంభవించిన సంఘర్షణలలో కనీసం ఆరుగురు వ్యక్తులు పోలీసుల తుపాకిగుళ్ళకి బలి అయిపోగా, లాఠీచార్జీలో పందమందికి పైగా గాయపడినట్లు వార్తలు వెలువడ్డాయి. జనరల్ ఎర్షాద్ రాజీనామా చెయ్యాలని కోరుతూ అవామీలీగ్ అధ్యక్షురాలు శ్రీమతి హసీనా వజెద్, బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఖలీదా జియా నాయకత్వం వహిస్తున్న రెండు ప్రతిపక్ష కూటములు ఈ నిరసనోద్యమాన్ని కలసికట్టుగా నిర్వహిస్తున్నాయి.

జనరల్ ఎర్షాద్ సుమారు ఒక సంవత్సరం క్రితం మాయోపాయంతో ప్రతిపక్షకూటముల మధ్య చీలికతెచ్చి పార్లమెంటుకు ఎన్నికల తంతు జరిపించి తమ అధికారాన్ని చట్టబద్ధం చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన మాటలు నమ్మి ఎన్నికలలో పాల్గొన్న శ్రీమతి హసీనావజెద్ నాయకత్వంలోని కూటమి జరిగిన మోసాన్ని గ్రహించటానికి అట్టేకాలం పట్టలేదు. అధికారపార్టీ ఎన్నికలలో పెద్దపెట్టున అక్రమాలు జరపటంతో జనరల్ ఎర్షాద్ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారన్న ఆశ అడుగంటింది. మళ్ళీ రెండు ప్రతిపక్ష కూటములు సన్నిహితమై శ్రీ ఎర్షాద్‌ని గద్దెదింపేందుకు సమిష్టిగా ఉద్యమం ప్రారంభించాయి. ముందుగా సమ్మెలు, బంద్‌లు జరిపించి తమ బలాన్ని మదింపుచేసుకున్న ఈ కూటములు ఇప్పుడు తమ ఉద్యమాన్ని తీవ్రతరంచేస్తూ ఢాకా ముట్టడి కార్యక్రమాన్ని ప్రకటించాయి. జనరల్ ఎర్షాద్ తమ పదవిని కాపాడుకునే ప్రయత్నంలో పెద్దపెట్టున దమనకాండకు పాల్పడ్డారు. ఐదుగురు ఎం.పి.లు సహా 1100మందికి పైగా ప్రతిపక్ష కార్యకర్తలను కారాగారంలో బంధించారు. 6వేల మందికి పైగా పోలీసులను, పేరా మిలిటరీ దళాలను దింపి ఢాకానగరాన్ని ఒక పెద్ద సైనికశిబిరంలా మార్చివేశారు. అయినప్పటికి ప్రతిపక్షాలు ఢాకాలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించగలిగాయంటే ఎర్షాద్ పట్ల జనంలో ఎంత వ్యతిరేకతఉందో విదితమవుతుంది. ఇప్పటికైనా ఆయన విషయం గ్రహించి, ప్రతిపక్షాల కోరికను మన్నించి ప్రజాస్వామ్యపునరుద్ధరణకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకొనకపోతే అయూబ్‌ఖాన్, టిక్కాఖాన్‌లకు పట్టినగతే పడుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఉత్తరకాండ

కొట్టారట! ఇది నీకు చేసిన అపకారం ఏమి?

క్రోధః ప్రాణహరశ్శత్రుః
క్రోధోఽమిత్ర మహారిపుః
క్రోధోఽగ్నిః సహతీక్ష్ణః
సర్వం క్రోధోఽపకర్షతి 21

కోపం ప్రాణంతీసే క్రూరశత్రువు. పదునైన కత్తి కోపం. సమస్తమునూ అపహరిస్తుంది కోపం.

తపతే యజతే చైవ
యచ్చదానం ప్రయచ్ఛతి
క్రోధేన సర్వం హరతి
తస్మాత్క్రోధం విసర్జయేత్ 22

చేసిన తపస్సు, యజనం, జపం, దానం- సర్వమూ కోపానికి బలిఅయిపోతాయి. అందాటి కోపమునకు స్వస్తి చెప్పాలి.

ఇంద్రియాణాం ప్రదుష్టానాం
అశ్వానా మివదారుణాం
కుర్వీత ధృత్యా సారథ్యం
సంహృత్యేంద్రియ గోచరమ్ 23

మనసా కర్మణా వాచా
దుష్టాం చ సమాచరేత్
శ్రేయోలోకస్య చరతో న
ద్వేష్టీ న చలిష్యతే 24

దోషపద్ధతిగా పరిగెడుతున్న ఇంద్రియాలను ధైర్యముతో నడగొత్తే ఇంద్రియాలను అణచివేయాలి. వాటి ఫలితాన్ని అణచివేయాలి. ఆ విధంగా జీవలోకానికి మనసా వాచా కర్మణా మంచిని కలిగించాలి. ఏ దశలోనూ వగబూనరాదు.

(సశేషం)

అధిసర్గ – 2

ఏతచ్ఛ్రుత్వాతు రామేణ
ద్వాష్ట్ర సంప్రేషితస్తదా 17

అసీతశ్చ ద్విజస్తేన
సర్వ సిద్ధార్థ కోవిదః
అథ ద్విజవరస్తత్ర
రామం దృష్ట్వా మహాద్యుతిః 18

కిం తే కార్యం మయారామ!
తద్బ్రూహిత్వం మమానఘ!
ఏవముక్తస్తు విప్రేణ
రామో వచన మబ్రవీత్ 19

తుక్కు చెప్పినది విని రాముడు ద్వారపాలకుణ్ణి పంపించి ఆ బ్రాహ్మణుణ్ణి రప్పించాడు. భవ్యతేజస్సుగల సర్వధర్మజ్ఞుడు ఆ బ్రాహ్మణుడు వచ్చిరామా! ఏమి పని? రప్పించావు. నావల్ల కావంసేది ఏమి సెలవీయవలసింది? అని అడగగా రాముడన్నాడు.

—: కోపం పాపమూలం :—

త్వయాదత్తః ప్రహారోఽయం
సారమేయస్య వై ద్విజ!
కిం తవాపకృతం విప్ర!
దండేనాభిహతో యతః 20

అయ్యా! చూడు. ఈ తుక్కును నువ్వు

(గత సంచిక తరువాయి)

97 "నువ్వూ రామ్మా- మాతో- చాలా దాగుంటుందట. వినోదపువన్ను కూడా రద్దుచేసాడు. సినిమా వచ్చి చాలాకాలమైంది. మళ్ళీ రెండోసారి వచ్చింది." అన్నాడు వాసు.

"నా కెందుకర్రా ఆ సినిమాలు...! క్రిష్టా- రామా అనుకుంటూవుండాల్సిన దాన్ని. చిన్నపిల్లలు మీరు వెళ్ళిరండి." అంది సుందరమ్మ. "అంపటగా వుంది. నేను వెళ్ళి కాస్సేపు పడుంవాలుస్తాను. మీరు నలుగురూ కూర్చుని కారమ్మ అడుకోండి."

"అలాగేనమ్మా...!" అంది విమల తల్లిని విడిచి ఎడంగా వస్తూ.

"ప్రొద్దుటినుంచీ అలసిపోయారు. కాస్సేపు పడుకోండి పాపం," అంది సరిత కాబోయే అత్తగారివైపు సామదూతిగా- అభిమానంగా చూస్తూ.

సుందరమ్మ ఆప్యాయంగా సరిత బుగ్గలు పుణికి సమాదేశంలోంచి లేచి వెళ్ళింది.

విమల వెళ్ళి కారమ్ బోర్డు, కాయిన్స్ తెచ్చింది. సరిత బోర్డుమీద కాయిన్స్ పేర్చింది. శ్యామం, సరిత ఒకవైపు విమల, వాసు ఒకవైపు

బలాబలాలు సమానంగా వుండటంతో ఒక గేమ్ అయ్యేసరికే నాలుగు కొట్టింది.

సరిత శ్యామం గెలిచాడు.

"చూసావా– అన్నయ్యా... ఇప్పటినుంచే గెలుపు వరినదైంది." అంది విమల బుంగమూతిపెట్టి.

"సారీ... విమలా...! ఇది కేవలం గేమ్. అంతే- జీవితంలో గెలుపు మీ అన్నయ్యదే...! మీ అందరి వెనుక వుండేదాన్నే నేను." అంది సరిత.

"చూసావా... విమలా... మీ వదిన ఏమంటోందో...!" అన్నాడు వాసు చిరునవ్వులో.

కాఫీ చెయ్యడానికి శ్యామం లేచి వెళ్ళింది.

విమల వెళ్ళి ప్లేట్లలో బొబ్బట్లు, మైసూర్‌పాక, పులిహోర నర్ది తెచ్చి సరితకీ, వాసుకీ చెరో ప్లేటూ యివ్వబోయింది.

"కడుపు నిండుగా వుంది విమలా... తినలేను." అంది సరిత.

"పోనీ... యీ మైసూర్‌పాకు ఒక్కటీ తీసుకో." అంటూ ఒక మైసూర్ పాకు ముక్క సరితకి యిచ్చింది విమల.

"మైసూర్‌పాకు, పులిహోర వుంచి బొబ్బట్లు తీసెయ్యవే విమలా...!" అన్నాడు వాసు ప్లేటు అందుకుంటూ.

ఆతడి ప్లేటులోని బొబ్బట్టుని తీసి సరిత కోసం తెచ్చిన ప్లేటులో వేసుకుని వాళ్ళ పక్కనే కూర్చుని తినసాగింది విమల.

"అదేమిటే విమలా...! రెండు బొబ్బట్లూ తినగలవా...?" ఆశ్చర్యంగా అన్నాడు వాసు.

"దిష్టి కొట్టకురా- అన్నయ్యా...! బొబ్బట్లు అంటే నాకెంతో యిష్టం." అంది విమల... బొబ్బట్టు ముక్కని నుంచుతూ.

అన్నాచెల్లెళ్ళు టిఫిన్ తినడం పూర్తయేసరికి శ్యామం ట్రేలో కాఫీలు తెచ్చింది.

ఇంతలో ఒక కునుకుతీసి లేచిన సుందరమ్మకూడా మోహం కడుక్కుని వచ్చి కూర్చుంది.

తల్లికి స్టీలుగ్లాసులో కాఫీతెచ్చి యిచ్చింది శ్యామల.

"నువ్వు టిఫిన్ తిన్నావా– అక్కయ్యా...?" శ్యామలని అడిగింది విమల.

"ఇప్పుడు నేనేం తినలేను బాబూ... హాయిగా కాఫీతాగుతాను- అంతే." అంది శ్యామల.

"కాఫీలు అయ్యాక అంతా త్వరగా తెమలండి. పెందరాళే వెడితేకాని టిక్కెట్లు దొరకవు. హాలు దూరం కూడాను." అన్నాడు వాసు.

బాళికప్పులు లోపలపెట్టి వచ్చింది విమల.

ముగ్గురూ జడలు వేసుకుని మొహాలు కడుక్కుని సిద్ధమయ్యారు.

గులాబీరంగు టెరిలిన్ చీరలో గులాబీ సుందరిలా మెరిసిపోతూన్న సరితని చూసి సంబరపడ్డ శ్యామల, విమల తాముకూడా గులాబీరంగు చీరలు కట్టుకున్నారు.

"తెమిలారా...! అయితే పదండి. అప్పుడే అయిదుంపావు అయింది." అంటూ హెచ్చరించాడు వాసు.

సుందరమ్మకి చెప్పి అంతా చెప్పులు వేసుకుని బయలుదేరారు.

ఇరుగు పొరుగు ఆమ్మాయిలంతా కిటికీ కర్టెన్ల చాటునుంచి వాళ్ళని తొంగితొంగి చూసారు.

కొంతదూరం నడిచాక ఎదురైన ఆటోని మాట్లాడుకున్నారు.

సినిమాహాలుకి చేరేసరికి అయిదునిముషాలు తక్కువ అరయింది.

వాసు వెళ్ళి టికెట్లు తెచ్చాడు.

అంతా హాల్లోకి వెళ్ళారు.

అప్పుడే వైజాగ్ న్యూస్‌రీలు మొదలుపెట్టారు.

(ఇంకా వుంది)



సతిని సమర్థిస్తూ
సంపాదకీయం రాస్తే
శభాష్ అంటారను కొన్నారు
శ్రీ ప్రభాష్ జోషీ గారు !

జనమంతా తిడుతుంటే
జాతి సిగ్గు పడుతుంటే
సతిని సమర్థిస్తూ అనడం భావ్యమా
సంక్షోభం పెంచడం న్యాయమా !

ప్రాణం పోసేదే ధర్మం
ప్రాణం తీసేది అధర్మం
ఆ ధర్మం ముందు
అడ్డుగా తేడా లేదు !

శ్రీరమేశ

లేఖలు

తనిఖీ సమస్య

అయ్యా, మా "అంగలకుదుడు" "హరిజనవాడ" గ్రామానికి రేషన్‌కార్డులు తనిఖీ చేయుటకు కొంతమంది అధికారులు వచ్చినారు. కానీ ఆ అధికార్లు రేషన్‌కార్డులు తనిఖీచేసే విషయంలో పూర్తిగా విషమమయ్యారనుటకు నేను ఎంతగానో విచారిస్తున్నాను. కారణం "కార్డు హోల్డరుకు" సంవత్సరాదాయం రు. 8,000లు ఉండి ఉద్యోగం చేయుచూ, భూమి, ఇండికి కరెంటు ఉన్నట్లయితే వారికి బియ్యం మినహా అనగా పామోలిన్ ఆయిల్. కిరోసిన్, పంచదార. గోధుమలు మొదలగునిత్యావసర వస్తువులు తీసికొనుటకు అర్హులుగా ఆ కార్డులలో నమోదుచేసి "చెక్‌డ్"అని ముద్రవేసి అధికారి సంతకము చేసినారు. ఇంతవరకూ బాగానేఉంది. కానీ అధికారులు రూల్సుప్రకారమే ఉద్యోగ భూమి, ఇండికి కరెంటు ఉన్నవారికి కొంతమందికి సంవత్సర ఆదాయం రు. 3,600లు వేసి బియ్యం, పామోలిన్ ఆయిలు, కిరోసిన్, పంచదార, గోధుమలు మొదలగు నిత్యావసర వస్తువులు అన్నీ తీసికొనుటకు అర్హులుగా వీరికికూడా చెక్‌డ్ అని ముద్రవేసి అధికారులు సంతకము చేయుట ఎంతో హాస్యాస్పదంగా ఉన్నది. ఇక్కడ మనం ముఖ్యంగా ఒక విషయం గమనించాలి... అసలు ఉద్యోగం లేక భూమిలేక సరైన ఇల్లులేక కూలీ చేసుకునే కొంతమందికి సంవత్సర ఆదాయం రు.8,000 లు వేసి వీరికి బియ్యం. మినహా మిగిలిన అన్ని నిత్యావసర వస్తువులు తీసికొనుటకు అర్హులుగా కార్డులో సంతకము చేసినాడు. ఇక్కడ న్యాయం నిలువునా అణగద్రొక్కబడింది. అందరికీ ఒకేరకమైన న్యాయం చేయవలసిన రూ అధికారులను ఏ విధంగా అభినందించాలో ఇక నేను చెప్పనక్కరలేదనుకుంటాను. ఈ రకమైన రేషన్ కార్డులు మా హరిజనవాడ గ్రామములో వందకు పైగా ఉన్నాయి. "కంచే చేనుమేస్తే" అను సామెతను సార్థకంచేసుకున్న ఈ అధికారులు ఈ పద్ధతి ఎందుకు అవలంబించారో మా గ్రామ ప్రజలకు అంతుపట్టని విషయం అయ్యింది.

నలుకుర్తి మేరీబార్లెస్, మెడికల్ అండ్ హెల్త్‌డిపార్ట్‌మెంట్, హరిజనవాడ గ్రామము-522 211.

ఆదుకోండి

అయ్యా, ఉద్యోగసంఘాల నాయకులకు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారైన శ్రీ నందమూరి తారక రామారావు గారు ఉద్యోగ సోదరులపై ఎట్టి పరిస్థితులలో కూడా ఈ రాష్ట్రములో ఆర్టికల్ 311(2)దిని వుపయోగించమని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీనివురస్కరించుకొని ఆ ఆర్టికల్ రాజ్యాంగం నుండి తొంగించాలని గత 26-2-86వతేదీని ఒకరోజు సమ్మెలో పాల్గొన్న లక్షం మంది ప్రభుత్వ వుద్యోగులందరికీ ప్రత్యేక శలవును మంజూరు చేయడం కూడా జరిగింది. కాబట్టి గత 53 రోజులు సమ్మె సందర్భంగాఆర్టికల్ 311(2) చి. క్రింద బర్తరఫ్ చేయబడిన 4 గురు వుద్యోగ సంఘంనాయకులను క్షమించి దయతో తిరిగి వుద్యోగంలోకి తీసుకొని ఏ ఆదాయంలేని వారి కుటుంబాలను ప్రభుత్వం సానుభూతితో ఆదుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

పెంట గంగనాయుడు, బరిగ,
(శ్రీకాకుళం)

బాగుంటున్నాయి

అయ్యా, ప్రతిరోజు ఆంధ్రపత్రికలో ప్రచురిస్తున్న శ్రీ రమేశగారి "నిత్యభారతం" చాలా ఆకర్షణీయంగా వుంటున్నది. ఆయనకి నా అభినందనలు. అలాగే నేత్తం గారు రాజకీయాంపై వ్రాస్తున్న వ్యాసాలు బాగుంటున్నాయి.

బి. సుదర్శన్, 2-6-5. శివరావు పేట, భీమవరం - 534 202.



అణుబాంబుల కోసం తాపత్రయం...

పాకిస్థాన్ అణుబాంబ్‌ను రహస్యంగా తయారు చేస్తున్నట్లు అందుకు అమెరికా అండదండలు పుష్కలంగా ఉన్నట్లు అధారాలుకూడా లభ్యమవుతున్నా జనరల్ జియా ఉల్‌హక్ మాత్రం పాకిస్థాన్ అణుబాంబ్‌ను తయారు చేయడం లేదని ఎట్టి మొహమాటమూ లేకుండా ప్రకటిస్తున్నారు.

నిజానిజాలు నిగ్గు తేలవలసిన సమయంలో మరొక కొత్త విషయం పత్రికలకెక్కింది. పాకిస్థాన్ అణుబాంబ్‌ల తయారీ విషయంలో టర్కీదేశపు సహాయాన్ని కూడా పొందుతోందట.

ఏడు సంవత్సరాల కాలంలో శ్రీ జియా టర్కీకి మూడుసార్లు వెళ్లాడు. ఇటీవల వెళ్లినప్పుడు న్యూక్లియార్ రియాక్టర్‌లకి కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాలను పాకిస్థాన్‌కి టర్కీ సరఫరాచేసే విషయంపైనే మాట్లాడారట. కొన్ని మిలియన్ డాలర్లు విలువ చేసే పరికరాలను టర్కీ పాకిస్థాన్‌కుఎగుమతిచేస్తున్నట్లు స్పష్టంగా వార్తలు అందుతున్నాయి కూడా !

పాకిస్థాన్‌లో అణుబాంబ్‌ల ఉత్పత్తి భారత్ ఉనికిందరంలోని శాంతి భద్రతలకు భంగం కలిగించవచ్చన్న విజ్ఞులమాటలను తేలికగా కొట్టి పారేయడం సందిగ్ధాదేమో...

—వంశీకృష్ణ

భారత్‌కు రష్యా ఆయుధసాయంపై అమెరికా కినుక

ఇటీవలనే శ్రీ రాజీవ్‌గాంధి అమెరికా పర్యటన చేయడం జరిగింది. అయితే యీ యాత్ర 1985లో జరిపిన దానికి దాదాపు పూర్తిగా భిన్నంగా వుండనడంలో అతిశయోక్తి లేదు. యాత్రా ఫలితాలు కూడా ఏమంత ఆశాజనకంగా లేవు. అయితే అమెరికా- భారత సంబంధాలు మెరుగుపడకపోవడం కమ్యూనిస్టు దేశాలలో ముఖ్యంగా సోవియట్ రష్యాకు ఆనందదాయకమైన విషయంగా భావించవచ్చు.

భారత రష్యా సంబంధాలకు 1971 ఒడంబడిక లోకనూతనాధ్యాయాన్ని ప్రారంభించింది. అప్పటి అమెరికా అధ్యక్షుడయిన నిక్సన్ పాకిస్థాన్ పట్ల పక్షపాత వైఖరి అవలంబించడంతో, భారత్ రష్యా సహకారాన్ని ఆశించడం తప్పలేదు. తదుపరి రష్యా ఆఫ్ఘనిస్థాన్‌ను దాదాపు ఆక్రమించుకున్నప్పటికీ భారత్ దానిని నిర్ద్వంద్వంగా ఖండించలేదు. దక్షిణాసియాలో తమ ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న అమెరికా పాకిస్థాన్‌లో సైనిక ప్రభుత్వాన్ని తమ స్వప్రయోజనాలకు వుపయోగించుకోవడం ఆరంభించింది. ఆఫ్ఘనిస్థాన్‌నుంచి వచ్చే పేలాది శరణార్థుల తాకిడిని ఎదుర్కొనేందుకు పాకిస్థాన్ అమెరికానుంచి పెద్దఎత్తున ఆర్థిక సహాయాన్ని అందుకోసాగింది... ఆయుధ సరఫరాలో సైతం అమెరికా పాకిస్థాన్‌కుఅండగా నిలిచింది.

అమెరికా పాకిస్థాన్ సంబంధాలు వృద్ధి చెందడంతో భారత్ సోవియట్ రష్యాపై ఆధారపడటం అనివార్యమయింది. భారత్ సోషలిస్టు దేశంగా తనని తాను అభివర్ణించుకోవడం యిందుకు ముఖ్య కారణం. ఆయుధాలను దిగుమతి చేసుకోవడంలో మధ్యవర్తుల జోక్యం వుండరాదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పశ్చిమ దేశాలకు నిరాశ కలిగిస్తే రష్యాకు అది ఆనందదాయకమయింది.

1962లో భారత్-చైనా యుద్ధం ముగిసిన తదుపరి భారత్ రష్యానుంచి మిగ్ విమానాలను కొనుగోలుచేయడం దీనికి నాంది... క్రమక్రమంగా రష్యన్ జెట్ విమానాలు భారతదేశం ఉపయోగించసాగింది. వందలాది భారతీయ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు రష్యాలో శిక్షణ పొందడం జరిగింది. నిజానికి, రష్యానుంచి అత్యంత అధునికమైన మిగ్ 29 అనబడే పోరాట విమానాన్ని కొన్న మొట్టమొదటి కమ్యూనిస్టేతర దేశం మనదేశం, ఒక అంచనా ప్రకారం భారతదేశం యింత వరకు 5000 కోట్ల రూపాయలు విలువ చేసే ఆయుధాలను మాస్కోనుంచి దిగుమతి చేసుకోవడం జరిగింది. మొరార్జీ ప్రధానిగా వున్న సమయంలోనే 250 కోట్ల రూపాయలు విలువ చేసే మిగ్ విమానాలు, టాంకులు, యుద్ధనౌకల దిగుమతికి ఆర్డర్ యివ్వడం జరిగింది. అంటే పార్టీలో నిమిత్తం లేకుండా రష్యాపై భారతదేశం ఎంతగా ఆధారపడి వుందో తెలియజేస్తోంది.

అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ విధానాలు భారత్‌కు అభ్యంతరకరంగా వుండటం రష్యాకు లాభసాటి అయింది. గత రెండు దశాబ్దాలలో 4 సంవత్సరాలు తప్ప మిగతా కాలంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులే అమెరికా అధ్యక్షపదవి నలంకరించడం గమనార్హం. భారతదేశ విధానాలపట్ల విముఖత ప్రకటించే రిపబ్లికన్ పార్టీ పాకిస్థాన్‌కు ఆర్థికసహాయం చేయడం ద్వారా దక్షిణాసియాలో రష్యా ప్రాముఖ్యతను తగ్గించగలమని భావించింది.

1970 సంవత్సరం నాటికి ప్రతి ఏడాది భారతదేశం అమెరికా నుంచి దాదాపు 160 కోట్ల రూపాయల విలువగల దిగుమతులు చేసుకుంటూండేది. 1986-87 ఆర్థిక సంవత్సరం నాటికి విలువ 60కోట్ల రూపాయలుమాత్రమే. ఇందులో సైతం వచ్చే ఆర్థిక సంవత్సరంలో 18 కోట్ల రూపాయల తగ్గింపు చేయాలని ప్రతినిధుల సభకు చెందిన విదేశవ్యవహారాల సంఘం సిఫారసు చేసింది. భారత్, రష్యాతో వ్యాపార సంబంధాలు పెంచుకోవడమే దీనికి కారణమని అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి వొకరు వివరీకరించారు. ఇదే సమయంలో యీ సంఘం పాకిస్థాన్‌కు కేటాయిస్తున్న ఆర్థిక సహాయాన్ని 15 శాతం పెంచాలని సంఘం యిచ్చింది. ఇప్పటికీ అమెరికా పాకిస్థాన్‌కు ప్రతిఏటా నాలుగు బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నది.

అమెరికా-పాకిస్థాన్ సంబంధాలను దృష్టిలో వుంచుకుంటే భారత-రష్యాల సంబంధాలు సహేతుకమేనని అనిపించక మానవు... అయితే భారత్ అలీనదేశం అయివుండి, తృతీయ ప్రపంచ దేశాలకు వొక నాయకురాలిగా చలామణి అవుతూ, వొక అగ్ర దేశం మీద భారీ ఎత్తున ఆధారపడటం మంచిది కాదు.

రాజీవ్‌గాంధి యీ విషయాన్ని గ్రహించినట్లుగా మనకు యిటీవల ఆయన పర్యటనలవలన విశదమవుతుంది. ఆసియాలో విస్తీర్ణత దృష్ట్యాను జనాభా దృష్ట్యాను పెద్దదైన భారత దేశం స్థానాన్ని అమెరికా గుర్తించలేదంటే పొరపాటే అవుతుంది. ఐక్యరాజ్యసమితికి చెందిన అనేక ప్రపంచ ఆర్థిక సంస్థలలో అమెరికా ప్రాధాన్యత వహిస్తున్నప్పటికీ భారతదేశ అలీనవృద్ధి కార్యక్రమాలలో అవి నిర్వహించే పాత్రను తగ్గించడానికి ప్రయత్నించకపోవడం యిందుకు నిదర్శనం.

సోవియట్ రష్యాకు మేము పూర్తిగా అనుకూలంగా ఎన్నడూ మారలేదు....మేం వారికి అత్యంత ఆప్తులం... మాయందు దేశాంతర్వ్యాపార వ్యాపారం జరుగుతోంది...ఆయుధాల సరఫరా చేసుకుంటున్నాం... అయితే పశ్చిమదేశాలనుంచి కూడ మేం అనేక వస్తువులు దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. అందుకే మేం సోవియట్ యూనియన్‌పై ఆధారపడ్డా మన్నారి. పుకారు మాత్రమే...మేం సంపూర్ణ స్వేచ్ఛావాదులం"

ఈ మాటలుఎవరివో కావు...అమెరికాలో వారి టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తు ప్రధాని రాజీవ్‌గాంధినిర్ద్వంద్వంగచేసినప్రకటన...భారత్‌రష్యాపై ఆధారపడిపోయన్నదని అపవాదు వేసే వారికి యిది కనువిప్పుకూడ...

—చిలికమర్తి సత్యనారాయణ



శ్రీ శాయికృష్ణాఫిలింస్ డివిజన్ షూటింగ్‌లో
అనిల్‌కుమార్, నాగేశ్వరరావు, అర్జున్.

శాయికృష్ణా ఫిలింస్ డివిజన్ చిత్రం

ఉత్తర్వి కావడ ప్రధానపాత్రలో అర్జున్ హీరోగా, వడమూరి బ్రదర్స్ దర్శకత్వంలో శ్రీ సాయికృష్ణాఫిలింస్‌డివిజన్ నిర్మిస్తున్న తొలిచిత్రం షూటింగ్ అక్టోబరు 31వతేదీ ఉదయం ప్రారంభమయింది. ఆరోజు ఉదయం ఆ సంస్థ కార్యాలయంలోనే పూజ చేసి, దేవుడి

సినిమా వార్తలు

పటాలతో ముహూర్తం షాట్ తీశారు. క్లాప్,స్విచ్‌ఆన్ లాంటివి ప్రత్యేకంగా లేకుండా అతిసాదాసీదాగా ముహూర్తం షాట్ తీశారు.

ఆ మరుసటిరోజు ఏ. ఆర్. ఎస్. గార్డెన్స్‌లో ఉత్తర్వి కావడ ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడిపాత్రధారిగా ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడపాత్రధారిగా ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడ ప్రధానపాత్రలో అర్జున్ హీరోగా, వడమూరి బ్రదర్స్ దర్శకత్వంలో శ్రీ సాయికృష్ణాఫిలింస్‌డివిజన్ నిర్మిస్తున్న తొలిచిత్రం షూటింగ్ అక్టోబరు 31వతేదీ ఉదయం ప్రారంభమయింది. ఆరోజు ఉదయం ఆ సంస్థ కార్యాలయంలోనే పూజ చేసి, దేవుడి

సినిమా వార్తలు

పటాలతో ముహూర్తం షాట్ తీశారు. క్లాప్,స్విచ్‌ఆన్ లాంటివి ప్రత్యేకంగా లేకుండా అతిసాదాసీదాగా ముహూర్తం షాట్ తీశారు.

ఆ మరుసటిరోజు ఏ. ఆర్. ఎస్. గార్డెన్స్‌లో ఉత్తర్వి కావడ ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడపాత్రధారిగా ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడ ప్రధానపాత్రలో అర్జున్ హీరోగా, వడమూరి బ్రదర్స్ దర్శకత్వంలో శ్రీ సాయికృష్ణాఫిలింస్‌డివిజన్ నిర్మిస్తున్న తొలిచిత్రం షూటింగ్ అక్టోబరు 31వతేదీ ఉదయం ప్రారంభమయింది. ఆరోజు ఉదయం ఆ సంస్థ కార్యాలయంలోనే పూజ చేసి, దేవుడి

సినిమా వార్తలు

పటాలతో ముహూర్తం షాట్ తీశారు. క్లాప్,స్విచ్‌ఆన్ లాంటివి ప్రత్యేకంగా లేకుండా అతిసాదాసీదాగా ముహూర్తం షాట్ తీశారు.

ఆ మరుసటిరోజు ఏ. ఆర్. ఎస్. గార్డెన్స్‌లో ఉత్తర్వి కావడ ఒక విచిత్రమయిన గెటప్‌లో వటివంగా తొలిషాట్ తీశారు. ఆ రోజు చంద్రకళ కూడా షూటింగ్‌లో పాల్గొంది. ఈ చిత్రంలో ఉత్తర్వి కావడపాత్రధారిగా

విద్యార్థుల ఆటల పోటీలు

హైదరాబాద్, నవంబర్ 12:
ఈనెల 16వ తేదీ నుండి మూడు రోజుల పాటు నల్గొండలోని విక్టోరియా స్మారక ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించారు.

జూనియర్ సీనియర్ బాలుర, బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు బాలురకు మాత్రం ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తారు.

ఆసక్తి గల పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థుల జిల్లా ప్రవేశ దరఖాస్తు నమూనా ధృవీకరణ పత్రాలతో పాటు వివరాలను ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 2గంటలలోగా ఈ క్రింది చిరునామాలో అందచేయాలని విద్యాశాఖాధికారి రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, నిజాంపేట్ రోడ్, హైదరాబాద్.

హైదరాబాద్, నవంబర్ 9:
నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో దాన్ని ఉత్పత్తిని సింగరేణి కాలరీస్ పెంచుతూనే వస్తోంది. ఈ నవంబరు 1-నవంబరు 7 వరకు 8.4 శాతం పెరిగింది.

అసంబద్ధ ప్రేలాపన

(1వ పేజీ తరువాయి)

రాష్ట్ర మీద గ్రామీణవ్యక్తి దోపిడీ చేసే అనేక ప్రాపర్టీలు పరభాషలవారివి. ప్రజల్లో అసంతృప్తి అర్థం కాక ఎంతో వాంగ్మూలం నిలిచి పోయాయి. రాష్ట్రాభివృద్ధి పట్ల కాంగ్రెస్‌వారుకు నిజంగా అనాసక్తి యుంటే యిం చ ర్య కు చేసిన కృషి ఏమిటో ప్రజలకు చెప్పాలని వీడ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మాట్లు పోయింది. గత నాలుగు దశాబ్దాలుగా ప్రజలు ఎదిరించారని, ఇంకా నిరాదరంలో మోసం చేయడం సాధ్యంకాదని గడ 5 సంవత్సరాల రాష్ట్రప్రజలు ఇచ్చిన తీర్పు ఇప్పటికైనా వారికి అర్థమవుతుందని వీడ అన్నారు.

గుంటూరు పరిషత్

తె.దే. అభ్యర్థి డా॥ ఉమాదేవి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12:
గుంటూరుజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి డిసెంబర్ 3వ తేదీన ఎన్నిక జరుగుతుంది. శ్రీమతి దొడ్డపనేని ఇందిర ఆకస్మిక మృతిమూలంగా ఖాళీ ఏర్పడింది.

ఈ పదవికి నామినేషన్లు దాఖలు చేసే గడువు ఈనెల 18వతేదీ. ఎన్నిక ప్రకటన నవంబర్ 14వ జారీచేస్తారు. 19వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్లు ఉపసంహరించుకునే గడువు ఈనెల 22 వతేదీ మధ్యాహ్నం 3గంటల వరకువుంటుంది. పోటీచేసే అభ్యర్థుల తుది జాబితా అదేరోజు ప్రకటిస్తారు.

గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి తె.దే.అభ్యర్థిగా తెనాలికి చెందిన డాక్టర్ ఉమాదేవిని ఎంపిక చేయవచ్చని అంటున్నారు. ఇటీవల తె.దే. పార్టీ సభ్యురాలుగా చేరిన జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ నక్షత్రి రామయ్య కూడా తె.దే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఆయనకు అవకాశాలు వుండవని రాజధానిలో తె.దే వర్గాలు ద్వారా తెలిసింది. పొన్నూరు శాసన సభ్యుడు శ్రీధర్. వీరయ్య చౌదరి పేరు కూడా తె.దే. అభ్యర్థిగా వినిపిస్తోంది.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చీరాల బూరిపేట శాసనసభ్యుడు శ్రీ సోమవర్లి సాంబయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చేగ్రోలు హనుమయ్య, మాజీ శాసన సభ్యుడు శ్రీ కాసుకృష్ణారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ఈ స్థానాన్ని తిరిగి సంపాదించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టుదలలో వుంది.

జిల్లాలోని 50 మండలాల్లో 42 మండల ప్రజాపరిషత్తులు కాంగ్రెస్ ఆధీనంలో వున్నాయి.

పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డి గూడెం మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి కూడా డిసెంబర్ 3వ తేదీన ఎన్నిక జరుగుతుంది. నామినేషన్లు దాఖలుచేసే గడువు ఈ నెల 18వ తేదీ వరకు వుంది. 19వ తేదీన పరిశీలన జరుగుతుంది. నామినేషన్లు ఉప సంహరించుకునే గడువు నవంబర్ 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు వుంది.

నెల్లూరు రూరల్‌మండలం కావుపల్లె గ్రామంలో యుపాన్‌కు పడిపోయిన ఒక అరటితోటలో శ్రీ శశికాంత్‌మిశ్రా. ప్రధాన కార్యదర్శి అఖిల భారత యువజన కాంగ్రెస్ శ్రీ వి. హనుమంతరావు ఎ. పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ వాసిన సూర్యప్రకాశరావు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు.

చక్కదనాల ముక్కుకు రినోప్లాస్టీ

న్యూఢిల్లీ, నవంబరు 12:
ముఖంలో కొట్టవచ్చినట్లు కనిపిస్తూ ముఖానికి ఒక ఆకారాన్నిచ్చేది ముక్కు. చక్కటిముక్కు ముఖాన్ని వి కృ తం చేస్తుంది. అయితే తన ముక్కు చక్కగా లేదని బాధపడే వారుకోకొల్లలు. రినోప్లాస్టీ అనే కొత్త సర్జరీ ముక్కు వంకరలన్నీ చక్కదిద్దుతుంది. ముక్కు బాగోలేదని చాలామందికి, ముఖ్యంగా అడపిల్లలకు పెళ్ళి సంబంధాలు చెడిపోతుంటాయి. అందం, ఆకర్షణ ఉన్న వ్యక్తులకు మాత్రమే లభించే కొన్ని రకాల ఉద్యోగాలు ముక్కు బాగాలేక తప్పిపోయాయని చాలామంది వాపోతుంటారు. అయితే వారంతా రినోప్లాస్టీ ద్వారా తమ ముక్కులను ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు.

రినోప్లాస్టీ అసలు ఇండియాలోనే పుట్టి దేశవిదేశాలకు పాకింది. ముక్కు సహజ రూపాన్నే మార్చి పేసిన రినోప్లాస్టీ ప్రయోగం మొట్టమొదట 1973లో మన దేశంలో జరిగి, ఆ తదుపరి ఈ రకమైన శస్త్ర చికిత్సపట్ల అమెరికా, యూరప్ దేశాల్లో ఆసక్తి పెరిగింది. ఇక ఆ తర్వాత రినోప్లాస్టీ ప్రక్రియ అధునాతనమైన సాంకేతిక మార్పులతో ప్రపంచ ప్రసిద్ధి పొందింది.

బ్రహ్మాండ్ వైద్య పరిశోధన కేంద్రం రినోప్లాస్టీమీద ఇటీవల ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. రినోప్లాస్టీ ప్రక్రియ మనదేశంలో క్రీస్తుపూర్వం 2500 ఏళ్ళ క్రితమే వెలుగులోకి వచ్చిందనీ, ఇదొక అంతర్జాతీయంగా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న ఈ ప్లాస్టిక్ సర్జరీకి పునాది మన దేశం వేసినదేనని సాయుధదళం వైద్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ జగదీష్ నారాయణ్ ఈ సందర్భంగా తెలియజేశారు. రినోప్లాస్టీపై 1977 నుంచి కోట్లు నిర్వహిస్తున్న డాక్టర్ వి. ఏ. సూద్ ఈ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతినార్జించారు.

జి. ఐ. సి. కి 86-87లో లాభం రూ 428 కోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 12:
భారతీయ చమురుసంస్థ 1986-87 పన్ను చెల్లింపుకుముందు కోట్ల 22లక్షల రు.671 చెల్లించాలకు. 428కోట్ల 22లక్షల లాభంఆర్జించినట్లు పెట్రోలియంశాఖ సహాయమంత్రి శ్రీ ప్రమోద్ లోక్‌సభలో వెల్లడించారు.

మొత్తం అమ్మకాలు 258 లక్షల టన్నులు. ఇది 85-86లో 238లక్షల 40వేల టన్నులకు సమకూర్చిపెడుగుదల 8.22 శాతం" అని శ్రీ రామచంద్రారెడ్డికి లిఖితంగా యిచ్చిన సమాధానంలో తెలిపారు.

86-87లో పెట్రోలియం సరుకుల ఉత్పత్తి 197 లక్షల 10 వేలటన్నులని ఉత్పాదన మొత్తం విలువ రు.4215కోట్ల 17 లక్షలని చెప్పారు. వివిధ పథకాలకు పెట్టుబడుల నిమిత్తం అందుబాటు నిధులను వాడుకునే ఆలోచన కలగదన్నారు.

నల్లకుంట, న్యూనల్లకుంటల్లో ఓల్టేజ్ డ్రాప్

హైదరాబాద్ నవంబరు 12:
నల్లకుంట మున్సిపల్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్‌లో విద్యుత్ లో-వోల్టేజి ఉండటం వల్ల వీధి దీపాలు వెలుగడం లేదని, రాత్రి అయ్యిందంటే అందకారంగా ఉంటోందని ముషీరాబాద్ నియోజక వర్గ తెలుగు యువత కన్వీనర్ సి. శ్రీధర్ ఆరోపించారు. న్యూనల్లకుంటలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. శ్రీరామ్‌నగర్‌లో రోడ్ల స్థితి పూర్తిగా పాడయ్యాయి. అంతేగాక రోడ్లను త్రవ్వి డ్రైనేజీ పైపులను రోడ్లపై వేయడం వల్ల "ట్రావెల్ జామ్" అయి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఆయన తెలిపారు.

"ఫీవర్ హాస్పిటల్, ప్రక్కన మెయిన్‌రోడ్డుపై మరుగుదొడ్లు ఉండడం వల్ల ఆప్రాంతమంతా దుర్వాసనవ్యాపిస్తోందని వీటిని వెంటనే ఎత్తేయాలని ఆయన అన్నారు,

నీటియెద్దడి చాలా తీవ్రంగా ఉంది. ఉన్న బోరింగులు పనిచేయడం లేదు. ఈ ప్రాంత కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం వల్లే ఈ సమస్యలు ఎదురౌతున్నాయని ఆయన అన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల నిర్లక్ష్యం వల్ల చెత్తాచెదారం నిలిచిపోయిందని, అలాగే ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కాంతి నగర్‌లింగంపల్లి పార్క్ నిర్మాణానికై గత రెండు సంవత్సరాల క్రితం కాంపౌండ్ నిర్మించారని ఇంతవరకు దాన్ని నిర్మించకపోవడం వల్ల దానిలో చెత్తాచెదారంతో తయారయిందని, కొంతమంది ప్రజలు దీనిని మరుగుదొడ్లుగా ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వం తక్షణం చర్య తీసుకొని సమస్యలను పరిష్కరించి ప్రజలను కాపాడాలని శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

(కం)

700 టేకుషీట్లు బర్మా విరాళం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 12:
సోషలిస్టు రిపబ్లిక్ ఆఫ్ బర్మా యూనియన్ ఆఫ్ బర్మా మన రాష్ట్రానికి విరాళంగా అందజేసిన 700 టేకు కలప షీట్లను వరద బాధితుల కోసం వినియోగించటం జరుగుతుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ గారి ముద్దు కృష్ణమ నాయుడు చెప్పారు.

బుధవారం నాడు లేక్‌వ్యూ అతిథి గృహంలో బర్మా రాయబారి డా. శ్రీ విన్ మాంగ్‌విన్ బర్మా ఎంబసీ తృతీయ కార్యదర్శి శ్రీ యు. విన్ మంగ్ విన్‌తో మాట్లాడుతూ శ్రీ నాయుడు పై విషయాన్ని చెప్పారు.

1986 గోదావరి వరదల్లో ఇళ్ళు కోల్పోయిన గిరిజనులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వటానికి మిగిల్చిన ఈ కలపను వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వారితో అన్నారు.

నగరంలోని మెగర్‌పురా అటస్థలంలో పారిశ్రామిక ప్రోత్సవాలకు కార్పొరేషన్ మేయర్ ప్రారంభోపన్యాసం చేస్తున్న దృశ్యం. (ఎం-కు) శ్రీ కె. వి. రమణ, ఎం. సి, హెచ్. కమిషనర్ శ్రీ హెచ్. ఎస్. బ్రహ్మ పురపాలకశాఖ మంత్రి శ్రీ డి. వి, మోహన్‌రెడ్డి చిత్రంలో ఉన్నారు.

యువతి అపహరణ: పోలీసులపై విమర్శ

హైదరాబాద్, నవంబర్ 12:
తమ 16ఏళ్ళ కుమార్తెను క్రిందటి నెల 26వ ఎవరో ఎత్తుకుపోయారనీ శ్రీ టి. దుర్గయ్య ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసారనీ, ఈసందర్భంగా తమకు అనుమానం ఉన్న ఒక వ్యక్తినికూడా పేరుకూడా అయన తెలిపారనీ, కాని పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్య తీసికోలేదనీ ధారణీయ జనతా యువమోర్చా నిర్వాహకుడు శ్రీ సుదర్శన్ తెలిపారు. ఈ విషయమైనిటి బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ దాల్‌రెడ్డి ఎం. ఎల్. ఎ. హోం మంత్రికి, పోలీస్ కమిషనర్‌కు లేఖ కూడా రాసారన్నారు.

కదిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నికల కార్యక్రమం

కదిరి, నవంబరు 12:
కదిరి మున్సిపల్ చైర్మన్ పదవికి ఈ క్రింది ఎన్నికల కార్యక్రమాన్ని మున్సిపల్ పరిపాలనాధికారి డైరెక్టరు ప్రకటించారు. వార్డులవారీ ఓటర్ల జాబితా ప్రచురణ డిసెంబరు5. ఎన్నికల నోటీసు ప్రకటన డిసెంబర్5 నామినేషన్లదాఖలు గడువు డిసెంబరు 5 నుండి 11వతేదీవరకు ప్రతిరోజు ఉదయం 11 నుండి సాయంత్రం 4గంటలవరకు. నామినేషన్ల పరిశీలన డిసెంబరు 12వతేదీఉదయం 11గంటల నుండి, నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబరు 15వతేదీ సాయంత్రం 3గంటలలోపు. అభ్యర్థుల తుది జాబితా విడుదల డిసెంబర్ 15వతేదీ 3గంటలతర్వాత. పోలింగ్ తేదీ నవంబరు డిసెంబరు 27 ఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు, ఓట్ల లెక్కింపు డిసెంబరు 28వతేదీ ఉదయం 8గంటల నుండి.

ఆయిల్ మిల్లర్ల సంఘం రజతోత్సవం

హైదరాబాద్, నవంబర్ 12:
రాష్ట్ర ఆయిల్ మిల్లర్ల అసోసియేషన్ రజతోత్సవాన్ని బంజారాహిల్స్‌లో ఈనెల 14న జరుపుకుంటుంది. వాణిజ్యసుంకాలశాఖమంత్రి శ్రీ కళావెంకటరావు ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర వాణిజ్యమండలి ప్రెసిడెంట్ ఎం. వి. శ్రీ బి. బి. రామయ్య అధ్యక్షత వహిస్తారు. ఆదనికసమాచారాన్ని అందించే పుస్తకావిష్కరణ జరుగుతుంది, మాజీ అధ్యక్షులకు కార్యకర్తలకు మెమెంటోలు అందజేస్తారు.

15 న దమడుగింజం, పసుపు వాణిజ్య, పరిశ్రమల కేంద్ర సంస్థతో సంయుక్తంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సదస్సు నిర్వహిస్తుంది.

పారిశ్రామికాల కేంద్ర మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ ప్రారంభోత్సవం చేస్తారు. భారీ, మధ్య నీటిపారుదల మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర కార్యదర్శి డా. పి. వి. సినాయ్ ప్రధానోపన్యాసం చేస్తారు.

వివాహం

హైదరాబాదు వాస్తవ్యులు, అడిక్ బోర్డు సభ్యులు శ్రీ ఓలేటి ప్రకాశరావు కుమారుడు చి. శివప్రసాద్‌కు శ్రీ వక్కలంక సుబ్బారావు కుమార్తె చి. సౌ. కల్యాణికి ఈనెల 8వ తేదీ లకిడికాపూల్‌లోని పలేం మేన్షన్‌లో ఆదివారం ఉదయం 11.30 గంటలకు సైనికంగా వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సికింద్రాబాద్

అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం, హైదరాబాదు వద్ద విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనికిగాను అమోదించబడిన మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన అయిటం రేటు టెండర్లని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్)హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నెం II. సి.పి.డబ్ల్యు.డి.నిర్మాణభవన్ 2వ అంతస్తు, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500139వ్యాచే 25.11.87 మ. 3 గంటవరకు కోరబడి అదే రోజు మ. 3.30 గం.లకు తెరవబడును. అంచనా మొత్తం రూ. 45,8830 టెండరు డాక్యుమెంట్లు/స్పెసిఫికేషన్లు పనైరాంతు అదాయంపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చి రూ. 104/- చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) తేది. 23.11.87 సా. 4గం.వరకు ఈ కార్యాలయం నుండి పొందవచ్చును.

davp 635(894)87

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంలోనికొన్ని యూనిట్లకు మిగిలిన సప్లయర్‌ను ఏర్పాటు చేయుటకు గాను టెండర్లు ఆహ్వానించబడినవి. సరఫరాకు చెందిన కాంట్రాక్టర్ల నుండి సరఫరాకు 17.11.87నాటికి గ్యారంటీ ఇంజనీరు (ప్రాజెక్టు) (ఇంటెక్) నం. I. విశాఖపట్నం-530004చే కోటేషన్లు చూస్తారు. అంచనా విలువ రూ. 4.50 లక్షలు సరఫరాకు రూ. 6.750/- ఇతర నివరాలు ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (1717)87

సికింద్రాబాద్

అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం, హైదరాబాదు వద్ద విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనికిగాను అమోదించబడిన మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన అయిటం రేటు టెండర్లని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్)హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నెం II. సి.పి.డబ్ల్యు.డి.నిర్మాణభవన్ 2వ అంతస్తు, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500139వ్యాచే 25.11.87 మ. 3 గంటవరకు కోరబడి అదే రోజు మ. 3.30 గం.లకు తెరవబడును. అంచనా మొత్తం రూ. 45,8830 టెండరు డాక్యుమెంట్లు/స్పెసిఫికేషన్లు పనైరాంతు అదాయంపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చి రూ. 104/- చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) తేది. 23.11.87 సా. 4గం.వరకు ఈ కార్యాలయం నుండి పొందవచ్చును.

davp 635(894)87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద జారీచేయబడిన ప్రకటన

జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ నం. E3/7701/87 తేది. 28.8.87

నల్లగొండ జిల్లా విద్యాలం గ్రామం పరిధిలో రెవెన్యూ మండలంలోని ఈ క్రింది షెడ్యూల్‌లో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తము అవసరమగునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిచేసిందనే 1923వ సంవత్సరపు (38వ నెంబరు) భూసేకరణ చట్టము ద్వారా 1894వ సంవత్సరపు సెం(1)భూసేకరణ చట్టము4(1)సెక్షన్ కనుసరించి యిందుకు సంబంధించిన యావన్మందికి తెలియగలందుకు ప్రకటించబడినది. పరియు ఆంధ్రప్రదేశ్‌గవర్నరుగారు మండల రెవెన్యూ అధికారి నల్లగొండ గారిని వారి నియుక్తుని పని పనులను 4 (1) సెక్షన్ క్రింద అధికారము వెలాయించుటకు ఇందు మూలముగా అధికారము ఇచ్చియున్నారు. ఇదే చట్టములోని 3 (సి) యొక్క సెక్షన్ క్రింద నల్లగొండ జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ అధికారి నల్లగొండ గారిని 5 (ఎ) పరిచ్ఛేదము క్రింద కలెక్టరుగారి విధులు నిర్వహించుటకు అధికారము ఇవ్వడమైనది.

షెడ్యూలు

జిల్లా : నల్లగొండ మండలము : విద్యాలం గ్రామము : విద్యాలం

టూమిమొక్క నెం.	సర్వే నెంబరులు	పట్టాదారుపేరు లేక అనుభవదారుపేరు యుద్దేశించిన	సేకరించుటకు విస్తీర్ణము ఎ. సెం.
మెట్ట	187/2ఎ	ముప్ప భారతమ్మ మెండి లింగయ్య	2-32
..	187/2బి	సామ రిడుపత్తయ్య, మెండి లింగయ్య సామ రామయ్య	0-22
..	187/2సి	మండి లతీప్, పందిరి లక్ష్మయ్య	0-27
..	187/3ఎ	మండి గాయులు, ముప్ప భారతమ్మ	0-36
..	187/3బి	మండి పర్సింహ్మ, పందిరి కోటయ్య	0-09
..	187/3సి	సామ రామయ్య, (ఒక వ్యవసాయ దారి)	0-03
			5-09
..	188	మండి లింగయ్య, మండి లతీప్, రాములు పర్సింహ	0-26
..	189	కోమటిరెడ్డి, రామయ్య	4-39
			10-34

(సం) పి. దయాచారి
జిల్లా కలెక్టరు నల్లగొండ

తెలుగుసమాచారం : Ro.No. 23.70/NAL/Adl/C2/87

OIL & NATURAL GAS COMMISSION
SOUTHERN REGIONAL BUSINESS CENTRE

కృష్ణా, గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

టెండరు నోటీసు CE/18/ADVT/87-88

ఈ దిగువ వివరించిన పనులకు రిజిస్ట్రర్డ్/అనుభవం గల కంట్రాక్టర్ల నుండి సీలుడ్డి"8"ఫారంలో స్వీకరించబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని పేరు	టెండరు ఖరీదు	టెండరు డాక్యుమెంట్ల అమ్మకం తేది	టెండరు స్వీకరించు తేది	టెండరు తెరచుతేది సమయం
	ఎ. అందనావిలువ				
	బి. భద్రతసొమ్ము	రు. 50			
	సి. సెక్యూరిటి డిపాజిట్				
	డి. టెండరుఖరీదు			సా.4గం. వరకు	సా.3గం. వరకు 3-30గం
1)	న.గో.జిల్లా చింతనపల్లి గ్రామం పిపి పంప్ అర్టి డ్రిల్ సెట్ వద్ద కెమికల్ షెడ్ మరియు సంబంధిత సివిలు పనులు	2 మాస	16-11-87 నుండి 30.11-87 వరకు	2.12.87	2-12.87
ఎ)	రు. 2.30 లక్షలు				
బి)	రు. 5750/-				
సి)	రు. 19000/-				
2)	తూప్పు. పర్సను 100 మరియు కృష్ణాజిల్లా లో ఓఎన్ జిసి డ్రిల్‌సైట్సు (6 సైట్స్)వద్ద 800 ఎంఎం లోపలి వ్యాసంగల కేసింగు పైపు ఏర్పాటుచేసి, బిగించుట.	8 మాస	16-11-87 నుండి 30-11-87 వరకు	2.12.87	2-12.87
ఎ)	రు. 863850/-				
బి)	రు. 17277/-				
సి)	రు. 50693/-				

టెండరు డాక్యుమెంట్లు, కాంట్రాక్టు నిబంధనలను పై తెలిపిన ధీజును ప్రతి పనికి సైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి, రాజమండ్రి వారి పేర్న డ్రాఫ్ చేసిన ఇండియన్ పోస్టలు ఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమచేసి, డిప్యూటి సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్), రాజమండ్రి-533103 వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

ఏకారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు ఓ.ఎన్.జి.సి. రిజర్వు చేసుకొని యున్నది, అనుభవం గల కంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంట్రాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, దారియ వ్యాపారం సాల్వెన్సీ సర్టిఫికేట్, అనుభవము సర్టిఫికేట్‌ను దరఖాస్తు లోపాటు జతపర్చి, టెండరుఫారం కోసం దాఖలు చేసుకొనవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిలు)

తరలి "Pol House" ఫోన్లు : 237358 237359

ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
డి.జి.పి. ఆఫీసు కాంపౌండ్, బైపాస్ రోడ్, హైదరాబాద్-500004

సవరణ నోటీసు తేది: 27-10-87

రెఫరెన్స్ : ఏ.పి.ఎస్.పి.హెచ్.సి.లిమి, హైదరాబాద్ టెండరు నోటీసు నెం. 15/87-88 తేది: 16-9-87

పైన తెలియజేసిన టెండరు నోటీసు పాక్షికంగా సవరిస్తు ఈక్రింది సవరణ జారీ చేయడమైనది.

క్రమ సంఖ్య నెం. 4 : వరంగల్ జిల్లా, హనుమకొండ, పాలెస్టు కార్యాలయం దగ్గర 72 హెచ్‌పి/ఏసి క్వార్టర్ల నిర్మాణం. బ్యాచ్-I

క్రమసంఖ్య నెం. 5 : వరంగల్ జిల్లా, హనుమకొండ, పాలెస్ట్ కార్యాలయందగ్గర 72 హెచ్‌పి/ఏసి క్వార్టర్ల నిర్మాణం. బ్యాచ్-II

i "పాలెస్టు ఆఫీస్ దగ్గర, హనుమకొండ,కు బదులు "డి.ఎ.ఆర్, అవరణ, హనుమకొండ:అని రెండు పనులకు చేరి చదువుకొనవలెను,

ii టెండరు షెడ్యూళ్ళ అమ్మకం మరియు టెండర్లు అందుకొను తేది ఈ క్రింది విధంగా మారుతూ పేయబడినవి.

ఎ) టెండరు షెడ్యూళ్ళ అమ్మకం తేది 18-12-87 మరియు 19-12-97

బి) టెండర్లు అందుకొను తేది 30-12-87

ఇది వరకే తెలియ జేసినట్లు ఇతర వరకునిలో ఎలాంటి మార్పులు లేవు.

చెయిర్మెన్&మేనేజింగ్ డైరెక్టర్
తెలుగు సమాచారం Rg. No. PH/ 88-145//Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూసేకరణ ప్రకటన

భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద జారీచేయబడిన ప్రకటన

ఆర్.వి.నెం. టూ.నె 4/2561/87 తేది 30-9-87

నల్లగొండ జిల్లా నర్సేకల్ మండలము మంగంపల్లి గ్రామములోని ఈ క్రింద షెడ్యూల్‌లో చూపబడిన భూములు ప్రజోపయోగము నిమిత్తం అవసరమగునని నల్లగొండ జిల్లా కలెక్టరు దానిచేసిందనే 1923వ సంవత్సరపు (38వ నెంబరు) భూసేకరణ చట్టము ద్వారా 1976వ సంవత్సరపు (22వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టం ద్వారా మార్పు చేయబడిన 1983వ సంవత్సరపు (9వ నెంబరు) ఆంధ్రప్రదేశ్ చట్టము ద్వారా సవరణ చేయబడిన మరియు 1984వ సంవత్సరపు (68వ నెంబరు) చట్టముద్వారా సవరణ చేయబడిన 1894వ సంవత్సరపు సెం (1) భూసేకరణ చట్టము 4(1) సెక్షను కనుసరించియిందుకు సంబంధించిన యావన్మందికి తెలియగలందుకు ప్రకటించబడినది. మరియు నల్లగొండ జిల్లా కలెక్టరుగారు మండల రెవెన్యూ అధికారి నర్సేకల్ గారిని వారి నియుక్తుని. పనిపనులను 4(1) సెక్షన్ క్రింద అధికారము వెలాయించుటకు ఇందు మూలముగా అధికారము ఇచ్చియున్నారు. ఇదే చట్టములోని 3(సి) సెక్షన్ క్రింద నల్లగొండ జిల్లా కలెక్టర్ మండల రెవెన్యూ అధికారి నర్సేకల్ గారిని 5(ఎ) పరిచ్ఛేదము క్రింద కలెక్టరు విధులు నిర్వహించుటకు అధికారము ఇవ్వడమైనది.

జిల్లా : నల్లగొండ మండలం : నర్సేకల్ గ్రామము : మంగంపల్లి

టూమిమొక్క నెం.	సర్వే నెంబరులు	పట్టాదారుపేరు లేక అనుభవదారుపేరు యుద్దేశించిన	సేకరించుటకు విస్తీర్ణము ఎ. సెం.
	13	దాదుపల్లి రాంకిషన్ రావు తండ్రి వెంకట్ రావు	1-33
	14	దాదుపల్లి రాంకిషన్ రావు తండ్రి వెంకట్ రావు	0-26
	15	దాదుపల్లి రాంకిషన్ రావు తండ్రి వెంకట్ రావు	1-26
	16	దాదుపల్లి రాంకిషన్ రావు తండ్రి వెంకట్ రావు	0-38
	21	దాదుపల్లి రాంకిషన్ రావు తండ్రి వెంకట్ రావు	0-21
		మొత్తం	5-24 గుం.

కరువు స్మశానంలో తోడేళ్ల శవాలవేట

పేదరికం, దారిద్ర్యాలను కూకటివేళ్లతో పెగులెంచుకొని, గుండెరాయి చేసుకుని తమ పిల్లలను అడవుల్లో తోడేళ్లకు ఆహారం చేసి ఉడుచుకుని పారిపోతున్న రాజస్థాన్ గిరిజన కుటుంబాల దయనీయగాథలు మానవ హృదయాన్ని కలచివేయక మానవు. కాలేకడుపులకు పట్టెడన్నం దొరకని నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడేవారు కొందరైతే, కడుపు నిండ దానికి వడువు వృత్తిని ఎంచుకుంటున్నారు. మరికొందరు. ఉదయ్‌పూర్ జిల్లాలోని కొత్రా సబ్‌డివిజన్‌లో దారిద్ర్యపరిస్థితులైన ఒక దంపతులు తమ ఇద్దరు పిల్లలను పరిహద్దుల్లోని అడవుల్లో వదిలి పారిపోయినట్లుతెలుస్తోంది. తల్లితండ్రుల అశక్తతకు బలైపోయిన ఆ ఇద్దరు పిల్లల్లో ఏడేళ్లబాలుడు మాత్రం దగ్గరున్న చెట్టుమీద ఎక్కికూర్చుని ప్రాణం కాపాడుకోగా; అతని చెల్లెలు 18 నెలల పసిపాప, తోడేళ్లకు, అతని కళ్లెదుటే హృదయవిదారకంగా వీల్చివెండాడి కడుపునింపుకొన్నాయని వెట్టివిద్యూలనా పనితి కార్యకర్త కైలాస్ సత్యార్థి తెలియజేశాడు. జరిగిన మోసాన్ని చెట్టుకొమ్మల్లోంచి స్వయంగా చూస్తూ ఏమీచెయ్యలేక పోయిన ఆ బాలుడు దిగ్భ్రమతో 48 గంటలు చెట్టుకు వేలాడుతూ గడిపాడు. రెండు రోజుల తర్వాత దారిన పోయే బాటసారి ఒకడు అతన్ని రక్షించి తనవెంట తీసుకుపోయాడు.

ఆ అడవుల్లో అడవులు అలమటులు, మూలికలు తింటూ తమ కుటుంబం చాలా రోజులు కాలక్షేపం చేసిందనీ, అయితే కొన్నాళ్ళకు ఆ మూలికలు కూడా కరువయినాయనీ గిరిజన బాలుడు చెప్పాడు. దారిద్ర్యం భరించలేక తమ తల్లిదండ్రులు మొదట పిల్లలిద్దరినీ చంపేద్దామనుకున్నారనీ, కానీ అలా చేయలేక చివరికి గుర్కపట్టి ఏడుస్తున్న పాపను, తనను తోడేళ్ళ దయాదాక్షిణ్యాలకు వదిలి చీకటిమాటున మాయమైనారనీ ఆక్రూరవాడు తెలిపినట్లు సత్యార్థి తెలియజేశాడు. అనవాలు పట్టలేని విధంగా తోడేళ్ళు సగంపీక్కుతిన్న పసిపిల్లల శవాలు అనేకం కొత్రా సబ్‌డివిజన్‌లోనే బుల్గా గ్రామం అడవుల్లో కనిపించినట్లు గ్రామీణులు తెలియజేస్తున్నారు.

కడుపుకాటకాలు సంభవించినందువల్ల తమ రాష్ట్రంలో అనేకులు ఆకలిదాపులకు గురౌతున్నారన్న వార్తలను రాజస్థాన్ ప్రభుత్వం ఖండిస్తున్నది. అయితే ఉదయ్‌పూర్ ప్రాంతంలో అడ గ్రామాలు తిరిగి వచ్చిన తర్వాత ఇక్కడ కడుపుకోతల్లో చిక్కి నిర్భాగ్యులు చాలమంది ఉన్నారని సత్యార్థి తెలియజేస్తున్నాడు. కిందటినెల 10వ తేదీ మెహతీ గ్రామంలో పార్కి అనే 65 ఏళ్ళ వృద్ధురాలు ఆకలికి తట్టుకోలేక మరణించినట్లు ఆయన చెప్పాడు. కొడుకు, కోడలు పని వెతుక్కుంటూ గ్రామం విడిచి వెళ్ళిపోగా, దిక్కులేనిదయి అపె ఆకలిలో నేలపై విరుచుకు పడిపోయిందని ఆయన చెప్పాడు. అది గమనించిన పొరుగువాళ్ళు ఆమెకు అంబలి తాగించారనీ, అదికూడా ఇముడ్చుకోలేక ఆమె తాగిందంతా కక్కుకుని చనిపోయిందని ఆయన వివరించాడు.

సాదా గ్రామంలో 55 ఏళ్ల వయస్కుడు రోజూ అడవులెళ్ళి ఒక చెట్టు ఖరదుతింటూ రోజులు వెళ్ళతీసేవాడనీ, ఆ బెరడు వివంగా పనిచేసి ఆఖరికి అతను మరణించాడని అదివాసీ ఏకతా సమితికూడా తెలియజేసింది. మరికొన్ని గ్రామాల్లో స్త్రీలు ఆకలి బాధను తట్టుకోలేక పడుపు వృత్తితో పొట్ట పోసుకుంటున్నారని సత్యార్థి తెలిపాడు. సాయంత్రమయ్యే సరికి ముస్తాబై హైవేమీదికి చేరుకునే వరతులంతా వచ్చిపోయే వాహనాలను ఆపి విటులను ఆకర్షిస్తుంటారనీ, విధిలేక ఆఖరికి కేవలం 15 రూపాయలకు అమ్ముడుపోయే వారని సంపన్నులు పరదాలకు వాడుకుంటున్నారని ఆయన తెలియచేశాడు.

ముసిపాలు ఒలకబోస్తూ ముద్దుముద్దుగా మృగధనోహరంగా ఉన్న ఈ మోడల్ పెళ్ళికూతురిపేరు మిచిలీహార్డీ. బెర్కెలీ కెళ్ళివాడు రూపొందించిన ఈ అందమైన డ్రెస్ వేసుకుని ఈ వద్దెనిమిదేళ్ళ పడుచుపిల్ల లండన్‌లో ఇటీవల ఒక ప్రదర్శన ఇచ్చింది. అందరినీ అలరించే ఈ డ్రెస్‌వెనుక ఉన్న కుచ్చుపొదవు మహాగా 50 అడుగులు. దానిని మతిమెత్తగా మోస్తున్న నుకుమారులు ఓ పదిమంది! తలే గమ్మత్తుగా చూపడల్ని ఇష్టే ఆకర్షించి గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కబోతున్న ఈ డ్రెస్‌ఖరీదు 3,000 పవుండ్లు మహా!! (ఎసియా పీఠర్‌ఫ్ కాపీరైట్)

తమిళనాడు అసెంబ్లీలో వాగ్వివాదం, వాకౌట్

మద్రాసు, నవంబరు 12 :

శ్రీలంక తమిళ సమస్యపై యిచ్చిన వాయిదా తీర్మానానికి స్పీకర్ అనుమతిని నిరాకరించటంతో తమిళనాడు శాసనసభలో అరగంట మర్షణ వాతావరణం నెలకొన్నది. చివరకు తీర్మానానికి నోటీసు యిచ్చిన డి.ఎం.కె. పక్షం వాకౌట్ చేశారు.

ఈ విషయంపై డి. ఎం. కె., కాంగ్రెస్ (ఐ) సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. సభ్యులు ఒక్కసారి ఒకడు కాలు దువ్వారు. సభ్యులిద్దరూ దాని స్పీకర్‌చేసిన విజ్ఞప్తిపరిలచలేదు. సభ్యుల వ్యాఖ్యలు రికార్డులలోకి పోరాదని ఆయన ఆదేశించాడు.

సభా సమయంలో అరగంట వృథా అయిందని స్పీకర్ వ్యాఖ్యానించాడు. తొలుత తాము యిచ్చిన నోటీసు పరిశీలించని డి. ఎం. కె ఉపనాయకుడు శ్రీ పనోజ్జారన్ ప్రస్తావించటంతో గొడవ మొదలయింది. తమతీర్మానానికి ముందే అనుమతి నిరాకరించానని, దానికి సంబంధించిన విషయాలు తన చాంబర్‌లోనే తన పరిధిలో ప్రస్తావించిందరాదని స్పీకర్‌అన్నాడు.దానితో డి.ఎం.కె సభ్యుడు శ్రీ రహ్మాన్‌ఖాన్, తదితరులు లేచి నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా కాంగ్రెస్ (ఐ) సభ్యులు నినాదాలు చేయటంతో వివాదం పెరిగింది.

న్యాయశాఖ కార్యదర్శిగా నారాయణరావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ నవంబరు 12 :

న్యాయశాఖ అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ డి. నారాయణరావును న్యాయశాఖ శాసనసభావ్యవహారాలకార్యదర్శిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది.

న్యాయశాఖ విభాగంలో పని చేసే వారికి కార్యదర్శిగా ప్రమోషన్ ఇవ్వడం ఇదే ప్రథమం. అంతకు ముందు ఆడిషియరీ విభాగం నుంచి న్యాయశాఖ కార్యదర్శిగా నియమించేవారు.

భారత ఉపరాష్ట్రపతి ప్రశాంతి నిలయం రాక

అనంతపురం, నవంబరు 12 :

ఈనెల 21, 22, 23 తేదీలలో ఉపరాష్ట్రపతి డా. శంకర్‌దయాళ్ శర్మ, ప్రశాంతి నిలయంలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్‌ను సందర్శిస్తారని అనంతపురం జిల్లా పౌరసంబంధాల అధికారి తెలిపాడు. (వి)

న్యూఢిల్లీ, నవంబరు 12 :

పశ్చిమ రంగంలో ఒక పోట భారత వైమానిక దళ జెట్ విమానం కూలిపోయింది. పైలట్ మాత్రం తప్పించుకున్నాడు.

అద్భుతం - అలమేలుమంగా విలాసం

అన్నమయ్య సాహిత్యం అనంతవాహిని. అన్నమయ్యభావ సౌందర్యానికి ముగ్ధులుకాని రసికులుండరు. అన్నమాచార్య వంశీకుర్తలు దివ్యనుగుంధాలను వెదజల్లే నవరత్నాలు. తం 'పదకవితా పితా మహుని' సాహిత్యంలో 'జగదేగ విభునిరాణి'గా కీర్తించబడ్డ అలమేలుమంగ లక్ష్మీస్వరూపిణి. ఆదేవిని లోకమాతగా, శృంగారరసాధి దేవతగా కీర్తించి తరించాడు అన్నమయ్య.

అలమేలుమంగ, శ్రీనివాసుల దివ్యగానం వున్న లక్ష్మిని "జయలక్ష్మి! వరలక్ష్మి" అంటూ స్తుతిస్తాడు. ఆమె ఇష్టసఖులు. ఆమెను నవవధువుగా అలంకరిస్తూ 'గంధమునీ మేనిశాలి కంపే యెక్కువా" "పీకన్నులందు కంపే కమలములు మనమా" అనిఆమె దివ్యసౌందర్యాన్ని "ఇన్ని రాసులయినికి, యింతి లెలువవురా" అంటూ అలమేలు మంగమ్మను వర్ణిస్తాడు. ఆ అందాలరాశియైన ముగ్ధమ్మ వల్లకిలో యెక్కించి కళ్యాణపీఠిక వద్దకు తీసుకు సుమధురంగా గాయని శ్రీమతి రామలక్ష్మీరంగాచారి గానంచేయగా, కళాకారిణులు భావయుక్తంగా నృత్యం చేశారు. "ఏమొకొచిగుడుట దరమున" "చక్కని తల్లికి చాంగుభళా" అంటూ వర్ణిస్తాడు. మధురంగా పాడిన కీర్తనలవి. పరమేశ్వరి. వేదమాత చక్కనితల్లి, వెంకట విభుని ప్రాణమోహనవరాణి ఈ చక్కని తల్లి దివ్యానుభవాలను వర్ణిస్తూ ప్రదర్శించిన అనాటి కార్యక్రమం రసికులకు కనులవిందు.

శృంగార లీలను ఆధారంగా రూపొందిన నృత్య నాటిక 'అలమేలుమంగా విలాసం'. ఒక విధంగా చెప్పాలంటే, అలమేలుమంగ కళ్యాణకావ్యం ఇంటి ఆడపడుచు. అన్నమయ్య కన్యాదాతయై అలమేలుమంగకు, శ్రీహరికి కళ్యాణోత్సవం చేయించటం అనాటి నృత్యనాటిక కథాంశం. అన్నమాచార్య విరచిత సుప్రసిద్ధ కీర్తనలు ఎరికూర్చి, వాటికి నృత్యరూపం కంగచేసిన మనగుడువు శ్రీమతి ఉమారామారావు గారిది. మనోజ్ఞంగా, మధురంగా, ప్రశంసనీయమైన సృజనాత్మకతతో రూపొందించిన ప్రదర్శన అనాటిది, చాలా రసవత్తర ప్రదర్శన

నూతన కార్యక్రమాలు ప్రదర్శించటంలో ప్రముఖపాత్ర వహిస్తున్న సాంస్కృతిక సంస్థ 'తన్మయి' మరోసారి తమ ప్రత్యేక స్థానాన్ని ఈ వినూత్న ప్రదర్శన ద్వారా నిరూపించుకున్నది.

మొదటి అంకంలో ప్రపంచానికి అంతటికిని తల్లిగాను, దయాస్వరూపిణి ఎత్తారు. అనందోత్సాహాలతో పల్లకి మోస్తున్న సఖులను ఒక ఇష్టసఖి "కుటుకగ నడవరో! కొమ్మలారా! అపె అలంకరణ చెదరనీయకండి అపె నెన్నుడుడు చెమరిస్తోంది"అంటూ మందకిస్తుంది పడువిగావస్తున్న శ్రీనివాసునికి మంగళ నీరాజనాలిచ్చి, అదివ్యపాదార విందాలనుకడుగుతారు. "ఇదెపెండ్లిలగ్నవేళ, యింతికి, నీకు నుదతి మోవిచిగుళ్ల సోదిల పత్రికలు" అనే పదాలను సుమధురంగా వ్రాసిన అన్నమయ్య భావాలను మనోజ్ఞంగా ప్రదర్శించారు. అనాటి నర్తకీమణులు. ఆమె నవ్వు తగి అయనకు తలంబ్రాలు. అలమేలు మంగ పలుకుల పరసాలు మంగళాష్టకాలు. పెండ్లి పాటలతో పారాణి పళ్ళెంతో హాస్యం అరతారు.

తర్వాతసఖులు ఆదివ్యనవవధూవరుల శోభన మందిరాన్ని అలంకరిస్తాడు. కలదింనెమాట కంయనియాట అంటూ ఆట పట్టిస్తారు. "మనసు యెక్కడో వుంది, తనువు యెక్కడో వుంది" అని అనాటి కార్యక్రమంలో సఖులు జ్యోతిర్మయి, వనజ అద్భుతంగ ప్రదర్శించి ప్రదర్శనకు పుష్టినిచ్చారు.అదేవిధంగా శ్రీ కళ కూడా ఎంతో ఆనందంగ ప్రదర్శన కావించినది. కుమారి సాధన శ్రీనివాసుడుగా ఎంతో పాత్రోచితముతో ప్రదర్శన చేసినది. అలమేలుమంగగ శ్రీమతి అనూరాధ సిగ్గును చక్కగ అభినయించినది. ప్రదర్శన చాలా సృజనాత్మకంగా జరిగింది.

అనాటి కార్యక్రమానికి గాత్ర సహకారం శ్రీమతి రామలక్ష్మి రంగాచారి సుమధురంగా అందచేశారు. శ్రీ వెంకట్రావు తమ తాయశక్తుల గాత్ర సహకారాన్ని అందచేసేడు. మృదంగం మీద శ్రీ నాగేశ్వరరావు, వాయులీనం మీద శ్రీమతి నుస్వలక్ష్మి, ఫ్లూటు మీద శ్రీ నాగరాజు, వీణమీద శ్రీ సత్యనారాయణఘటం మీద శ్రీ విఠల్ సహకారాన్ని అందచేశారు. అన్ని విధాలా, రసవత్తరంగా జరిగిన కార్యక్రమం, అనాటిది!

గాయత్రి.

తుఫాన్ సహాయ చర్యలపట్ల నిర్లక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 12 :

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో సంభవించిన తుఫానులో బాధితులకు సహాయాన్ని అందజేయటంలో రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా వ్యవహరించటం లేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి శ్రీ మండలి వెంకట కృష్ణారావు విమర్శించారు.

వెంటనే సహాయ చర్యలను ఉధృతం చేయాలని స్వచ్ఛంద సేవా సంస్థలను సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని శ్రీ కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు.

తుఫాను బాధితుల సహాయార్థం ప్రధాని శ్రీ రాజీవ్ రు. 3 లక్షలు, విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రాజు లక్షన్నర రూపాయలను విరాళంగా ఇచ్చినందుకు అయన, కృతజ్ఞతలు తెలిపారు.

జలగం థ్యాంక్స్:

తుఫాను బాధితుల సహాయార్థం లక్షన్నర రూపాయలు విరాళంగా ఇచ్చినందుకు శ్రీ రాజుకు కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావు కృతజ్ఞతలు తెలిపారు.

తుఫాన్ బాధితులకు మరింత సహాయం

నెల్లూరు, ప్రకాశం జిల్లాలోతుఫాన్ బాధితులకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అదనంగా మరికొంత సహాయాన్ని ప్రకటించారు.

తుఫాన్‌వల్ల మరణించిన పెద్దలు, పిల్లలు ఎవరయినప్పటికి మరణించిన వారి కుటుంబంలోని వ్యక్తికి ఐదు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు 200 రూపాయలు పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ళకు 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి విడుదలచేసిన ఒక ప్రకటన తెలిపింది.

ఈ తుఫాన్‌వల్ల మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తుఫాన్‌వల్ల విపరీతంగా నష్టపోయినవారికి అయన ఈ ప్రకటనలో సానుభూతిని వ్యక్తం చేశారు.

నాగా-ఎన్నికలపై అస్సాం అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబరు 12 :

నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అస్సాం, నాగాలాండ్‌ల నడుమ వివాదాస్పదమైన సరిహద్దు ప్రాంతాలలో పోలింగ్ బూత్‌లను నెలకొల్పుతంపట్ల అస్సాంముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మొహంతా నేతృత్వంలోని అఖిలపక్ష బృందం అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేసింది.

ఈనెల 18నజరుగవలసిన ఎన్నికలలో శాంతిభద్రతల సమస్యను గుర్తించటంలో కేంద్ర హోంశాఖ విఫలమైందని యీ బృందం విమర్శించింది.

నాగాలాండ్ సరిహద్దులలో పోలింగ్‌బూత్‌ం ఏర్పాటును మీరు నిరోధిస్తారా అనే విలేఖరుల ప్రశ్నకు శ్రీ మొహంతా సమాధానం చెప్పలేదు. అయితే స్థానిక ప్రజలు ఆటంకం చెప్పవచ్చునని ప్రతిపక్షనాయకులన్నారు. ఈ బృందంలో కాంగ్రెస్ ఐ, జనతా, టి.డి.పి. కాంగ్రెస్(ఎస్), యునైటెడ్ మైనారిటీస్ ఫ్రంట్ పి.టి.సి.ఎ, ఎస్.యు. సి. ఐ. సి. పి. ఐ. సభ్యులు వున్నారు. హోంమంత్రి శ్రీ బూటాసింగ్, ఎన్నికల ప్రధానాధికారి శ్రీ పేరిశాస్త్రీలతో వారు గంటసేపు చర్చించారు.

"కేంద్రం నుండి మేమున్యాయాన్ని కోరుతున్నాం" అని శ్రీ మొహంతా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ జోర్హాట్ కేంద్రం పక్షపాతంతో వుందని విమర్శించారు.పోలింగ్ బూత్‌ం స్థాపనకు నిరసనగా 'అసు' యిచ్చిన బంద్ నిలుపును ఉపసంహరించుకోవాలని అస్సాం హోంమంత్రి శ్రీపుకాన్ అన్నాడు.

ఇదిలా వుండగా అస్సాంలోని జోర్హాట్ వద్ద నాగాలాండ్‌కు పెట్రోలియం ఉత్పత్తులను తీసుకువెడుతున్న వాహనాలను 'అసు' నిలిపివేసిందని వార్తలు అందాయి.

వాహనాలను ముందుకు సాగించటానికి తాము అస్సాం హోంశాఖ అధికారులతో సంప్రదిస్తున్నామని నాగాలాండ్ హోంశాఖ కమీషనర్ శ్రీలోఖా తెలిపారు.

పడమటి కనుమల్ని కాపాడండి

మర్గావ్ నవంబరు 12 :

'పడమటి కనుమల్ని కాపాడండి' అన్న ఉద్యమాన్ని చేపట్టి కొండలలో ప్రయాణిస్తున్న కార్యకర్తలు ఆదివారం మహారాష్ట్రలోకి ప్రవేశించారు. వీరు గుజరాత్ లోని డాంగ్ జిల్లాలో 5 రోజుల పాటు కొండదారులలో ప్రయాణం చేశారు. వీరికి మర్గావ్‌లో ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు సంఘ సేవకుడు డాంగ్ సేవా మండల్ అధ్యక్షుడు శ్రీ దాదాసాహెబ్ బిడ్‌కరి నాయకత్వంలో ప్రజాసమూహం మనస్వాగతం పలికింది.

ఈ ఉద్యోగింపు కార్యకర్తలు ఆదివారం రాత్రి పల్‌పనే గ్రామానికి వెళ్ళి అక్కడ అటవీ సంరక్షణ గురించి గ్రామస్తులతో చర్చించారు. గ్రామాటవీ కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించారు. వంట చెరకు పెంపకం వాడకం గురించి గ్రామస్తులతో చర్చించారు. దేశంలో అతి ప్రాచీనమైన ఈ కనుమం పరిరక్షణను ప్రజం దృష్టికి తీసుకువెడుతానికి ఈనెల ఒకటవ తేదీ నుండి ధూలే జిల్లాలోని నవాపూర్ నుండి పూర్వగింపు ప్రారంభించారు. వీరిలో ప్రముఖ సాహిత్యవేత్తలు శ్రీయుతులు దీనానాథ్, మనోహర్, వెంకటేశ్ మాడ్గుల్కర్ కూడా ఉన్నారు.

అరబ్‌దేశాలకు జోర్డాన్ రాజు సలహా

అమన్, నవంబరు 12 :

అరబ్‌దేశాల దేశాల నడుమ విభేదాలను తొలగించుకొని సమైక్యతను పటిష్టం చేసుకోవాలని జోర్డాన్‌రాజు హుస్సేన్ పిలుపునిచ్చారు.

నిన్న మొదలైన అరబ్ నేతల అసాధారణ సమావేశాన్ని అయన ప్రారంభిస్తూ అరబ్‌దేశాలు బయటి నుండి ఎదురయ్యే ప్రమాదాలకన్నా పరస్పర సంఘర్షణలే ప్రమాదకరమైనవనిఅన్నారు. గల్ఫ్ యుద్ధంపై చర్చకోసం సమావేశం ప్రారంభమవుతూ వుండగానే ఇరాన్ రెండు క్షిపణులను బాగ్దాద్‌పై ప్రయోగించింది.

కేవలం గల్ఫ్ యుద్ధంపై చర్చకే ఈ సమావేశాన్ని ఉద్దేశించిన సిరియా, లిబియా, దక్షిణ ఎమెన్ పట్టుదలతో మరిని విస్తరించి అరబ్ - ఇజ్రాయేల్ ఘర్షణలు, అరబ్‌లోగల ఐ ఉద్భవించు పునర్వ్యవస్థీకరణం, పాలస్తీనా ప్రాబ్యంపై అంతర్జాతీయ శాంతి సదస్సు విషయాలను చేర్చారు.

డిఫెన్స్ మేనేజిమెంట్ సెమినార్

హైదరాబాద్, నవంబరు 12 :

దక్షిణ దళాలలోని ఉన్నతాధికారుల సామర్థ్యానికి మరింత మెరుగుపరచే ఉద్దేశ్యంతో సికింద్రాబాదులోనిడిఫెన్స్ మేనేజిమెంట్ కాలేజీలో మేజర్ జనరల్, అపైస్థాయి ఉన్నతాధికారులకు రెండువారాల సెమినార్ ప్రారంభం అయింది. టెక్నికల్‌మేకింగ్, ఆర్గనైజేషనల్ ఎఫెక్టివ్‌నెస్, ఎఫెక్టివ్ ప్లానింగ్ మొదలైన అంశాలపై జరిగే ఈ సెమినార్‌లో మొత్తం 20 మంది దాక ఉన్నతాధికారులు పాల్గొంటారని అంచనా.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభిస్తున్న విద్యామంత్రి శ్రీ అంజయ్య.

నవచలన చిత్రవారపత్రిక

సినిమా రంజని

18-11-1987 సంచికలో విశేషాలు!!

* భర్తే దైవం! భర్తే సర్వస్వం! అయినా... హాలీవుడ్‌లోని ఒక గానతార కన్నీటి గాథ!
* 14 ఏండ్ల బాలుని సంఘసేవపై చలన చిత్రం!
* గాంధీ ... తరువాత లెనిన్!
* భానుమతిగారి మొగుడు నాటు శోభనం!!
* శ్రీదేవి వివాహం ఎవరితో?
* యువదర్శకుడు రాజాచంద్ర మరణం వెనుక మర్మం?
* ఊటీలో "చట్టంతో చదరంగం"
* అభిమాన సంఘాల స్పెషల్ పేజీ (ప్రారంభం)

అట్ట మీద

గోల్డ్‌స్టార్ బాలకృష్ణ, గోల్డ్‌స్టార్ విజయశాంతి

(భానుమతిగారి మొగుడు చిత్రంలో)

మధ్య పేజీ మనోరంజని

నాగార్జున

("కిరాయి దాదా" చిత్రంలో)

ఇవికాక బుల్లితెర, వారం! వారం వార్తావారం! సినిమా సంగతులు, రివెంజ్ సీరియల్, నాగార్జునతో ముఖాముఖి, వంశీ బర్కిలీ ఫిలిం అవార్డుల ఫలితాలు, వారాంతం వార్తలు, తాజా తాజా మాటింగ్ కబుర్లు చాలా వున్నాయ్!

24 పేజీలు ★ వెల – రెండు రూపాయిలు!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అణిముత్యం!!

శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రగతి సోపానం

గుంటూరు,నవంబరు 12 : జాతీయ, సాంకేతిక రంగాల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి సోపానాలని హెచ్. ఎం. టి. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. ఆర్. నాయుడు (వెంగళరావు) అన్నారు.

తెనాలి నన్నపనేని కళామందిరంలో బుధవారం సాయంత్రం ఇండియా-జపాన్ మైత్రీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ నాయుడమ్మ అవార్డు ప్రదానోత్సవ సభలో అవార్డు గ్రహీత శ్రీ ఎం. ఆర్. నాయుడు స్మారకోపన్యాసం చేశారు. "అర్థికాభివృద్ధికి సాంకేతిక విజ్ఞానం" అనే అంశంపై ప్రసంగించారు.

ఈ సభలో వందలాది విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, శాస్త్రజ్ఞులుపాల్గొన్నారు. ఇందో జపాన్ మైత్రీ సంఘం జాతీయ సంఘపు సభ్యులు శ్రీ పి. విష్ణుమూర్తి కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించారు.

శ్రీ నాయుడు ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "కీ॥శే॥ నాయుడమ్మ దేశంలోని శాస్త్రజ్ఞులలో ప్రముఖులని, ఆయన సాంకేతికంగా దేశాభివృద్ధికినలేని సేవ చేశారని, ప్రస్తుతించారు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆర్థికాభివృద్ధి సాధనకు శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో విశేషకృషి అవసరమన్నారు. శాస్త్రీయ విజ్ఞానం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాలకు బదిలీ చేయటానికి "నాయుడమ్మ" ఎనలేని కృషి చేశారన్నారు. కాగా సమన్వయంతంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకొన్నప్పుడే సత్ఫలితాలు అందగలవని ఆయన అభిప్రాయ పడినారని శ్రీ నాయుడు అన్నారు.

మన జాతీయ నాయకులు శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించందే దేశ ప్రగతి అసాధ్యమని గుర్తింగడంవలననే మన దేశం వైద్యరంగం, అంతరిక్ష పరిశోధన రంగాల్లో ప్రపంచ దేశాల మెప్పు పొందగల్గినదన్నారు.

ఈనాడు సంస్కృత దాన కంప్యూటర్ జ్ఞానగా అభివృద్ధి చెందడం మనం గర్వించదగ్గ విషయమన్నారు: మన శాస్త్రజ్ఞుల కృషివలననే వైద్యరంగం "లేజర్ బీమ్" కూడా సామాన్యుడికి అందుబాటులో ఉందన్నారు. అయినా మిగిలిన దేశాంతో తగినంత పోటీపడలేక పోతున్నామని శ్రీ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ నెహ్రూలాంటి ముందుచూపు కలిగిన నాయకులు వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, జాతీయ పారిశ్రామిక పరిశోధనా కేంద్రాలు వంటివి స్థాపించారన్నారు. ఈ కేంద్రాలు సామాన్య ప్రజానీకంతో సంబంధాలు నెరపగల్గుటం ద్వారా సాంకేతిక విజ్ఞానాన్ని విస్తృత పర్చాలన్నారు.

డాక్టర్ నాయుడమ్మ దేశంలో ఒక వర్గానికి టీవనోపాధి కల్గిస్తున్నటువంటి ధర్మ పరిశ్రమకు అనువుగా కేంద్రీయ ధర్మపరిశోధన సంస్థను మద్రాస్‌లో నెలకొల్పుటలను యాంత్రీకరణ ద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించారని ఆయన అన్నారు.

భారతీయ సాంకేతిక నిపుణులు అణు రంగంలోను, అంతరిక్ష పరిశోధనలోను భూగర్భ జలపరిశోధనలోను ప్రశంసనీయమైన కృషిచేశారని శ్రీ నాయుడు కొనియాడారు.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ క్లిష్టపరిస్థితులు ఎదుర్కొంటున్నప్పుడు కీ॥శే॥ నాయుడమ్మ ఉపాధ్యక్షులుగా నియమితులై యూనివర్సిటీ సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు.

మన దేశం పలురంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిన కారణంగా ఆర్థికాభివృద్ధి సాధ్యమైనదన్నారు (వి)

విద్వంసకులకు మరణదండన

కొలంబో,నవంబరు 12 : శ్రీలంకలో దోపిడీలు, దహనకాండ, ప్రేలుడు పదార్థాల వినియోగం, హత్యలు చేసేవారికి మరణదండన విధిస్తామని శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది.

పెలివిజన్, రేడియోలలో ప్రసారం చేసిన అత్యవసర నిబంధనాలలో యీ హెచ్చరిక చేశారు.

నేడు టి.వి.లో

ఉ. 7.30 కందేమాతరం, సుప్రభాత్
7.35 హిందీ వార్తలు
7.45 హసో-హసో-హాస్య సీరియల్
7.50 యోగాభ్యాస
8.05 ఇంగ్లీషు వార్తలు
9.00 పెరిస్కోప్
మ. 12.45. 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 6.30 అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సహకారశాఖ మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు సందేశం.
6.37 హైదరాబాదులో జరిగిన ఈద్-ఎ-మిలాద్ వేడుకలపై టి.వి.నివేదిక
6.55 వ్యవసాయదాడుల కార్యక్రమం
7.10 నుజా బాలకృష్ణన్-భరతనాట్యం
7.20 బాలల కార్యక్రమం-లావణ్యాలత కూచిపూడి నాట్యం
7-30 వార్తలు
7-40 దేశంలో ఈరోజు. సీరియల్
8-05 చిత్రహార్
జాతీయకార్యక్రమాలు
8-40 సమాచార్
9.00 మాల్గుడిడేస్-సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9-50 నెహ్రూపై డాక్యుమెంటరీ చిత్రం- నిర్మాత: శ్యామ్‌బెనెగల్
10-45 ప్రాంతీయ సంగీత సమ్మేళనం (తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం
11-15 పార్లమెంటువార్తలు
11-25 ముఖ్యవార్తలు

నాంపూర్ ఎరువుల కర్మాగారం ప్రారంభం

నామ్‌పూర్, నవంబరు 12 : హిందుస్తాన్ ఫెర్టిలైజర్ కార్పొరేషన్‌కు చెందిన నామ్‌పూర్ మూడవ విభాగాన్ని. అస్సాం గవర్నరు శ్రీలీమ్మ నారాయణ్‌సింగ్ ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన ఈ కొత్త విభాగం ఈశాన్య ప్రాంతానికేగాక, ఉత్తర తీరాలు, పశ్చిమ బెంగాల్, తూర్పు ఉత్తర ప్రదేశ్‌ల అవసరాలను గూడా తీర్చగలదని అన్నారు.

ఇటీవలి కాలంలో అధిక దిగుబడిని సాధించటానికి దేశం ఈశాన్య ప్రాంతంలో కూడా వైజ్ఞానిక పద్ధతులలో ఎరువుల వాడకం పెరిగిందని ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం ముఖ్యమైన పాత్రవహించవలసని ఉంటుందనిఆయన అన్నారు.

శ్రీ ఉపేంద్ర అడిగిన ఉపప్రశ్నలకు సమాధానమిస్తూ 'ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా-గోదావరి బేసిన్ మంచి ప్రోత్సాహకరంగా ఉన్నదని, డ్రిల్లింగ్ కార్యక్రమాలు తీవ్రం చేయనున్నారని" ఆయన చెప్పారు.

ఇప్పటికే ఇక్కడ ఉత్పత్తిఅయ్యే గ్యాస్ వాడకానికి బదులు సంస్థలలో ఒప్పందం కుదుర్చుకున్నారని, మరి పది సంస్థలతో చర్చలు జరుపుతున్నారని, ఈ విషయమై తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని ఆయన సమాధానమిచ్చారు.

సోవియట్ సహకారంతో కొత్త పరిశ్రమలు

న్యూఢిల్లీ, నవంబరు 12 : పశ్చిమబెంగాల్‌లో చమురు శుద్ధిపరిశ్రమ స్థాపించి కనుగొనేందుకు సోవియట్ నిపుణులు రానున్నారని పెట్రోలియం శాఖ ఉపమంత్రి శ్రీ బ్రహ్మదత్ రాజ్యసభకు తెలియజేశారు.

శ్రీ చిత్తబసు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "ఈ ప్రాంతంలో భారతదేశం ఇప్పటికే తవ్వకాలు సాగిస్తున్నదని అయితే ఫలితం లేకపోయిందని" ఆయన అన్నారు.

తగ్గుతున్న డాలరు విలువ: పెరుగుతున్న ఆందోళన

బాన్, నవంబరు 12 : క్షీణిస్తున్న అమెరికన్ డాలర్‌ను గురించి చర్చించిన సెంట్రల్ బ్యాంక్ అధికారులు ఈ విషయంలో ప్రపంచ సహకారాన్ని అర్థించారు. అయితే కొత్త చర్యలు ఏమీ ప్రతిపాదించలేదు.

ఈ విషయంలో బ్యాంకర్లు చేయగలిగిన కృషి పరిమితమైనది మాత్రమేనని పరిశీలకులు సమావేశానికి ముందే సూచించారు.

అమెరికన్ బడ్జెట్ లోటుపై రాజకీయపరమైన వత్తిడిని గురించి విదేశీ రక్షిత ద్రవ్యవిపణి క్రమంగా దృష్టి సారిస్తున్న ఈ తరుణంలో, డాలర్ నిలుకడగురించి బ్యాంకర్లు కేవలం ఆశావాదం వ్యక్తం చేయడంవలన అమెరికన్ కరెన్సీకి పెద్ద ప్రమాదం ఉండక పోవచ్చునివారు ముందే ఊహించారు.

"ఈ పరిస్థితిలో ముఖ్యమైన విధ్వంసం తీసుకోవసినది రాజకీయ నాయకులే అని బ్యాంకర్లు భావించారని పరిశ్రామిక దేశాల తరపున హాజరైన గవర్నర్లు సూచించారు.

ఈ మాంద్యాన్ని అరికట్టేందుకు అమెరికా డాలర్ విలువ తగ్గుదలను అంగీకరిస్తుందేమోనన్న భయాన్ని ఈ ప్రకటన తోసిపుచ్చలేదు.

'స్టీవెన్‌స్పిల్‌బెర్గ్' సమర్పించు గగుర్పాటు గల్గించే యాక్షన్ చిత్రం

నేడే గొప్ప విడుదల

కిషోర్ 70ఎంఎం రోజు 4 ఆటలు
1-45 4-00 7-00 10-00
అందరూ పధ్యతరగతికిచెందిన 7గురు విచిత్రమైన పిల్లలు ఒకవిలువైన నధిని కనిపెడ్తారు ... చిత్రమైన పద్ధతులు, అన్ని విధాల ఆనందింపచేసే వినోదాత్మక చిత్రం

గూనీస్

అడ్వాన్సు బుకింగ్ : తండోపతండాలుగా బారులు గుమిగూడుతున్నాడు. నిరాశపడకుండా ఉ. 11 గం. నుండి మ. 1 గం. & సా. 4 గం. నుండి 6 గం. వరకు

నేడే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం

నేడు, రేపు ఆదివారం రోజూ 4 ఆటలు
గమనిక :- ఆలోక్ ఎ/సి నందు మొదటివారం రోజూ 4 ఆటలు



దీపక్ మహల్ ఎ/సి హైదరాబాద్ 10-45 2.00 6.00 9-00
మీరా డీలక్స్ ఎ/సి సికింద్రాబాద్ 12.00 3-15 7.00 10.00
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ
అశోక్ ఎ/సి ఆంధ్రాగ్ రోజు 4 ఆటలు 11.30 2-30 6-30 9-30
అంజలి సికింద్రాబాద్ 11.30 2-30 6-30 9-30
రాజధాని 70 ఎంఎం ఎ/సి దిల్‌సుఖ్ నగర్ 12-15 3-15 7.00 10.00
విక్రమా ఫిలింస్

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు, రేపు, ఆదివారం రోజూ 4 ఆటలు

ఓడియం 70ఎంఎం ఎ/సి హైదరాబాద్ 11.00 2.00 6.00 9.00
రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్
మేనక థియేటర్ లాల్‌దర్వాజ 11-00 2-00 6-00 9-00
మీరా ఎ/సి బైరతాబాద్
శోభన ఎ/సి బాలానగర్
సురేష్ 70ఎంఎం ఎ/సి పీతాఫల్‌మండి 11-45 2.45 6-45 9.45
సత్యం 70ఎంఎం ఎ/సి అమీర్ పేట
శ్రీరమణి 70ఎంఎం ఎ/సి అంబర్‌పేట
వెంకటాద్రి 70ఎంఎం ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.45 3.00 6-45 9.45
కుమార్ 70 ఎంఎం ఎ/సి కాచిగూడ రోజూ 2 ఆటలు ఉ. 10-30, మ. 1-30 గం॥
గీత ఎ/సి రామచంద్రాపురం 12-15 3-30 7-15 10-15
నవీన్ వరంగల్
అశోక్ ఎ/సి హన్మకొండ
వినోద్ ఖమ్మం
కిన్నెరసాని ఖమ్మం
రాజరాజేంద్ర నిజామాబాద్

ప్రారంభ చిత్రం
రాజధాని కోడి

అడ్వాన్సు బుకింగ్ : ఓడియన్ 70 ఎం ఎం నందు 11-00 నుండి 1-00 వరకు 4-00 నుండి 5-00 గంటల వరకు అమ్మబడును.
- శ్రీ వెంకటేశ్ పిక్చర్స్-73980

నేడే బ్రహ్మాండమైన ప్రారంభం

(Now in Smashing 17th week at Bombay and 8th week at Madras)

సంగీత్ 70ఎంఎం (రోజు 3 ఆటలు) 4-00 6-30 9-30
సూర్య 4.00 6-30 9-30
క్రూరులైన కమెండోలు సృష్టించిన నరకం ... భయంకర పోరాటాలు, గుండె చలనం ఆగిపోయే విధంగా వుండే సస్పెన్సు.
20th సెంచరీ ఫాక్స్ వారు సగర్వంగా సమర్పించేచిత్రం
అలీన్స్
(బొంబాయిలో 17వ వారం, మద్రాసులో 8వ వారం ప్రదర్శింపబడుతోంది)

అడ్వాన్సు బుకింగ్ ముమ్మరంగా సాగుతున్నది. ఉ. 11 గంటల నుండి మ. 1 గం. వరకు మరియు సా. 4-30 గం. నుంచి సా. 5-30 గం. వరకు గలదు.

డి.వి.యస్ ఎంటర్‌ప్రైజెస్

నవంబర్ 19 విడుదల!

ఎ.కోదండరామిరెడ్డి
డి.వి.యస్.రాజు
సమర్పణ డి.వి.కె.రాజు
పరుచూరి బ్రదర్స్ - చక్రవర్తి - నందమూరి మోహనకృష్ణ
నైజాం శ్రీముక్తి ఫిలింస్ సీడెడ్: వి.యం.సి. నెల్లూరు: మహాలక్ష్మి పిక్చర్స్ గుంటూరు: విజయచిత్ర ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
కృష్ణ: శ్రీలక్ష్మి పిక్చర్స్ పశ్చిమగోదావరి: విజయా ఫిలింస్ ఉత్తరగోదావరి: శ్రీ గాయత్రి పిక్చర్స్ వైజాగ్: శ్రీకాంతి పిక్చర్స్ వైఎస్సార్: చిత్రకళా ఫిలింస్ ఒరిస్సా-నార్త్: శ్రీ రమా ఫిలింస్

నేడే బ్రహ్మాండమైన విడుదల!

సుఖాస్ గై సమర్పించు : ఉత్తర-దక్షిణ భారత నటుల సమ్మేళనం



'ఉత్తర్ దక్షిణ్'

తా॥ జాకీ షరీఫ్, రజనీకాంత్, మాధురీ దీక్షిత్, అనుపమ్‌ఖేర్, రుల్‌భూషణ్ పరేష్ రావల్ & భారతి

నేటినుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సప్న 35ఎంఎం 11.00 2-30 6.00 9-15
సుదర్శన్ 70ఎంఎం 11.00 2-15 5-45 9-00
మంజు
మిలన్ 70ఎంఎం 11-15 2-30 5-45 9-00
సూరజ్
షామ్
విమల్ 70ఎంఎం 12-00 3-15 6-30 9-45

అడ్వాన్సు బుకింగ్ : సప్న 35ఎంఎం ఉ. 11గం. నుండి మ. 1గం. ఇతర థియేటర్లలో ఉ. 11 నుండి మ. 1గం. & సా. 4గం నుండి 6గం. వరకు.
... శివశక్తి రిలీజ్

వైర్యసాహసాలతో కూడిన 'జాకీచాన్' బ్రహ్మాండమైన నటన

నేడే ప్రారంభం

రామకృష్ణ 70ఎంఎం (ప్రైడ్ ఆఫ్ ఆసియా)
లాంబా 70ఎంఎం
రోజూ 4 ఆటలు
2.00 4.00 7.00 10.00
1.45 3.45 6.45 9.45
ప్రొటెక్టర్ IIగా మీ అభిమాన హీరో నటించిన

INDO-OVERSEAS FILMS Presents



Golden Harvest Presents
JACKIE CHAN in "POLICE STORY" Starring BRIDGET LIN MAGGIE CHEUNG
Executive Producer RAYMOND CHOW LEONARD HO Produced by EDWARD TANG
Directed by JACKIE CHAN

"పోలీస్ స్టోరీ"

రద్దీ ఎక్కువగావుంది, బుకింగ్ ఉ.11 గం. నుండి మ. 1 గం. & సా. 4 గం. నుండి 6 గం. వరకు గలదు. నిరాశచెందకుండుటకై టెంటనే బుక్ చేసుకోండి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092, 68037